



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 30 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 6 | అక్టోబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-






## బీజేపీకి ఎగ్జిట్ పోల్స్ భారీ షాక్!

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీకి రెండు రాష్ట్రాలలో భారీ ఎదురు దెబ్బ తగలబోతోందా అంటే ఎగ్జిట్ పోల్స్ అదే నిజం అంటున్నారు. హర్యానాలో పదేళ్ల పాటు అధికారం చలాయించిన బీజేపీ తాజాగా జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోతుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేస్తున్నాయి. శనివారం సాయంత్రం ఆరు గంటలతో హర్యానాలో పోలింగ్ పూర్తి అయ్యాక ఎగ్జిట్ పోల్స్ రావడం మొదలైంది. కాశ్మీర్ కి చివరి విడత పోలింగ్ అక్టోబర్ 1న

**మిగతా 2లో..**



## తడబడిన కమలా హారీస్

**వాషింగ్టన్ :** అమెరికా ఎన్నికలు హోరాహోరీగా నడుస్తున్నాయి. 2020 నాటి అధ్యక్ష ఎన్నికల్లో తలపడిన వారే ఈ ఎన్నికల్లోనూ పోటీపడుతున్నారు. అనూహ్యంగా గత జూలైలో అధ్యక్షుడు జో బైడెన్ పోటీ నుంచి తప్పుకున్నారు. దాంతో ప్రస్తుతం ఉపాధ్యక్షురాలిగా ఉన్న కమలా హారీస్ అధ్యక్ష బరిలో నిలిచారు. ఇక ప్రత్యర్థిగా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిలిచారు. దీంతో అప్పటి నుంచి వారిద్దరి మధ్య

**మిగతా 2లో..**



# తిరుమల ప్రక్షాళన ప్రారంభం

తిరుమల ప్రక్షాళన ప్రారంభించినట్టు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తిరుమలలో సాగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరైన ముఖ్యమంత్రి శనివారం ఉదయం శ్రీవారి ఆలయంలో అధికారులతో ఆయ న భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారితో చర్చించారు. అన్న సంతర్పణ, శ్రీవారి ప్రసాదాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అనంతరం మీడియాలో మాట్లాడిన ఆయన శ్రీవారి ప్రసాదం నాణ్యత విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.

**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** రాబోయే రోజుల్లో భక్తుల నుంచి తిరుమల ప్రసాదంపై అభిప్రాయం తీసుకుంటామని సీఎం తెలిపారు. ప్రస్తుతం తిరుమల పచ్చదనం, పరిశుభ్రత వంటివి 72 శాతం ఉందని దీనిని 90 శాతానికి తీసుకెళ్లే అవకాశం ఉందన్నారు. జీవ వైవిధ్యానికి(బయో డైవర్సిటీ) తిరుమలలో పెద్ద పీట వేస్తామన్నారు. భక్తులకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. భక్తుల మనోభావాలకు

**మిగతా 2లో..**

# బీజేపీ బేఫికర్

## దక్షిణాదిన రాజకీయ హీరో



**చెన్నై :** దక్షిణాది రాష్ట్రాల్లో వేళ్లానుకోవాలన్న బీజేపీ కలలకు మరింత బలమైన రెక్కలు వచ్చాయి. దక్షిణాది రాష్ట్రాల్లో తమ వాణిని, బాణిని బలంగా వినిపించే నేతలు.. కమల నాథులకు చేరువయ్యారు. నిన్న మొన్నటి వరకు ఎలా ఉన్నా.. ఇప్పుడు ఏపీలో తిరుమల లడ్డూ వ్యవహారం తెరమీదికి వచ్చిన తర్వాత.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. చేసిన ప్రాయశ్చిత్త దీక్ష, అనంతరం, ఆయన వారాహి బహిరంగ సభలో చేసిన కామెంట్లు వంటివి బీజేపీకి బలంగా మారాయి. ఒక్క ఏపీలోనే కాకుండా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణలోనూ మరింత బలం చేకూరుతోందని జాతీయ మీడియా పేర్కొంది. అయితే.. పవన్ సొంతగాపార్టీ పెట్టుకున్న నాయకుడు. అయినా.. బీజేపీతో ఆయన స్నేహం దాదాపు పదేళ్లుగా కొనసాగుతూనే ఉంది. 2014 నుంచి ఇప్పటివరకు మధ్యలో కొద్దిపాటి విరామం మినహా.. బీజేపీతోనే పవన్ ఉన్నారు. దీంతో ఆయనను బీజేపీ నుంచి విడదీసిచూడలేమన్నది జాతీయ మీడియా చెబుతున్న మాట. తాజాగా ఆయన తిరుమల లడ్డూపై మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని తన భుజాన వేసుకున్నారు. దీనిని పరిరక్షించేందుకు.. తన పదవిని జీవితాన్ని కూడా

**మిగతా 2లో..**

### విధివిధానాల్లో వెనక్కి తగ్గని

# సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రపంచంలో ఒక మామూలు దేశానికి ఉన్న జనాభా అలాగే భౌగోళిక విస్తీర్ణం హైదరాబాద్ కి ఉన్నాయి. కోటి మంది జనాభాతో హైదరాబాద్ ప్రపంచంలోని అనేక దేశాల కంటే ముందు ఉంది. అలాగే భౌగోళికంగా చూస్తే కనుక హైదరాబాద్ నగరం దక్షిణ భారతదేశంలో మూసీ నది ఒడ్డున దక్కన్ పీఠభూమి ఉత్తర భాగంలో ఉంది. ఆధునిక హైదరాబాద్ 1,005 కిలోమీటర్ల మేర విస్తీర్ణంలో విస్తరించి ఉంది, ఇది భారతదేశంలోని అతి పెద్ద మెట్రోలలో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ అతి పెద్ద ఉపాధి కేంద్రం. అలాగే అతి పెద్ద ఆరోగ్య కేంద్రం. పారిశ్రామిక కేంద్రం. లేనిది ఏదీ హైదరాబాద్ లో లేదు. దక్షిణాదిన కీలకమైన నగరంగా ఉంది. ప్రతీ ఏటా లక్షలలో జనాలు హైదరాబాద్ కి ఉపాధి ఉద్యోగ, వ్యాపార అవసరాల నిమిత్తం వస్తున్నారు. ఎందరు వచ్చినా అక్కున చేర్చుకుని వారికి ఇంత ఉపాధిని అందించే కల్చర్ ఆ పొటెన్షియాలిటీ హైదరాబాద్ కి ఉంది. అందుకే దేశంలోని దాదాపుగా అన్ని రాష్ట్రాల నుంచి హైదరాబాద్ కి జనాలు పొట్ట చేత బట్టుకుని వస్తున్నారు. అలాంటి హైదరాబాద్ లో జనాభా విస్ఫోటనం భయం పొంచి ఉంది. వచ్చిన వారికి తాగేందుకు వాడేందుకు నీరు ఉండాలి కదా. నివాసాలు ఉండాలి

**మిగతా 2లో..**

### రాజకీయాలపై సూపర్ స్టార్

## సంచలన వ్యాఖ్యలు!



**చెన్నై :** తమిళ అగ్ర హీరోల్లో ఒకరైన విజయ్ ఈ ఏడాది కొత్త రాజకీయ పార్టీని స్థాపించిన సంగతి తెలిసిందే. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పేరుతో ఆయన పార్టీని ఏర్పాటు చేశారు. ఈ ఏడాది మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో టీవీకే పోటీ చేస్తుందని అందరూ భావించినా పోటీ చేయలేదు. ముందు తమ పార్టీ సంస్థాగతంగా బలపడాల్సి ఉందని.. ఆ తర్వాతే ఎన్నికల్లో పోటీ చేస్తామని విజయ్ తెలిపారు. ఈ క్రమంలో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలే తమ లక్ష్యమని ఆయన అప్పట్లో తెలిపారు. ప్రస్తుతం విజయ్ తన చివరి చిత్రంలో నటించనున్నారు. కొద్ది రోజుల క్రితమై ఈ సినిమా షూటింగ్ లాంఛనంగా ప్రారంభమైంది. విజయ్ 69వ సినిమాగా వస్తున్న ఇందులో ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే కథానాయికగా నటిస్తోంది. ఇక ఈ సినిమా తర్వాత విజయ్

**మిగతా 2లో..**

## జగన్ నిర్ణయానికి టీటీడీ చెక్ !



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూకు వాడిన నెయ్యి కల్తీ అయ్యిందన్న ఆరోపణలు రాజకీయంగా ప్రకంపనలు రేపాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పలు సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా వైసీపీ ప్రభుత్వం గతంలో టెండర్ల విషయంలో అనుసరించిన ఓ విధానాన్ని రాష్ట్రంలో రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. దీనికి అనుగుణంగా టీటీడీ కూడా అదే నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో

## ఆయనంటే నాకు మర్యాద లేదు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** కొండా సురేఖ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ మరోసారి రియాక్ట్ అయ్యారు. కందుకూరులో నిర్వహించిన రైతు ధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మంత్రి కొండా సురేఖ దిక్కుమాలిన ఆరోపణలు చేశారు. గబ్బు మాటలు మాట్లాడారు. ఇకపై నాపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది

**మిగతా 2లో..**



## ఇస్లామాబాద్ దిగ్బంధనం.. ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

**ఇస్లామాబాద్ :** పేరుకు మన పొరుగు దేశమైన పాకిస్తాన్ కి మనకు మధ్య చాలా తేడా ఉంది. మనదేశంలో ఉన్నంత స్వాతంత్రం అక్కడ ప్రజలకు లేకపోవడం పలు సందర్భాల్లో మనం గమనిస్తు న్నాం. అయితే అక్కడ కూడా కాస్త పరిస్థితులు మారుతున్న ట్లుగా కనిపిస్తున్నాయి. తాజాగా పాకిస్తాన్లో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివిధ కేసుల్లో అరెస్ట్ అయి ఇప్పుడు జైలు శిక్ష అనుభవిస్తున్న.. మాజీ క్రికెటర్, పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను తక్షణమే విడుదల చేయాలి అంటూ ప్రజలు భారీ ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు రోడ్లపైకి వచ్చి నిరసన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి పాక్ ప్రభుత్వం భద్రత ఏర్పాట్లు చేపట్టడంతో పాటు ప్రజలపై ఆంక్షలు కూడా విధించింది. పాక్ రాజధాని ఇస్లామాబాద్‌లోకి ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు ప్రవేశించకుండా కట్టుదిట్టం చేసింది. సెల్‌ఫోన్, ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేసింది. దీంతో ఇప్పుడు ఇస్లామాబాద్‌కు మిగిలిన ప్రాంతాలతో ఎటువంటి సంబంధం లేకుండా పోయింది. కథ కోతికాలంగా పాకిస్థాన్లో అనూహ్యంగా తెహ్రీకీ ఇన్సాఫ్ - పీటీఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్‌కు ప్రజలలో భారీ మద్దతు పెరిగింది. ఈ విషయం అధికారంలో ఉన్న షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారడంతో అణిచివేయడానికి ఎంతో ప్రయత్నించారు. అయితే

**మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

# బీజేపీకి ఎగ్జిట్ పోల్స్ భారీ షాక్!

ముగిసింది. దాంతో ఈ రెండు రాష్ట్రాలలో ఏవరిది అధికారం అన్న సంగతిని ఎగ్జిట్ పోల్స్ చెప్పేశాయి. హర్యానాలో చూస్తే మూడింట రెండు వంతుల సీట్లతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది అని ఎగ్జిట్ పోల్స్ తేల్చేశాయి. ఇక్కడ 46 మ్యాజిక్ ఫిగర్ అయితే కాంగ్రెస్ 60కి పైగా సీట్లను సాధించే చాన్స్ ఉందని స్పష్టం చేస్తున్నాయి. అలాగే కాశ్మీర్ లో చూసుకుంటే అక్కడా 90 సీట్లు ఉన్న అసెంబ్లీలో 46 మ్యాజిక్ ఫిగర్. అయితే ఏ పార్టీకి మెజారిటీ సొంతంగా వచ్చే సీను అయితే లేదని హంగ్ రావచ్చు అని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. అయితే నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమికి ఎక్కువ సీట్లు దక్కనున్నాయి. ఇక తరువాత స్థానంలో బీజేపీ ఉంటుందని చెబుతున్నాయి. మూడవ ప్లేస్ లో పీడీఎఫ్ కి చ్చాయి. ముందుగా హర్యానా ఎగ్జిట్ పోల్స్ ని పరిశీలిస్తే పీపుల్స్ పల్స్ సర్వేలో కాంగ్రెస్ 55, బీజేపీ 26, ఐఎన్ఎల్డీ, 2-3, జేజేపీ 1 దక్కించుకున్నాయి. అలాగే సట్టా బజార్ సర్వే చూస్తే కనుక కాంగ్రెస్ 50, బీజేపీ 25 వస్తాయని తేల్చింది. అలాగే, ఏబీపీ-సీ ఓటర్ సర్వే లో మాత్రం ఏకంగా బీజేపీ బీజేపీ 78 సీట్లు సాధిస్తుందని అనుకూలమైన తీర్పు చెప్పింది. కాంగ్రెస్ 8 సీట్లకే పరిమితం అవుతుందని పేర్కొనడం విశేషం. న్యూస్ 18-ఐపీఎస్ఓఎస్ సర్వే చూసినా బీజేపీ 75, కాంగ్రెస్ 10 సీట్లు ఇచ్చాయి. అంటే మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సర్వేలు మాత్రం కాంగ్రెస్ కే అధికారం అని చెబుతున్నాయన్న మాట. ఇక జమ్మూ కశ్మీర్ లో చూస్తే పీపుల్స్ పల్స్ సర్వేలో నేషనల్ కాన్ఫరెన్స్ కి 33-35, బీజేపీ 23-27, కాంగ్రెస్ 13-15, పీడీపీ 7-11, ఏఐపీ 1, ఇతరులు 4-5 దక్కించుకుంటారని చెప్పింది. రిపబ్లిక్ మాట్రిజ్ సర్వే ప్రకారం చూస్తే బీజేపీ 25, కాంగ్రెస్ 12, నేషనల్ కాన్ఫరెన్స్ 15, పీడీపీ 28, ఇతరులు 7 సీట్లు అని పేర్కొంది. ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే చూస్తే నేషనల్ కాన్ఫరెన్స్ కూటమి 11-15, బీజేపీ 27-31, పీడీపీ 2, ఇతరులు 1గా తేల్చింది.

# తడబడిన కమలా హారీస్

నువ్వా నేనా అన్నట్లుగా పోరు సాగుతోంది. గతంలో అధ్యక్షుడిగా కొనసాగిన ట్రంప్‌ను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నుకుంటారా..? లేదంటే ప్రస్తుతం వైస్ ప్రెసిడెంటుగా ఉన్న కమలా హారీస్‌నే అధ్యక్షురాలిగా గెలిపిస్తారా అని ఆసక్తికరంగా మారింది. ఈ ఆసక్తి కేవలం అమెరికా వరకే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగానూ కొనసాగుతోంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉత్కంఠ మరింత పెరుగుతోంది. ఇప్పటికే పలు సభలు, సమావేశాలతో ఇద్దరు అభ్యర్థులు కూడా దూసుకెళ్తున్నారు. ఇటీవల ప్రముఖ మీడియా ఆధ్వర్యంలోనూ ఓ డిబేట్ నిర్వహించింది. ఆ డిబేట్‌లో కమలా హారీస్ తనదైన శైలిలో సమాధానలు ఇస్తూ.. ట్రంప్‌ను పలు ప్రశ్నలపై నిలదీస్తూ పైచేయి సాధించారని టాక్ ఉంది. మరోవైపు.. దేశవ్యాప్తంగానూ పలు సర్వే సంస్థలు నిర్వహించిన సర్వేల్లోనూ కమలా హారీస్‌దే పైచేయి అన్నట్లుగా రిజల్ట్స్ వచ్చాయి. డిబేట్‌లో భాగంగా ట్రంప్‌కు చుక్కలు చూపించిన కమలా.. ఇటీవల ఓ ప్రసంగంలో తడబడ్డారు. అయితే.. దీనికి ప్రధానంగా ఓ కారణం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా కమలా హారీస్ మిచిగాన్‌లోని ఓ సభలో ప్రసంగించారు. అయితే ఆమె మాట్లాడుతున్న సమయంలో ఆమె తడబ్బడారు. మాట్లాడుతున్న సమయంలో సాధారణంగా ఆమెకు టెలీ ప్రాంప్టర్ మాటలు అందిస్తుంటుంది.

# తిరుమల ప్రక్షాళన ప్రారంభం

అనుగుణంగా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం ఉంటుందని సీఎం తెలిపారు. వైసీపీ పట్టించుకోలేదు.. ఈ సందర్భంగా వైసీపీ పాలనపై సీఎం చంద్రబాబు విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్లలో తిరుమల లడ్డూ ప్రసాదం క్వాలిటీ బాగోలేదని పలుమార్లు భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా.. పాలకులు పట్టించు కోలేదన్నారు. రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా తిరుమలను నడిపించారని తెలిపారు. అందుకే ప్రసాదంపై ఎప్పుడూ రానన్ని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. కాగా, తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన 'వకుళమాత వంటశాల'ను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ వంట శాల ద్వారా రోజూ లక్షా 25 వేల మందికి ఏకకాలంలో భోజనం వండే అవకాశం ఉంది. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని(ఉప్మా, పులిహోర, పొంగలి వంటివి) తయారు చేయొచ్చు. ఇక, తిరుమలలో ఇప్పటికే ఉన్న తరిగొండ వెంగమాంబ, అక్షయ వంటశాలలకు వకుళమాత వంట శాల తోడు కానుంది. దీంతో రోజుకు ఒక పూటలో 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చు.

**నాకు కష్టం వస్తే ఆయనను తలచుకుంటాను :** ఏపీలో శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో ఎంత రచ్చ జరగాలో అంత జరిగింది. రాజకీయంలో పడి లడ్డూ నలిగిపోయింది. లడ్డూ ప్రసాదం విషయంలో కల్తీ చోటు చేసుకుందన్న ఆరోపణల నేపథ్యంలో మీరు పాపాత్ములు అంటే మీరు పాపాత్ములు అంటూ అధికార టీడీపీ కూటమి విపక్ష వైసీపీ ఒకరి మీద ఒకరు బురద జల్లుకున్నారు. మొత్తానికి సుప్రీంకోర్టు ఈ కేసు విషయంలో జోక్యం చేసుకోవడంతో వ్యవహారం కొలిక్కి వచ్చింది. జగన్ కూడా సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఒక ప్రెస్ మీట్ పెట్టారు. ఇక చంద్రబాబు అయితే ఈ ఇష్యూ మీద మాట్లాడమే తగ్గించేశారు. ఇదిలా ఉండగా చంద్రబాబు బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో తిరుమల శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. తిరుమలలో రెండు రోజుల పాటు గడిపిన బాబు తిరుమలకు వస్తే ఒక దివ్యానుభూతి కలుగుతుంది అని మీడియాకు చెప్పారు. ఇక్కడకు వచ్చిన భక్తులు ఆ అనుభవాన్ని పొందుతారని శ్రీవారి ఆశీస్సులు అందరూ అందుకుంటారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను శ్రీవారి భక్తుడిని అని చెప్పారు. తాను ప్రతీ రోజూ నిద్ర లేచిన వెంటనే శ్రీవారిని తలచుకుని తన కార్యక్రమాలు మొదలుపెడతాను అన్నారు. అలాగే తనకు కష్టం వచ్చిన ప్రతీసారె శ్రీ తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని తలచుకుంటాను అని చెప్పారు. తమ ఇలవేలుపు స్వామి వారు అన్నారు. తిరుమల శ్రీవారు ప్రపంచానికే ఆరాధ్యుడు అని అన్నారు. అందుకే టీటీడీలో మొదటి నుంచి ప్రక్షాళన ప్రారంభించామని అన్నారు. తిరుమల లడ్డూకి ప్రపంచ ప్రఖ్యాతి ఉందని అన్నారు. లడ్డూ ఆ మాదిరిగా ఎవరూ చేయలేరని అందుకే పేటెంట్ ఉందని అన్నారు. ఇక మీదట తిరుమలలో లడ్డూతో పాటు అన్న ప్రసాదం ఇతర ప్రసాదాల విషయంలో నాణ్యతను పరిశీలిస్తామని చంద్రబాబు ప్రకటించడం విశేషం. తిరుమల అన్నది అద్భుతమైన ఆధ్యాత్మిక కేంద్రమని దానిని మరింత అందంగా పవిత్రంగా తీర్చిదిద్దుతామని బాబు చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తుల అభిప్రాయాలను కూడా తీసుకుని ప్రపంచంలోనే అగ్ర స్థానంలో తిరుమలని ఉండేలా చూస్తామని అన్నారు. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చంద్రబాబు చెప్పారు. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు తిరుమల కేంద్ర బిందువు అని బాబు చెప్పారు. తిరుమలలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా నిత్యాన్నదాన పథకం ప్రారంభమైందని బాబు గుర్తు చేసారు. దేశంలో ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం దశాబ్దాలుగా ప్రతీ రోజూ అద్భుతంగా జరుగుతోందని బాబు తెలిపారు. ఆ రోజు ఎన్టీఆర్ హయాంలో రెండు,మూడు వేల మందితో ప్రారంభమైన నిత్యాన్నదానం ఈ రోజున ఏకంగా 3 లక్షల మంది దాకా చేరుకుంది అంటే అంతా శ్రీవారి మహిమ అని బాబు తెలిపారు.

**టీటీడీ అధికారులతో చంద్రబాబు కీలక సమీక్ష :** ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వులు కలిపారనే ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఈ వ్యవహారం ఏపీలో అధికార కూటమి, ప్రతిపక్ష వైసీపీ నేతల మధ్య తీవ్ర మాటల యుద్ధానికి దారితీసింది. లడ్డూ తయారీలో జంతువుల కొవ్వులు కలిశాయనే దానిపై కూటమి ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించింది. కాగా సుప్రీంకోర్టులో వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి, తదితరులు దాఖలైన వ్యాజ్యాలపై తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యులతో సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో విచారణకు ఆదేశించింది. ఈ పరిణామాల వేళ తిరుమలలో సీఎం చంద్రబాబు సతీసమేతంగా పర్యటించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏడుకొండలవాడికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ధ్వజస్తంభానికి మొక్కిన సీఎం చంద్రబాబు ఆ తర్వాత స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయ పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి పలు సూచనలు జారీ చేశారు. %శాశ్రీంశీ =ముం% - భవిష్యత్తు హైదరాబాద్ మీద భయం పెంచిన రేవంత్ రెడ్డి కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని చంద్రబాబు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదన్నారు. స్వామివారికి సంబంధించిన ఏ విషయంలోనూ రాజీ పడొద్దన్నారు. భవిష్యత్ నీటి అవసరాలకు ముందస్తు ప్రణాళిక చాలా అవసరమని తెలిపారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతానికి పైగా పెంచాలన్నారు. అటవీ సంరక్షణ, అడవుల విస్తరణకు ప్రణాళికబద్ధంగాతో పని చేయాలని ఆదేశించారు. తిరుమలలో ప్రసాదాల నాణ్యత ఎల్లప్పుడూ కొనసాగాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రసాదాల్లో నాణ్యత ఎప్పటికప్పుడు మరింత మెరుగపడాలని సూచించారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలన్నారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. ఎప్పుడూ ఆధ్మాత్మికత ఉట్టిపడేలా ఉండాలని సూచించారు. ఆర్భాటం, అనవసర వ్యయం చేయవద్దని చంద్రబాబు ఆదేశించారు. ముఖ్యంగా సామాన్య భక్తుల పట్ల టీటీడీ సిబ్బంది గౌరవంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. దేశవిదేశాల స్వామి దర్శనానికి వస్తున్నవారిని గౌరవించాలని కోరారు. అలాగే శ్రీ వేంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) సేవలు కూడా మెరుగుపడాలన్నారు. కాగా జీవ వైవిధ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సీఎం అధికారులతో ఆరా తీశారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన ఎలా తీసుకుంటున్నారో తెలుసుకున్నారు. ప్రతి భక్తుడు అభిప్రాయాలు చెప్పే అవకాశం ఉండాలన్నారు. భక్తుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా టీటీడీ పనిచేయాలని ఆదేశించారు.

# బీజేపీ బేఫికర్

వదులు కుంటానని వ్యాఖ్యానించారు. అదేసమయం లో పొరుగున ఉన్న తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధిని కూడా ఏకేశారు. ఇక, తెలంగాణ రాజకీయాలను కూడా పవన్ పరోక్షంగా ప్రస్తావిస్తూ.. కుహనా లౌకిక వాదులు అంటూ అక్కడి ప్రతిపక్ష నేతలను దుయ్యబట్టారు. అదేసమయంలో అధికార పక్షం కాంగ్రెస్ ను కూడా తిట్టిపోశారు. పేరు చెప్పకుండానే పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యాయి. నిజానికి ఇంత బలంగా హిందూత్వను భుజాన వేసుకున్న నాయకుడు బీజేపీకి లభించలేదు. బండి సంజయ్ వంటివారు ఉన్నా.. వారికి ఇంత బలమైన ఫాలోయింగ్ కూడా లేదు. ఇక, తమిళనాడులో మాజీ ఐపీఎస్ అన్నామలై బీజేపీకి చీఫ్ ఉన్నా కూడా ఇంత పెద్ద ఎత్తున హిందూత్వను నెత్తిన పెట్టుకోలేదు. ఇక, కర్ణాటకలోనూ నాయకులు వృద్ధ నేతలే ఉన్నారు. దీంతో వారు అటు ఇటు గా నే మాట్లాడుతున్నారు. కేరళ పరిస్థితి చెప్పడం ఎంతైనా తక్కువే. అక్కడ అసలు హిందూత్వను మాట్లాడే వారే తక్కువ.

# సీఎం రేవంత్ రెడ్డి

కదా. ఇది మేధావులు వేసే ప్రశ్న. ఇక హైదరాబాద్ లో భూగర్భంలో నీటి మట్టాలు బాగా తగ్గిపోతున్నాయి. గతంలో యాభై వంద అడుగులు తవ్వితే తగిలే నీరు ఇపుడు పదిహేను వందల అడుగులు తవ్వినా రావడం లేదు అని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణా కీలక రాజకీయ నాయకుడు కె వెంకటస్వామి జయంతి వేడుకలలో మాట్లాడుతు భవిష్యత్తు హైదరాబాద్ దర్శనం చేయించారు. హైడ్రా తో ఆక్రమణలను కూల్చివేయకపోతే ఇపుడున్న హైదరాబాద్ ఏదో నాటికి మాయం అవుతుందని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. వాన పడితే నదుల్లా ఉప్పొంగే వీధులతో జనాలకు జల బుల్డోజర్ వస్తుందని కూడా హెచ్చరించారు. హైడ్రా బుల్డోజర్ ఎందుకు అంటున్న వారు రేపటి హైదరాబాద్ గురించి కూడా ఆలోచించాలని ఆయన కోరారు. మన చెరువులు నాలాలు గుంటలు మూసీ నదులను పూర్తిగా పూడ్చేస్తే వచ్చే నీరు ఎక్కడికి పోవాలని ఆయన ప్రశ్నించారు. అలాగే భూగర్భంలో నీటి మట్టాలు పెరగకపోతే హైదరాబాద్ దాహార్తికి ఎవరు జవాబు చెబుతారని నిలదీశారు. తాము మూసీ నదిని ప్రక్షాళన చేయాలని అనుకుంటున్నామని అందుకే పేదలను వేరే చోటకు తరలించి మంచి జీవితం ఇవ్వాలని చూస్తున్నామని అన్నారు. ఇదే మూసీ నది నుంచి వచ్చె అ విషాన్ని నల్గొండ వాసులు తాగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి వందేళ్ళ క్రితం 1907లో నిజాం నవాబు ఆనాడు హైదరాబాద్ వరదలతో మునిగిపోతే మళ్లీ ఆ పరిస్థితి రాకుండా చెరువులు గుంటాలు తవ్వించారని గుర్తు చేశారు. వాటిని ఆక్రమాలతో నింపేస్తూ పోతే రేపటి హైదరాబాద్ ఎలా బతుకుతుందని ఆయన ఆలోచనాపరులకు ఒక కీలకమైన మౌలికమైన ప్రశ్నను సంధించారు. హైదరాబాద్ ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అలాగే సుందరమైన నగరంగా తీర్చిదిద్దాల్సి ఉందని కూడా ముఖ్యమంత్రి అన్నారు. ఇదిలా ఉండగా రేవంత్ రెడ్డి తీసుకుని వచ్చిన హైడ్రాకు అత్యధిక శాతం ప్రజానీకం మద్దతు ఇస్తున్నారు. హైడ్రా ఉండాల్సిందే అని కోరుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా హైడ్రా విషయంలో పట్టుదలగా ఉంది. చెరువులు నాలాలు ఆక్రమించిన వారి భరతం పడుతోంది. హైడ్రాకు అపరిమితమైన అధికారాలు ఇస్తూ ఆర్డినెన్స్ ని లేటెస్ట్ గా జారీ చేసింది.

## సంచలన వ్యాఖ్యలు!

పూర్తిగా రాజకీయాలపైనే దృష్టి సారించనున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఇళయదళపతి విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేరు ప్రఖ్యాతుల కోసమో, కాలయాపన కోసమో తాను రాజకీయాల్లోకి రాలేదని తెలిపారు. ప్రజలతో మమేకమై వారికి సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడించారు. తమిళనాడులోని విల్లుపురం జిల్లా విక్రవాండిలో అక్టోబర్ 27న జరుగనున్న టీవీకే తొలి మహానాడు సందర్భంగా అక్కడ తాజాగా ముహూర్త స్తంభ స్థాపన కార్యక్రమం నిర్వహించారు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా విజయ్ పార్టీ శ్రేణులకు ఓ బహిరంగ లేఖ రాశారు. పార్టీ శ్రేణులంతా పార్టీ తొలి మహానాడు ఎప్పుడు జరుగుతుందా అని నెలల తరబడి వేచి చూశారన్నారు. ఈ నేపథ్యంలో వారిని తాను, తనను వారు కలుసుకునే సమయం ఆసన్నమైందని ఆ లేఖలో వెల్లడించారు. పార్టీ శ్రేణులతో తన అనుబంధం కుటుంబసభ్యులతో సంబంధం వంటిదని విజయ్ భావోద్వేగ లేఖ రాశారు. ఈ మేరకు తాను తొలిసారిగా కార్యకర్తలకు లేఖ రాస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రజలకోసం పాటుపడాలని, వారి సమస్యలు దశాబ్దాల నుంచి ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని తెలిపారు. టీవీకే పార్టీ లక్ష్యాలను వెల్లడించేందుకే ఈ మహానాడును నిర్వహిస్తున్నామని విజయ్ స్పష్టం చేశారు. తనకు రాజకీయాలు తెలుసా అంటూ ప్రశ్నించే వారందరూ ఈ మహానాడు తర్వాత ఆశ్చర్యపోవటం ఖాయమని విజయ్ తెలిపారు. కార్యకర్తలంతా బాధ్యత కలిగిన పౌరులుగా ఉండాలని కోరారు. మంచి వ్యక్తులుగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మహానాడు జరిగే వరకు పార్టీ కార్యకర్తలంతా క్రమశిక్షణతో సైనికుల్లా మెలగాలని సూచించారు.

## జగన్ నిర్ణయానికి టీటీడీ చెక్ !

సీఎంగా ఉన్న వైఎస్ జగన్ గత టీడీపీ ప్రభుత్వం కట్టబెట్టిన పలు టెండర్లను రద్దు చేసింది. ఇందుకోసం రివర్స్ టెండరింగ్ అనే కొత్త విధానం తీసుకొచ్చింది. ఇందులో గతంలో ఇచ్చిన టెండర్లను సమీక్షించి అంతకంటే తక్కువ రేట్లకు అదే పనులు చేసే లేదా వస్తువులు సరఫరా చేసేందుకు ఎవరైనా ముందుకొస్తే వారికే కొత్తగా టెండర్లు ఇచ్చేవారు. ఈ విధానం పోలవరం ప్రాజెక్టుతో పాటు పలు కీలక ప్రాజెక్టుల్లోనూ సాగింది. అలాగే తిరుమల లడ్డూకు వాడే నెయ్యి విషయంలోనూ అనుసరించారు. ఇప్పుడు దీని వల్లే లడ్డూ కల్తీ అయిందన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేస్తూ తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో రాష్ట్రంలో ఇకపై ఏ టెండర్లలోనూ ఈ విధానం అమలు చేయకూడదు. ఈ నేపథ్యంలో తిరుమలలోనూ రివర్స్ టెండరింగ్ విధానం రద్దు చేస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని స్వయంగా ఈవో శ్యామలరావు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తిరుమల నెయ్యితో పాటు ఇతర కొనుగోళ్లలోనూ పాత టెండర్ల విధానమే అమలు చేయబోతున్నారు.

## ఆయనంటే నాకు మర్యాద లేదు


లేదు' అని కేటీఆర్ హెచ్చరించారు. లక్ష యాభై వేల కోట్లు మూసీ కోసం ఖర్చు పెడుతున్నారని, డబ్బు మూటలు ఢిల్లీకి పంపేందుకు మూసీ సుందరీకరణ అంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కూడా రేవంత్ రెడ్డి ఆచరణకు సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇచ్చారని అన్నారు. అనుకోకుండా ముఖ్యమంత్రి కావడంతో ఇప్పుడు వాటిని అమలు చేయలేక పోతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక.. ముఖ్యమంత్రిని సీటును కాపాడుకోలేక ఆయన ఆగమాగం అవుతున్నారని దుయ్యబట్టారు. తనపై ముఖ్యమంత్రి, మంత్రులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. మోడీ లాంటి వారికే తాను భయపడలేదని, రేవంత్ రెడ్డి నాకు ఎంత అని ప్రశ్నించారు. ఇప్పటికే మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం దావా వేశానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా పరువు నష్టం దావా వేస్తానని చెప్పారు. భారత ప్రధాని నరేంద్ర మోడీతోనే పోరాడామని, చిట్టినాయుడు ఎంత అని వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చుతున్నారని, తమ మీద కోపం ఉంటే తమ ఇండ్లు కూల్చండని సవాల్ చేశారు. అంతేకానీ.. పేదల జోలికి రావద్దని కోరారు. అలాగే.. తనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే మర్యాద లేదని చెప్పుకొచ్చారు. తమ నాయకులు సీఎం గారూ.. రేవంత్ గారూ అంటూ మర్యాదగా మాట్లాడారని.. కానీ తనకు మాత్రం ఆయనంటే అంత మర్యాద లేదన్నారు. మానం, సిగ్గు, శరం ఉన్నోళ్లకే మర్యాద ఇవ్వాలని, ఈయనకు అలాంటివి ఏవీ లేవని మండిపడ్డారు. ఈయన కూలగొట్టేవాడు చిట్టినాయుడు అంటూ సెటైర్లు వేశారు.

## ఇస్లామాబాద్ దిగ్బంధనం..

ఈ నిరసన సెగ రాజధాని వరకు రాకుండా ఉండడం కోసం గట్టిగా చర్యలు చేపడుతున్నారు. 2022 లో జాతీయ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం అనంతరం ఇమ్రాన్ ఖాన్ ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. అయితే తన పదవి పోవడానికి అమెరికా సహాయంతో పాక్ సైన్యం కుట్ర చేసింది అని అప్పట్లో ఇమ్రాన్ ఆరోపించారు.అనంతరం దేశద్రోహం, అవినీతి లాంటి వివిధ ఆరోపణల తో ఇమ్రాన్ ఖాన్ పై మొత్తం 150 కేసులు నమోదయ్యాయి. దీంతో 2023 నుంచి ఆయన జైలుకే అంకితం అయ్యారు.ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు ఇస్లామాబాద్ లోకి చొరబడి అతని విడుదల చేయాలి అని భారీ ఎత్తున నిరసన చేపడుతారు అనే నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇస్లామాబాద్ తో పాటుగా రావల్పిండి, కరాచీ వంటి కీలక నగరాలలో కూడా ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు.

# కూటమిలో కుమ్ముకుంటున్నారుగా !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**



అధికారంలోకి రావడం కోసం అంతా కలసి కసిగా పనిచేశారు. వైసీపీని చూసి గట్టిగానే కాదు పట్టుదలగా చేతులు కలిపారు. అంతా కలసి అనుకున్నది సాధించారు అధికారం అలా వచ్చి పడింది. ఇపుడే అసలైన తేడాలు కనిపిస్తున్నాయి. పవర్ పాలిటిక్స్ లో ఎవరు ఎవరికీ కారు అని కూడా తెలిసి వస్తోంది. ఏపీలో 2024 ఎన్నికల్లో టీడీపీ మొత్తం 174 సీట్లకు గానీ 144కి పోటీ చేసింది. 31 సీట్లను త్యాగం చేసింది. ఇపుడు ఆ ముప్పయి ఒక్క సీట్లలో మెజారిటీ సీట్లలో కుమ్ములాటలు స్టార్ట్ అయిపోయాయి. సహజంగానే గెలిచిన పార్టీ వారికి ప్రయారిటీ ఉంటుంది. కానీ తాము కూటమి ధర్మం కోసం సీట్లు త్యాగం చేశాం కాబట్టి తమకు విలువ ఇవ్వాలన్నది తమ్ముళ్ల మాటగా ఉంది. పైగా గతంలొ వారే ఎమ్మెల్యేలుగా పనిచేసి ఉన్నారు. దాంతో బలమైన క్యాడర్ వారికి ఉంది. అంతే కాదు వారికి పలుకుబడి ఉంది. అధికారులతో పని ఎలా చేయించుకోవాలో తెలుసు. ప్రజలతో సంబంధాలు గట్టిగానే ఉన్నాయి. ఇక ప్రజా సమస్యలు కూడా బాగా తెలుసు. ఇలా అన్ని రకాలుగా తాము సీనియర్లుగా ఉన్నామని తమకు తప్పక పెద్ద పీట వేయాల్సిందే అన్నది తమ్ముళ్ళ వాదన. కానీ ఎమ్మెల్యేగా నెగ్గిన వారికి ఒక అనుచరగణం ఉంటుంది. అధికారం చుట్టూ అంతా తిరుగుతుంది. పైగా ఒకసారి గెలిచిన వారు తాము కూడా బలపడాలని చూస్తారు. ఏదో అయిదేళ్ళకు అద్దెకి ఇచ్చినట్లుగా చూస్తే సహించలేరు అంటున్నారు. దాంతోనే అగ్గి రాజుకుంటోంది. మేమే ఎక్కువ అంటే మాదే ఆధిపత్యం అని అటు వైపు వారు అంటున్నారు. ఇలా సిగపట్లు పట్టుకుంటున్న నియోజకర్గాలు ఇపుడు అధికంగానే ఉన్నాయి. వీటిలో ముందుగా చెప్పుకోవాల్సింది జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గమే అంటున్నారు. పిఠాపురంలో కూటమి నేతల మధ్య సఖ్యత లేకుండా పోయింది. తాజాగా అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ ఇష్యూ కూటమి అధినాయకత్వం దాకా వెళ్ళింది. దాంతో పెద్దలను పంపించి సర్దుబాటు చేయాల్సి వచ్చింది. ఇక్కడ మాజీ ఎమ్మెల్యే టీడీపీ సీనియర్ నేత వర్మ కూటమి గద్దెనెక్కిన తొలి నెల నుంచే అసంతృప్తితో ఉన్నారు. ఆయనకు ఏ పదవీ దక్కలేదు. దాంతో ఆయన అనుచరులు కూడా మథనపడుతున్నారు. వర్మ వర్సెస్ కాకినాడ ఎంపీ అన్నట్లుగా పిఠాపురం రాజకీయం సాగుతోంది. ఈ ఆధిపత్య పోరు ఇపుడు తీవ్రంగానే ఉంది అని అంటున్నారు అదే విధంగా చూస్తే రాయలసీమలో ఆదోని నియోజకవర్గాన్ని పొత్తులో బీజేపీకి కేటాయించారు. కూటమి ప్రభంజనంలో బీజేపీ నుంచి పార్థసారథి గెలిచారు. అక్కడ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు టీడీపీ నుంచి బలంగా ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యేలగా రెండు బలమైన వర్గాలు అదోనీలో తయారయిపోయాయి. ఎవరికి వారుగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తిరుపతి నియోజకవర్గంలో చూస్తే వైసీపీలో అయిదేళ్ళూ ఎమ్మెల్యేగా అధికారం అనుభవించి జనసేనలో చేరి తిరుపతి సీటు సాధించిన అరణి శ్రీనివాసులుకు జనసేనలోనూ నేతలతో మనసు కలవడం లేదు. ఇక టీడీపీ తమకు కంచుకోట లాంటి సీటు జనసేనకు ఇచ్చారు అని ఆది నుంచి తీవ్ర అసంతృప్తితో ఉంది. ఇటీవల జనసేన అధినేత పవన్ తిరుపతిలో సభ జరిపినా టీడీపీ వారు ఎవరూ కనిపించలేదు. దాని కంటే ముందు పవన్ తిరుమల కొండకు కాలినడకన వెళ్తే అక్కడా టీడీపీ నేతలు లేరని అంటున్నారు అనంతపురం జిల్లా ధర్మవరంలో ఏకంగా మంత్రి బీజేపీకి చెందిన సీనియర్ నేత సత్యకుమార్ నే నిలువరిస్తున్నారు టీడీపీ తమ్ముళ్ళు. ఇటీవల మునిసిపల్ కమీషనర్ నియామకం విషయమ్నో రెండు పార్టీల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడి రచ్చ జరిగింది. ఇంకో వైపు చూస్తే కోస్తాలో ఉత్తరాంధ్రాలో ఇదే రకమైన పరిస్థితి ఉంది అని అంటున్నారు. ఒంగోలులో చూస్తే వైసీపీ నుంచి జనసేనలోకి వెళ్ళిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఒంగోలు సిట్టింగ్ ఎమ్మెల్యే టీడీపీ సీనియర్ నేత దామచర్ల జనార్ధనరావుకు అసలు పొసగదని తెలుసు. ఈ ఇద్దరూ వేరు వేరు పార్టీలలో ఉన్నపుడు ప్రత్యర్థులుగా ఉండేవారు. ఇపుడు కూటమిలో మిత్రులుగా ఉండలేకపోతున్నారు. అలాగే తెనాలిలో మాజీ మంత్రి ఆలపాటి రాజా అనుచరులు తమ హవా కోసం చూస్తున్నారు. ఉత్తరాంధ్రలో జనసేనకు బీజేపీకి ఇచ్చిన సీట్లలో తమ్ముళ్లు తమ పలుకుబడిని చూపిస్తున్నారు. దీంతో రెండు వర్గాలు గా మారుతున్నాయి. ఈ మొత్తం పరిణామాలను తీసుకుంటే ఎన్నికల్లో గెలిచి నాలుగు నెలలు నిండా కాలేదు. కూటమిలో కుమ్ములాటలు మొదలైపోయాయని అంటున్నారు. వీటిని సర్దుబాటు ఎంత చేసినా వేరు వేరు పార్టీలు కాబట్టి కుదరదు అనే అంటున్నారు.

# ఎడిటర్ వాయిస్

## పరివార్' పాఠాలు

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి కల్తీ వ్యవహారంపై రాష్ట్రంలో అధికార టిడిపి, జనసేన, బిజెపి కూటమి, ప్రతిపక్ష వైసిపి తీసుకున్న వైఖరులు, పోటాపోటీ కార్యక్రమాలు, నేతల మధ్య పరస్పర దూషణలు ఆందోళనకరం. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఆంధ్ర సీమలో మత భావనలు, ఉద్రిక్తతలు విస్తరించడానికి పై పార్టీలు దోహదం చేయడం లౌకిక, ప్రజాస్వామ్యవాదులను కలవరపెడుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ గురువారం తిరుపతిలో వారాహి డిక్లరేషన్ పేరిట నిర్వహించిన సభ, ఆయన చేసిన ప్రసంగం పరాకాష్ట. తాను డిప్యూటీ సిఎంనని, బాధ్యతాయుత పదవిలో, ప్రభుత్వంలో ఉన్నానన్న స్పృహ పవన్ కళ్యాణ్‌కు లేదా అని ఆయన ప్రసంగం ఆలకించిన వారికి అనిపిస్తుంది. బజరంగ్‌దళ్, విహెచ్‌పి, పరివార్‌కు వకాల్తా పుచ్చుకున్నట్లు పవన్ మాట్లాడారు. లడ్డూ తయారీలో కల్తీ కాస్తా సనాతన ధర్మ పరిరక్షణా ఉద్యమం వరకు పవన్ తీసుకెళ్లడం వెనుక బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం తప్పకుండా ఉంటుంది. లేకపోతే మత వైషమ్యాలను అంతగా రెచ్చగొట్టాల్సిన అవసరం జనసేనానికి ఏం ఉంటుందన్నది ప్రజల ధర్మ సందేహం. టిటిడి చేసే కొనుగోళ్లలో, దర్శన టిక్కెట్ల అమ్మకాల్లో, పూజా కైంకర్యాలలో, అన్నింటిలోనూ ఎన్నో ఏళ్లుగా అవినీతి పాతుకుపోయిందన్నది వాస్తవం. సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు చేపట్టి బాధ్యులను శిక్షించి కోట్లాది మంది భక్తుల్లో విశ్వాసం కలిగించడం ప్రభుత్వ బాధ్యత. కూటమి ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సిఎం పవన్ ఆ పని చేయకుండా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, పరివారం దేశ వ్యాప్తంగా ఎత్తుకున్న 'సనాతన ధర్మ' సిద్ధాంతాన్ని రాష్ట్రంలోనూ వ్యాపింపజేసేందుకు కొత్త కొత్త అవతారాలెత్తడం దేనికి? ప్రభుత్వంలో ఉండి ప్రాయిశ్చిత్త దీక్ష చేపట్టి, తిరుమల కొండకు కాలినడకన వెళ్లి, దీక్ష విరమణ సందర్భంగా వారాహి సభ నిర్వహించడం బిజెపి, సంఘ్ రోడ్‌మ్యాప్‌లో భాగమేననుకోవలసి వస్తుంది. తాను సనాతన హిందువునని, సనాతన ధర్మాన్ని కాపాడటానికి ప్రాణాలైనా అడ్డు పెడతాననడం రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవిలోకొచ్చిన వ్యక్తి సదరు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. లౌకిక రాజ్యాంగాన్ని రక్షించాలని కోరుకునే వారిని సూడో సెక్యులరిస్టులనడం, న్యాయస్థానాలకు ఉద్దేశాలు ఆపాదించడం సంఘ్, బిజెపి కార్యశాల నుంచి పవన్ అరువు తెచ్చుకున్న పాఠాలే. సనాతన ధర్మాన్ని వ్యతిరేకించిన తమిళనాడు డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్‌ను, అయోధ్య క్రతువుకు హాజరు కాబోనన్న ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై విమర్శల్లో బిజెపికి, ఆర్‌ఎస్‌ఎస్‌కు మౌత్‌పీస్ అనిపించుకునేందుకు పవన్ పడ్డ తహతహ కనిపిస్తుంది. అన్నింటికీ మించి సనాతన ధర్మ పరిరక్షణకు దేశ వ్యాప్తంగా చట్టం తేవాలన్న పవన్ డిమాండ్ లౌకిక దేశంగా పేర్కొనే రాజ్యాంగ పీఠికకు గొడ్డలిపెట్టు. సనాతన ధర్మం అంటే మనుధర్మమని, చాతుర్వర్ణ వ్యవస్థ, కుల, లింగ వివక్ష అని పవన్‌కు తెలుసా? ఆ ధర్మమే ఆయన కోరుకుంటున్నారా?

తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీం కోర్టులో నడిచిన వాదోపవాదాలు అంతిమంగా కేంద్రం పెత్తనానికి దారులు వేశాయి. రాష్ట్ర ప్రభుత్వం వేసిన సిట్‌నే కొనసాగించాలా లేదంటే వేరే స్వతంత్ర దర్యాప్తు అవసరమా అని కోర్టు సొలిసిటర్ జనరల్‌ను అడిగింది. సొలిసిటర్ జనరల్ అంటే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి. ఆయన చెప్పేది కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్నే. రాష్ట్ర సర్కారు వేసిన సిట్‌పై అభ్యంతరం లేదంటూనే పిటిషన్‌దారుల కోరిక మేరకు స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని సొలిసిటర్ జనరల్ చెప్పారు. సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఇద్దరు సిబిఐ నుంచి, ఇద్దరు రాష్ట్రం నుంచి, ఒకరు ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుంచి సభ్యులుండాలని సుప్రీం సూచించింది. సిబిఐని పంజరంలో చిలుక అని మొన్ననే ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ బెయిల్ విషయంలో సుప్రీం వ్యాఖ్యానించింది. సిబిఐపై కేంద్రం ఒత్తిడి ఎంతగా ఉందో సుప్రీం వ్యాఖ్యతో బోధపడుతుంది. లడ్డూ కల్తీపై అలాంటి సిబిఐ చేపట్టే విచారణ ఎలా ఉంటుందన్నది ప్రశ్న. సుప్రీం వేసిన సిట్ దర్యాప్తు పూర్తయ్యేవరకైనా రాజకీయ పార్టీలు సంయమనం పాటించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# జపం ఎందుకు ఎలా చేయాలో తెలుసా??



ఒకప్పుడు మనిషి జీవితాన్ని ఎంతో ఉన్నతంగా, క్రమశిక్షణగా ఉంచిన వాటిలో ధ్యానం చేయడం, జపం చేయడం ప్రముఖ పాత్ర వహించాయి. ప్రస్తుత కాలంలో ఉన్న వేగవంతమైన జీవితంలో ఈ జపాన్ని, ధ్యానాన్ని చేసేవాళ్ళు చాలా తక్కువ ఉన్నారని చెప్పాలి. అయిదు నిమిషాలు పాటు కుదురుగా ఉండలేని వాళ్ళు ఎందరో ఉన్నారు. ఇలా కుదురుగా ఉండలేకవడమనే సమస్య వల్ల జీవితంలో నిర్వహించాల్సిన ఎన్నో పనులలో కూడా విఫలం అవుతూ ఉంటారు. వీటికి పరిష్కారంగా అందరికీ అందుబాటులో ఎలాంటి ఆర్థిక భారం లేకుండా చేసుకోదగినది జపం. ఈ తరానికి ఈ మాట ఆశ్చర్యంగా అనిపించినా ఇదే గొప్ప పరిష్కారం. జపం అంతే ఒక దేవతా మంత్రాన్ని పదే పదే ఉచ్చరిస్తూ ఆ మంత్రంలోని వైబ్రేషన్ ను సొంతం చేసుకోవడం. నిజానికి ఇది కాస్త ఓపికతో కూడుకున్నది అయినా దాన్ని సాధించిన తరువాత పలితం మాత్రం చెప్పలేనంత గొప్పగా ఉంటుంది. జపం కూడా చేసే విధానాన్ని బట్టి దాని పలితాన్ని ఇస్తుంది. అందరికీ అనుకూలమైన ప్రాంతం ఇల్లు. ఇంట్లో ఎంత జపం చేస్తే అంత ఫలితాన్ని ఇస్తుంది. ఇక భారతీయ సాంప్రదాయంలో నదులు ఒక భాగం. వీటిని ఎంతో పవిత్రంగా చూస్తారు భారతీయులు. అలాంటి నదిలో చెసే జపం రెట్టింపు ఫలితాన్ని ఇస్తుంది. దేవతా స్వరూపంగా చూసే జంతువులలో ఆవు ఎంతో గొప్పది. అలాంటి ఆవుల నిలయమైన గోశాలలో జపం వందరెట్లు పలితాన్ని ఇస్తుంది. యాగశాలలో చేసే జపం అంతకుమించి ఫలితాన్నిస్తుంది . ఇక దేవుళ్ళు స్వయంభువు గానూ, ప్రతిష్టగానూ కొలువై ఉన్న పుణ్యతీర్థాలలోను, దేవతాసన్నిధి లోనూ చేస్తే పదివేలకోట్ల రెట్లు ఫలితాన్ని ఇస్తుంది. అన్నిటికీ మించి ఆ పరమేశ్వరుడి సాన్నిద్యంలో అంటే శివాలయంలో జపం చెస్తే అనంతమైన ఫలితాన్ని ఇస్తుంది. అలాగే జపాన్ని కూడా వివిధ రకాలుగా అంటే వివిధ అసనాలలో చేయడం వల్ల కూడా ఫలితాలు వేరుగా ఉంటాయి. వెదురు తడకపై కూర్చుని చేస్తే దారిద్ర్యము సంభవిష్తుంది కాబట్టి ఎప్పుడూ ఇలా చేయకూడదు. రాతిపై కూర్చుని చేస్తే రోగాలు వస్తాయని అంటారు. అందుకే రాతిమీద కూర్చుని చేయకూడదు. నేలపై కూర్చుని చేస్తే ధుఖము కలుగుతుంది. మనిషి జీవితానికి ప్రశాంతత పోగొట్టేది దుఃఖమే. ఆందుకే దీనికి దూరంగా ఉండాలి. కొయ్యపీటపై కూర్చుని జపం చేస్తే దౌర్భాగ్యము కలుగుతుంది. గడ్డితో చేసిన చాపపై కుర్చీని జపం చేస్తే చిత్తచాపల్యము కలుగుతాయి. అంటే మనసు నిలకడగా ఉండదు. జింక చర్మము పై కూర్చుని చేస్తే జ్ఞానసిద్ధి కలుగుతుంది. చాలామంది యోగులు, సన్యాసులు దీనిపైనే జపం చేస్తారు. వ్యాఘ్ర చర్మం(పులి తోలు)పై కూర్చుని జపం చేస్తే మోక్షము సిద్ధిస్తుంది.

# లోహంతో చేసిన తాబేలు ఇంట్లో ఈ దిక్కున ఉంచితే అదృష్టం!




తాబేలును చాలామంది ఇళ్లలో పెంచుకునేవారు. కొన్నేళ్ల క్రితం ఇళ్లలో బావులున్నప్పుడు అందులో తాబేలు పెంచేవారు. ఇప్పుడు కూడా అడపా దడపా గ్రామాలలోని ఇళ్లలోని బావుల్లో తాబేలు ఉండటం చూడచ్చు. కానీ కాలం గడిచేకొద్దీ ఇలాంటి ప్రాణులను పెంచుకోవడం చట్టవిరుద్ధం అయింది. అటవీ అధికారులు యాక్షన్ తీసుకుంటారు కూడా. అయితే ఆర్థిక స్థితి బాగుండాలని చాలామంది లోహంతో చేసిన తాబేలును ఇంట్లో ఉంచుతుంటారు. ఏ దిశలో లోహపు తాబేలు ఉంచితే మంచిది? ఆర్థిక సమస్యలు పోయి అదృష్టం కలిసిరావాలంటే ఎక్కడ ఉంచాలి? తెలుసుకుంటే..

వాస్తు ప్రకారం ఇళ్లలో ఏ ప్రదేశంలో ఏ వస్తువు ఉంటే మంచిదో చెబుతారు. అలా చేయడం వల్ల నిజంగానే ఇంట్లో మార్పులు వస్తాయి. తాబేలును విష్ణువు అవతారంగా భావిస్తారు. కూర్మావతారం అని కూడా అంటారు. అందుకే తాబేలు ఇంట్లో ఉంటే విష్ణుమూర్తి ఉన్నట్టే. లోహపు తాబేలును ఇంట్లో ఉంచిదే విష్ణుమూర్తి కరుణ లభిస్తుంది. లోహపు తాబేలును ఇంటికి తెచ్చాక ఉట్టిగానే ఉంచకూడదు. దాన్ని నీటితో నింపిన పంచలోహపు గిన్నె లేదా ప్లేటులో ఉంచాలి. తాబేలు నీటిలోనే జీవిస్తుంది కాబట్టి ఇలా చేయడం మంచిది. ఇక లోహపు తాబేలును ఇంట్లో ఉత్తర దిశలో ఉంచడం మంచిది. తాబేలును అంట్లో ఉంచుకునేవారి ఆరోగ్యం చక్కగా ఉంటుంది. అనారోగ్యాలుంటే నయమవుతాయి. వ్యక్తిత్వపరంగా కూడా మెరుగవుతారు. ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. దీని కారణంగా విజయాలు సాధిస్తారు. ఉత్తర దిశలో పంచలోహపు తాబేలు ఉంచడం వల్ల ఇంట్లో డబ్బుకు లోటు ఉండదు. డబ్బు సంపాదనకు తగిన మార్గాలు కూడా లభిస్తాయి. కుటుంబంలో సంతోషం నెలకొంటుంది. ఇంట్లో నెగిటివ్ ఎనర్జీ ఉన్నా, ఎప్పుడూ ఇంట్లో కలతలు, గొడవలు, ఏదో ఒక సమస్య ఉంటున్నా పంచలోహపు తాబేలు ఉంచడం మంచిది. ఇది ఇంటికి సానుకూల శక్తిని చేకూరుస్తుంది.

# భక్తి వాయిస్

### పూజాగదిలో ఈ నాలుగు
## విగ్రహాలు



పూజాగదిలో కొన్ని దేవుని విగ్రహాలు, ఫోటోలు ఉంచకూడదని మత గ్రంథాలలో పేర్కొనబడింది. పూజాగదిలో ఏ దేవుడి విగ్రహం పెట్టకూడదు..? హిందూ మతంలోని ప్రతి ఇంట్లో, పవిత్ర స్థలంలో పూజాగది ఉంటుంది. ఈ దేవా కోనేరులో వివిధ రకాల దేవుళ్ళ, దేవతల విగ్రహాలు, ఫోటోలు ఉంచుతారు. కొన్ని ఇళ్లలో పవిత్రమైన మత పుస్తకాలు కూడా ఉంటాయి. కానీ, దేవుని గదిలో కొందరు దేవుళ్ల విగ్రహాలు లేదా ఫోటోలు పెట్టకూడదని మీకు తెలుసా..? ఈ విగ్రహాలను ఇంట్లో ఉంచడం వల్ల ప్రతికూల ప్రభావం ఉంటుంది. దేవుడి గదిలో ఏ దేవుడి విగ్రహం లేదా ఫోటో పెట్టకూడదో తెలుసుకుందాం.

**భైరవనాథుడు :** మత గ్రంథాల ప్రకారం, భైరవనాథుడు శివుని ఉగ్ర అవతారంగా పరిగణిస్తారు. ఈ శివరూపాన్ని కాల భైరవ అని కూడా అంటారు. శివం యొక్క ఉగ్ర రూపం కనుక మనం ఈ విగ్రహాన్ని ఇంటి బయట మాత్రమే పూజించాలి. దేవుని గదిలో కాలభైరవ విగ్రహాన్ని ఉంచరాదు.

**మహంకాళి :** మత గ్రంధాల ప్రకారం, మహంకాళిని పార్వతి దేవి యొక్క ఉగ్ర రూపంగా పరిగణిస్తారు. మహాకాళి పార్వతీ దేవి యొక్క అత్యంత భయంకరమైన రూపం. దేవుడి గదిలో కాళీమాత విగ్రహాన్ని లేదా ఫోటోను ఉంచి పూజిస్తే ఇంట్లోనూ, మన జీవితంలోనూ ప్రతికూలత ఎక్కువవుతుంది. దీంతో ఇంట్లో కూడా అశాంతి పెరుగుతుంది. మీ ఇంట్లో సుఖశాంతులు కలగాలంటే దేవుడి గదిలో ఇలాంటి ఫోటో పెట్టకూడదు.

**శని దేవుడు :** శనిదేవుడు న్యాయదేవతగానూ, కార్యానికి తగిన ఫలాలను ఇచ్చేవాడుగానూ ప్రసిద్ధి చెందాడు. శనిదేవుని దుష్టదృష్టి వల్ల ఎవరైనా ఇబ్బందుల్లో పడతారని జ్యోతిష్యశాస్త్రంలో చెప్పబడింది. కాబట్టి శనిదేవుని విగ్రహాన్ని ఇంట్లో ఉంచకూడదు.

**రాహు-కేతు :** శాస్త్రం ప్రకారం రాహువు,కేతువులను ఛాయా గ్రహాలు అంటారు. ఎక్కువగా ఈ గ్రహాలు మానవులకు హానికరమని చెబుతున్నారు. అందుకే రాహు, కేతువుల విగ్రహాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ గదిలో పెట్టకూడదు. రాహు - కేతువులను ఎప్పుడూ ఇంటి బయట మాత్రమే పూజిస్తారు.

పూజా గదిలో పాటించవలసిన నియమాలు:

స్త్రీలు స్నానం చేసిన తర్వాత తడి జుట్టుతో దేవుని గదిలోకి ప్రవేశించకూడదు. స్నానం చేయకుండా దేవుని గదిలోకి ప్రవేశించకూడదు. దేవుని గదిలో భోజనం చేయవద్దు, మద్యం సేవించవద్దు దేవుని గదిలో నిద్రించవద్దు. దేవుని గదిలో అపరిశుభ్రమైన బట్టలు ఉంచవద్దు. చెప్పులు ధరించి దేవుని గదిలోకి ప్రవేశించవద్దు. దేవుని గదిలోకి మాంసం ఆహారాన్ని తీసుకోవద్దు. ఇవి మాత్రమే కాదు, ఇంకా చాలా నియమాలు ఉన్నాయి.

# తల్లులూ తస్మాత్ జాగ్రత్త..



మెదడుశరీరంలోని మిగిలిన భాగాల మాదిరిగానే మనం తినే ఆహారం నుంచి పోషకాలను గ్రహిస్తుంది. సరైన ఆహారం మెదడు పనితీరును మెరుగ్గా ఉంచుతుంది. అందుకే చిన్నతనంలో పిల్లల అధిక పోషకాలున్న ఆహారాన్ని అందించడం చాలా ముఖ్యం. అయితే కొన్ని ఆహారపదార్థాల పిల్లల మెదడుపై ప్రభావం చూపుతాయి. వారి ఎదుగుదలను దెబ్బతీస్తాయి. పిల్లల జ్ఞాపకశక్తిని ఏయే ఆహారాలు దెబ్బతీస్తాయో తెలుసుకుందాం.

**చిప్స్, పిజ్జా, బర్గర్లు :** ప్యాక్ చేసిన చిప్స్, పిజ్జా, బర్గర్లు, నూడుల్స్ ఇలాంటివి ఆరోగ్యానికి చాలా హానికరమైనవి. ఇవి మూడ్ స్వింగ్స్, ప్రవర్తనా మార్పులతో పాటు పిల్లల్లో తలనొప్పి, హైపర్ యాక్టివిటీకి సంబంధించిన సమస్యలను పెంచుతాయి. నిత్యం వీటిని ఆహారంలో చేర్చినట్లయితే శ్రద్ధ, అభిజ్ఞా సామర్థ్యాలు క్రమంగా తగ్గుతాయి.

**కెఫిన్:** కెఫీన్ కాఫీలో మాత్రమే ఉండదు. బదులుగా ఇది చాక్లెట్, టీ, కాఫీలలో లభిస్తుంది. నిజానికి, ఇది చాలా ప్రమాదకరమైనది. పిల్లలు రోజుకు 45 మిల్లీగ్రాముల వరకు కెఫిన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవచ్చు. అధిక కెఫిన్ ఉన్న పానీయాలు తాగడం వల్ల వణుకు, భయము, నిద్రలేమి, హైపర్యాక్టివిటీ, తలనొప్పి లేదా కడుపు నొప్పులు వస్తాయి. ఇవన్నీ వారి మానసిక అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి.

**ట్రాన్స్ ఫ్యాట్స్ ఫుడ్స్ :** ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా ఉండే ఆహారం మెదడు ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఎక్కువగా వేయించిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, హైడ్రోజనేటెడ్ నూనెలతో ప్రాసెస్ చేయబడిన ఆహారాలలో కనిపిస్తాయి. ఇటువంటి ఆహారాలు శిశువు మెదడులో వాపును పెంచుతాయి. అదనంగా, ఇది రసాయన సెరోటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. దీని ప్రభావం డిప్రెషన్, మెమరీ లాస్ కు దారితీస్తుంది.

**స్వీట్లు :** పిల్లలు స్వీట్స్ ను ఎక్కువగా ఇష్టపడతారు. కానీ ఈ స్వీట్ పిల్లల మెదడు అభివృద్ధిని దెబ్బతీస్తాయి. స్వీట్లు, ఐస్ క్రీం, కేకులు వంటి బేబీ ఫుడ్స్‌లో స్వీటెయినర్ ఉంటుంది. ఇది హైపర్యాక్టివిటీకి కారణమవుతుంది. పిల్లల ఆకలిని ప్రభావితం చేస్తుంది.

**రంగురంగుల ఆహారపదార్థాలు :** మార్కెట్లో లభించే రంగురంగుల స్వీట్లు, జిలేబీలు పిల్లలను ఆకర్షిస్తుంటాయి. వీటిలో కృత్రిమ రంగులు ఉంటాయి. పిల్లలలో శ్రద్ధ లోటు హైపర్యాక్టివిటీ డిజార్డర్, ఆందోళన, హైపర్యాక్టివిటీ, తలనొప్పికి దారితీస్తాయి.

# కిడ్స్ వాయిస్


## వేసవి సెలవల ముచ్చట్లు



హలో.. మిత్రులారా అందరూ బాగున్నారా. నా వేసవి సెలవల ముచ్చట్లు చెబుతా మీరూ వింటారా..! ఈ వేసవి సెలవల్లో పాటలు పాడటం నేర్చుకునేందుకు నా వంతు ప్రయత్నం చేశాను. మా నాన్న ఎంతో ఓపిక, ఓర్పుతో నాకు పాటలు నేర్పించే ఏర్పాటు చేశారు. ఇలా పాటలు నేర్చుకునే ప్రయత్నం చేస్తున్న సందర్భంలోనే ఓ పత్రికా ప్రకటన మా నాన్న కంటబడింది. కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో గానలహరి -2024 గాయనీ, గాయక సమ్మేళనం జరుగుతుందని మా నాన్నగారు నాతో చెప్పారు. నువ్వు పాల్గొంటావా అని మా నాన్న అడిగితే పాల్గొంటానని, ప్రయత్నం చేస్తానని చెప్పాను. ఈ జాతీయ గానలహరి సమ్మేళనం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగింది. ఈ సమ్మేళనంలో నాకు చాలా ఇష్టమైన, నేను నేర్చుకున్న.. 'చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా- చదువు లేకపోతే మన భవిత పెద్ద సున్నా' అనే గీతాన్ని ఆలపించాను. నేను పాడిన ఆ పాట నిర్వాహకులకు నచ్చడంతో అందరూ నన్ను అభినందించారు. అప్పుడు చాలా ఆనందమైంది. అనంతరం గానలహరిలో ప్రతిభ కనబరిచిన గాయనీ, గాయకులందరినీ సన్మానించారు. మా అమ్మ, నాన్న, తమ్ముడి సమక్షంలో ప్రశంసా పత్రము, జ్ఞాపికతో నన్ను సన్మానించడం నేను ఇప్పటికీ, ఎప్పటికీ మర్చిపోలేను. ఈ సమ్మేళనంలో వివిధ ప్రాంతాలకు చెందిన గాయనీ గాయకులు పాల్గొన్నారు. కొందరు నాకు పరిచయం అయ్యారు. అంటే కొత్త ఫ్రెండ్స్ అన్నమాట. మిత్రులారా! ఇవీ.. నా వేసవి సెలవల ముచ్చట్లు. మరి నా ముచ్చట్లకు చప్పట్లు కొడతారు కదూ..!!

# కళ్ల కింద నల్లని వలయాలు ఉన్నాయా? ఇలా ఈజీగా వదించుకోవచ్చు..!

## హెల్త్ వాయిస్



కళ్ల కింద నల్లని వలయాలు చాలామందిని ఇబ్బందికి గురిచేస్తాయి. ఈ నల్లని వలయాలు అమ్మాయిలను వయసు పైనబడినట్టు చూపెడతాయి. అంతేనా ముఖం ఎంత బాగున్నా, ఎంత అందంగా ఉన్నవారు అయినా నల్లని వలయాల కారణంగా వికారంగా కనిపిస్తుంటారు. ఈ నల్లని వలయాలు వదిలించుకోవడానికి చాలామంది మార్కెట్లో దొరికే బ్యూటీ క్రీమ్ లు వాడుతుంటారు. కానీ వీటి వల్ల పెద్దగా ఫలితం ఉండదు. ఇంట్లోనే ఈజీగా నల్లని వలయాలు ఎలా వదిలించుకోవచ్చు. అదెలాగంటే..

**దోసకాయ ముక్కలు:** దోసకాయలు చల్లదనాన్ని ఇవ్వడంలోనూ, చర్మాన్ని కాంతివంతం చేయడంలోనూ దోహదపడే లక్షణాలు కలిగి ఉంటాయి. తాజా దోసకాయను మందపాటి ముక్కలుగా చేసి, వాటిని 30 నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. చల్లబడిన దోసకాయ ముక్కలను మూసిన కళ్లపై ఉంచి 10-15 నిమిషాలు అలాగే వదిలేయాలి. తర్వాత చల్లటి నీటితో మీ ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. సరైన ఫలితాల కోసం దీన్ని రోజుకు రెండుసార్లు చేయాలి.

**టీ బ్యాగ్స్..**

గ్రీన్ లేదా బ్లాక్ టీ బ్యాగ్‌లలో ముఖ్యంగా కెఫీన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, డార్క్ సర్కిల్‌లను తగ్గించడంలో సహాయపడతాయి. రెండు టీ బ్యాగ్‌లను వేడి నీటిలో కొన్ని నిమిషాలు ఉంచాలి. టీ బ్యాగ్‌లను తీసివేసి వాటిని 20 నిమిషాలు రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. చల్లబడిన టీ బ్యాగ్‌లను మూసిన కళ్లపై 15-20 నిమిషాలు ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. దీన్ని రోజూ ఫాలో అవుతుంటే మెరుగైన ఫలితాలు ఉంటాయి.

**బంగాళదుంప :** బంగాళదుంపలలో సహజ బ్లీచింగ్ ఏజెంట్లు, విటమిన్లు ఉంటాయి. ఇవి నల్లటి వలయాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఒక పచ్చి బంగాళాదుంపను తురుమి రసం తీయాలి. బంగాళాదుంప రసంలో రెండు కాటన్ బాల్స్‌ను నానబెట్టి వాటిని మూసిన కళ్లపై ఉంచాలి. ఈ కాటన్ బాల్స్ ను 10-15 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కాటన్ బాల్స్ ను ఉంచడమే కాకుండా వీటికి బదులుగా నేరుగా బంగాళాదుంప ముక్కలను కళ్ళపైన ఉంచవచ్చు. మెరుగైన ఫలితాల కోసం ప్రతిరోజూ ఈ రెమెడీని ప్రయత్నించాలి.

**ఆల్మండ్ ఆయిల్, తేనె:** బాదం నూనెలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. తేనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అర టీస్పూన్ తేనెలో కొన్ని చుక్కల బాదం నూనె కలపాలి. పడుకునే ముందు ఈ మిశ్రమాన్ని కళ్ల చుట్టూ రాసి మృదువుగా మసాజ్ చేయాలి. రాత్రంతా అలాగే ఉంచి ఉదయం చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం దీన్ని రోజూ ప్రయత్నించాలి.

**టమోటో, నిమ్మరసం:** టొమాటోల్లో లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది డార్క్ పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. నిమ్మరసం బ్లీచింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఒక టీస్పూన్ తాజా టమోటా రసంలో కొన్ని చుక్కల నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని కాటన్ బాల్‌తో డార్క్ సర్కిల్స్ పై అప్లై చేయాలి. ఇది కళ్లలో పడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి. 10 నిమిషాలు దీన్ని అలాగే ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. మెరుగైన ఫలితాల కోసం రోజుకు రెండుసార్లు దీన్ని ఫాలో కావాలి

## ఏపీలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు

# అమలు చేయడంలో విఫలం

**కూటమి విఫలం కాక తప్పదు ▸▸ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి జోస్యం**







రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: రాష్ట్రంలో ప్రజాభిమానంతో గద్దె నెక్కిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం అదే ప్రజల వ్యతిరేకతతో విఫలం కాక తప్పదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి జోస్యం చెప్పారు.స్థానిక మున్సిపల్ కాలనీ లోని మున్సిపల్ పార్కు ఎదురుగా నూతనంగా నిర్మించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయాన్ని దుద్దుకూరుకు చెందిన రామకృష్ణ ప్రారంభించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ, వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు పటిష్టంగా పనిచేసేటట్టు ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా కమిటీని పూర్తి స్థాయిలో నియమిస్తున్నట్లు విశ్వేశ్వర రెడ్డి తెలిపారు.షర్మిల ఈ రాష్ట్రానికి త్వరలో కాబోయే మహిళా ముఖ్యమంత్రి అని ఆశాభావం చేశారు.అలాగే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.జగన్ మోహన్ రెడ్డి పూర్తిగా వ్యాపారంలోకి వెళ్లి పోయినందున, అక్కడ ఉన్న కాంగ్రెస్ వారంతా తిరిగి సొంత గూటికి రావాలని సూచించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు వాస్తవంలో అమలు కావడం లేదని ఆరోపించారు.స్త్రీ శక్తి, అమ్మ ఒడి, రైతులకు రూ 20 వేలు సహాయం, వంటివి అమలు కావడం లేదని ఆక్షేపించారు. చంద్రబాబు అమరావతి అభివృద్ధికి తెచ్చిన 15 వేల కోట్లు అప్పు మాత్రమేనని చెప్పారు. అదాని తరపున మోడీ ప్రపంచ దేశాలు చుట్టి వస్తూ వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. ఒక్కొక్కరి ఖాతాలో రూ 15 లక్షలు వేస్తానని చెప్పిన మోడీ ఆ తర్వాత ఆ ఊసే ఎత్తలేదని ఆక్షేపించారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయాన్ని పవన్ కల్యాణ్ రాజకీయం చేస్తూ సినిమా వేషాలు వేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై సీబీఐ నుంచి ఇద్దరినీ, రాష్ట్రం నుంచి ఇద్దరినీ, ఫుడ్ కంట్రోల్ విభాగం నుంచి ఒకరిని నియమిస్తూ సుప్రీం కోర్టు విచారణకు ఆదేశించిందని, ఈ బృందం నెయ్యి కల్తీలో ఉన్న నిందితులందరినీ బయట పేడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాలే పల్లి మురళీధర్, మార్టిన్ లూథర్, అరిగెల అరుణ కుమారి, మోతా శారద, బెజవాడ రంగారావు,కాటం రవి, డాక్టర్ వడయార్, డాక్టర్ వై.శ్రీనివాస రావు,పట్నాల శ్రీనివాస్, అబ్దుల్లా షరీఫ్, కిషోర్ కుమార్ జైన్,చాపల వెంకటేశ్వరరావు,మహ్మద్ అలీ, చిన్నం మురళీ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### ఇంద్రపాలెంలో టీ టైం షాపును

## ప్రారంభించిన నులుకుర్తి

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** యువత స్వయం ఉపాధి దిశగా ముందుకెళ్లాలని టీడీపీ సీనియర్ నాయకులు, కాకినాడ రూరల్ ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం రూరల్ మండల పరిధిలోని ఇంద్రపాలెం నీరేల్లమ్మ గుడి సెంటర్ వద్ద మార్త్రూరి అరవింద్ నూతనంగా ఏర్పాటు చేసిన టీ టైం షాపును స్థానిక మాజీ ఎంపీటీసీలు మాసుమేను గంగయ్య, కొండా వినాయక్, తెదేపా కరప మండల అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావులతో కలిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. యువత తమకు ఇష్టమైన రంగాలను ఎంచుకుని స్వయం ఉపాధిలో రాణించాలని ఆయన సూచిం చారు. కష్టమర్లకు నాణ్యమైన రుచికరమైన టీ అందిం చేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నులుకుర్తి జగన్నాథ రావు, పుల్లా జగదీష్, చిప్పల ప్రకాష్, వీరబాబు, రవికుమార్, నులుకుర్తి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### సత్యసాయి కార్మికుల నిరవధిక దీక్షకు మద్దతు పలికిన స్థానిక

## ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజానగరం మండలం లాలాచెరువు గ్రామంలో గ్రామీణ నీటిపారుదల శాఖ (ఆర్ డబ్ల్యు ఎస్,ఎస్) సి పి డబ్ల్యుఎస్ స్కీమ్స్ వారి ఆధ్వర్యంలో పని చేస్తున్న శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సప్లై మెయింటనెన్స్ వర్కర్స్‌కు గత 16 నెలల నుండి సంబంధిత కాంట్రాక్టర్ జీతాలు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన జీతాలను వెంటనే చెల్లించాలని డ్రింకింగ్ వాటర్ సప్లై మెయింటనెన్స్ వర్కర్స్ యూనియన్ చేపట్టిన సమ్మెకు రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఈ విషయమై ప్రభుత్వంతో మాట్లాడడం జరిగిందని ఒక నెల రోజుల లోపు తప్పకుండా అందరికీ న్యాయం జరిగేలా చేసి జీతాలను వెంటనే అందేలా చేస్తానని అలాగే కార్మికుల పిఎఫ్ మరియు ఈఎస్ఐ కంటిన్యూ చేసేందుకు చర్యలు తీసుకునేలా అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజానగరం కన్వీనర్ వేగిశెట్టి రాజు, గుర్రాల చలం, కోరుకొండ కో కన్వీనర్ ముక్కా రాంబాబు, అఖిల పక్ష అధ్యక్షులు అడపా శ్రీనివాస్, బోయిడి వెంకటేష్, యర్రంశెట్టి పోలరావు, నాతి పం దొరబాబు, గల్లా రంగా మరియు ఇతర జనసేన తెలుగు దేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### రామేశ్వరం విలేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## నిరుపేదలకు సాయం

**రాజోలు, విశ్వంవాయిస్‌న్యూస్ :** రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం రామేశ్వరం గ్రామంలో 2012 సంవత్సరంలో 5 గురు అనగా సరేళ్ళ విజయ్ ప్రసాద్ ట్రస్ట్ ఫౌండర్,కట్టా ఉమా మహేశ్వరరావు ట్రస్ట్ సభ్యులు మరియు సర్పంచ్,అల్లూరు మధురాజు ట్రస్ట్,బళ్ళ లక్ష్మణారావు ట్రస్ట్ సభ్యులు,రామేశ్వరం విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రస్ట్ గా ఏర్పడి మరి కొంతమంది దాతలు సహకారంతో 12 సంవత్సరాలు నుండి అంతరాయం లేకుండా ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్న సమాజానికి మంచి చేయాలనే తపనతో సామజిక చేస్తున్న ట్రస్ట్ సభ్యులు.12 సంవత్సరాలు క్రితం ప్రారంభించిన నాటినుండి ప్రతి సంవత్సరం 100 మంది నిరుపేదలను దత్తత తీసుకొని ప్రతీ నెల 5వ తారీఖున 100 రూపాయలుతో పాటు 5 కేజీల బియ్యం అందించడం జరుగుతుంది.ఈ సందర్బంగా రామేశ్వరం విలేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ ట్రస్ట్ సభ్యులును, దాతలను గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అభినందనలు తెలియజేసారు.

### బిజెపి బలోపేతనికి కృషి చేయండి అనిపార్టీ కార్యకర్తలు కు పిలుపు నిచ్చిన

## రాష్ట్ర నాయకులు మధుకర్



**కూనవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

కూనవరం విలీన మండలాల్లో బిజెపి పార్టీ బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మధుకర్ జీ పిలుపునిచ్చారు ఈరోజు కూనవరం లో పార్టీ సమావేశంలో మాట్లాడారు.రాష్టం లోఎన్. డి.ఏ కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి ని ప్రజలలోకి తీసుకు వెళ్లాలి అని పార్టీ కార్యకర్తలు కు తెలియ చేసారు. పోలవరం నిర్వాశితులకు కోసం బిజెపి కేంద్రం 12,500కోట్లు కేటాయించి దన్నారు. ఈ కార్యక్రమంలో పాయం వెంకయ్య. నోముల రామారావుగారు, కరకాపవన్, ముత్యాల రాంబాబు, పెరమయ్య, సత్తిబాబు, రత్తయ్య, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

### తిరుమల ఆలయ పవిత్రత కాపాడాలని కోరుతూ బిజెపి

## ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ





**రావులపాలెం, విశ్వంవాయిస్ :** స్థానిక రావులపాలెం గ్రామంలో రాష్ట్ర బిజెపి నాయకులు గుంటూరు జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడాలని కోరుతూ నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుడి వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు హిందూ సంఘాల నాయకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని నిరసన ర్యాలీ ప్రారంభించి స్థానిక రైతు బజార్ మార్గం వైపు నుండి అమలాపురం రోడ్డు స్థానిక బస్టాండ్ హైవే నుండి స్థానిక శివాలయం మార్గము గుండా శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద ర్యాలీని ముగించారు. ఈ సందర్భంగా తమరంపూడి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తిరుమలలో ఆలయ ప్రసాదాలలో కల్తీ కి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని ఆలయాలలో అన్యమతస్తులను నాస్తికులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు ఆలయాల బాధ్యత హిందూ ధర్మచారులకు అప్పజెప్పాలని డిమాండ్ చేశారు సనాతన ధర్మ రక్షణకు ప్రతిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చిన్నం చంద్రారెడ్డి, రావులపాలెం మండల బిజెపి అధ్యక్షులు కెవి కృష్ణారెడ్డి, ఆత్రేయపురం మండల బిజెపి అధ్యక్షులు ఎన్ సుబ్బరాజు, ఆలమూరు మండల బిజెపి అధ్యక్షులు ఎన్ స్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ, జి వెంకటేశ్వరరావు, యువమోర్చా నాయకులు కే చిన్నారి తదితరులు ముడువందల మంది మంది ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

## పిడిఎస్యు 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ

**50 వసంతాల పోస్టర్స్ ఆవిష్కరణ చేసిన మాజీ పీడిఎస్యు నాయకులు, రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు**



**విశ్వంవాయిస్ న్యూస్ రామచంద్రపురం :** విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో రామచంద్రపురం స్థానిక గవర్నమెంట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పిడిఎస్యు 50 వసంతాల సభలు పోస్టర్స్ ఆవిష్కరణ నిర్వహించారు.పిడిఎస్యు మాజీ నాయకులు ప్రస్తుత రామచంద్రపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు ఆవిష్కరించారు.పిడి ఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధూ,అరుణోదయ సాంస్కృతక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమశంకరం తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1974 అక్టోబర్ లో ఏర్పడిన పిడిఎస్యు 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా దేశ వ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమం కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో సభలు సమావేశాలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపు ఇచ్చారు.శాస్త్రీయ విద్య లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని లేని పోరాటాలను పిడిఎస్యు నిర్వహించింది.ఉద్యమానికి పునాది రాయిగా ఉస్మానియా అరుణ తార అణు బౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,వరహాలు,రంగవల్లి,నీలం రామచంద్రా రెడ్డి వంటి నేతలను రాజ్యం,మతోన్మాద శక్తులు కలిసి హత్య చేసాయి. ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించినా విద్యార్దులు మరింత ఉత్తేజంతో పనిచేసారు.ఆనాటి శ్రీకాకుళ, గోదావరి లోయ,నక్సల్ బరి ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల ప్రేరణతో దోపిడీ,పీడన లేని సమాజం కోసం విముక్తి పోరాటాల్లో ప్రగతిశీల విద్యార్థులు ఉద్యమాల వైపు అడుగులు వేసారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానం లేని చిలక జ్యోతిష్యం,వాస్తు శాస్త్రాలను సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిఓఎల్ జిల్లా నాయకులు అంబటి కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, పిడిఎస్యు నాయకులు కరిపోతుల నవీన్ కుమార్,టీ తరుణ్ నరేంద్ర, మధు, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

### నేత్ర ఆసుపత్రి ఆధ్వర్యంలో

## ఉచిత కంటి వైద్య శిబిరం



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్**

రామచంద్రపురం మండలం రూరల్ యనమదల గ్రామంలో రామచంద్రపురం స్థానిక నేత్ర ప్రాథమిక కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో పది మందికి శస్త్రచికిత్సలు అవసరం అని గుర్తించారు.మరొక 30 మందికి కళ్ళజోడు అవసరం అని తెలియజేసారు.అలానే ఇతర కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది.ఈశిబిరంలో కంటి వైద్యులు సిహెచ్,కుమార్,పి సాయిలక్ష్మి వైద్య సేవలు అందించారు.కార్యక్రమంలో మాజి ఎంపిటిసి సభ్యుడు విత్తనాల వెంకటరమణ, చింతపల్లి సత్తిబాబు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల రిజిస్ట్రేషన్, తనిఖీ

## వాహనా లకు జిపిఎస్ కోఆర్డినేట్స్ అమరిక, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం అక్టోబర్ 5: ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతు లకు ఇబ్బందికరంగా మారిన రైసు మిల్లుల ర్యాండమైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం రద్దు చేసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి తెలిపారు. శనివారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలానీ అమరావతి నుండి వివిధ జిల్లాల జాయింట్ కలెక్టర్లు జిల్లా పౌర సరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణకు సంబందించి ప్రభుత్వం అమలు చేయనున్న విధి విధానాలైన రైస్ మిల్లుల రిజిస్ట్రేషన్, తనిఖీ,వాహనా లకు జిపిఎస్ కోఆర్డినేట్స్ అమరిక, బ్యాంకు గ్యారంటీ లు సేకరణ, కొనుగోలు కేంద్రా లకు సిబ్బంది నియమాకం ఒకటి రెండు దశలలో శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తేమ పరికరాల సమర్థత పరీక్షల నిర్వహణ తేమశాతాన్ని బట్టి తరుగు ప్రక్రియలపై అవ గాహ న కల్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇకపై రైతులు సమీపంలోని తమకు నచ్చిన మిల్లులకే దాన్యాన్ని తరలిం చుకునే వెసులు బాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పిం చింద న్నారు. అందుకు అవసరమై న రవాణా వాహనాలు, గోనె సంచులను సమకూర్చడం తో పాటు ధాన్యం ఎగుమతి, దిగుమతులకు అయ్యే లేబర్ చార్జీలను కూడా చెల్లించాలని అధికారులను ఆదేశించారు.. కొనుగోలు ప్రక్రియలో అపోహ లకు తావులేకుండా రైతుల బయో మెట్రిక్ ఆధారంగా ధాన్యాన్ని సేకరించాలని, ఆ ధాన్యాన్ని మిల్లు



లకు రవాణా చేసే వాహనాలను జీపీఎస్ పరికరాల ద్వారా పర్యవేక్షణ తో పాటుగా లోడింగ్ అన్లోడిం గ్ లో కూడా జాప్యాలు నివా రణకై వీఆర్వో వీఆర్ఏ లను క్లస్టర్ వారిగా నియమించా లని ఆదేశించారు మిల్లుల వద్ద అన్లోడింగ్ ఆలస్యం కాకుండా తగినంత మంది హమాలీలను నియమించు కోవాలన్నారు ధాన్యం కొను గోళ్ల ప్రక్రియలో రైతులు ఇబ్బం దులు ఎదుర్కొనకుండా పటిష్టమైన కార్యాచరణ పర్యవేక్షణ కొరకు మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయిలలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు నవంబర్ మొదటివారంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారం భించడం జరుగుతుందని తెలిపారు. ఈ లోపుగా సన్న ద్ధత కార్యక్రమాలైన తేమ పరికరాల క్యాలిబ్రేషన్ పరీక్ష లు, అన్నిచోట్ల వేయింగ్ బ్రిడ్జి లు తనిఖీ చేయించాలన్నారు ఈ వారంలో రైతు సేవాకేం ద్రాల సిబ్బందికి మొదటి దశ శిక్షణ తరగతులను నిర్వ హించాలని సూచించారు. ఈ నెలాఖరు లోపుగా రైస్ మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారంటీల ను సేకరించాలని ఆమె ఆదే శించారు. ఈనెల 15వ తేదీ తదుపరి రెండవ దశ శిక్షణ తరగతులను నిర్వహించా లన్నారు.

ఈ లోపుగా ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన డమ్మీ పోర్టల్ పై టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ అసి స్టెంట్ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. తాసిల్దార్లు మండల వ్యవసాయ అధికా రులు సమన్వయంతో గత ఐదు సీజన్లలో మంచి పనితీ రు కనబరిచిన సమర్థత కలిగిన సిబ్బందిని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నియ మించాలని ఆమె స్పష్టం చేశారు ఫార్మర్ రైతు మిల్లర్ల కమిటీలను కొనుగోలు అం శాలు పర్యవేక్షణ కొరకు నియమించాలని ఆమె సూచించారు. తేమ శాతం 17 గా నమోదు అయితే క్విం టాల్ ధాన్యానికి తరుగు ఉండదని, తేమ శాతం 18 గా ఉంటే ఒక కేజీ తరుగు, 19 శాతం అయితే 2 కేజీల తరుగు, 20 శాతం ఉంటే మూడు కేజీల తరుగు, 21 శాతం ఉంటే నాలుగు కేజీల తరుగు, 22 శాతం లేదా ఆ పైబడి ఉన్న ధాన్యానికి క్వింటాలుకు ఐదు కేజీలు తరుగుగా నిర్దేశించారన్నారు. చౌకధరల దుకాణాలకు సంబంధించి మొబైల్ డిస్పె న్సరీ యూనిట్లు పనితీరుపై తనిఖీ చేయాలని ఆమె డీఎస్ఓ ఉదయ భాస్కర్ ను ఆదేశించారు ఈ కార్యక్ర మంలో పౌరసరఫరాల శాఖ సహాయ మేనేజర్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొ న్నారు

### ఈనెల 15 తేదీ నుండి పూర్తి స్థాయిలో

## ఇసుక రాంపుల నుంచి తవ్వకాలు

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

కొత్తపేట రావులపాలెం అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 15 తేదీ నుండి పూర్తి స్థాయిలో ఇసుక రాంపుల నుంచి తవ్వకాలు నిర్వహించాలన్న సూచ నల మేరకు ఇసుక ర్యాంపులను పరిశీలిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు శనివారం ఆలమూరు మండల పరిధిలోని ఆలమూరు గ్రామ ఇసుక ర్యాంపును, రావులపా లెం మండల పరిధిలోని పొడగట్లపల్లి ఒకటి, రెండు, ఇసుక రాంపులను ఆయన అధికారులతో కలిసి స్వ యంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి ఇసుక తవ్వకాల నిర్వహించేందుకు ఇసుక (రీచ్లు) రాంపులలో ఇసుక తవ్వకాల నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు ఉన్నది లేనిది మరియు గోదావరి వరద నీరు తగ్గింది లేనిది పరిశీలించడం జరుగుతోంద ని ఇంకా ఇసుక రీచులలో గోదావరి వరద పూర్తిగా తగ్గలేదని నీరు తగ్గిన పిమ్మట ఇసుక రాంపులలో తవ్వకాలకు చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్త పేట రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీకర్, గనులు భూగర్భ శాఖ రియాలిటీ ఇన్స్పెక్టర్ టి సుజాత, రావుల పాలెం రెవిన్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ కు 2రోజుల శిక్షణా కార్యక్రమం

**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 7 , 8 తేదీలలో ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9 గం నుండి సాయంత్రం 6 గం వరకు మండలంలోని గ్రామ పంచాయతీల ఉప సర్పంచులు, ప్రతీ గ్రామం నుండి ఇద్దరు వార్డ్ సభ్యులకు పంచాయతీ పాలన, పారిశుధ్య నిర్వహణ ల పై పునః చరణ శిక్షణా కార్యక్రమం నిరహించ బడుతుందని ఈ



కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులు ను ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ ఆదేశించారు. గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్యం, విజిబుల్ వర్క్స్ మొదలు పెట్టడం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి వాటి పై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఈఓ ఆర్డీ యు నాగేంద్ర, ఏ ఓ బి లక్ష్మణ రావు ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, జ్యోతి, కనకమ్మ, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



### రాయవరం ఎంపీడీవోగా

## కీర్తి స్పందన



**రాయవరం విశ్వం వాయిస్ న్యూస్:** రాయవరం మండలం నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ కీర్తి స్పందన శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన కొవ్వూరి నరేంద్ర రెడ్డి కాకినాడ జిల్లా పెదపూడి మండలంకు బదిలీపై వెళ్లారు. రామచంద్రపురం ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వ హిస్తూ బదిలీపై రాయవరం బదిలీ అయిన ఎన్ కీర్తి స్పందన మండల కేంద్రమైన రాయవరం ఎంపీడీవో కార్యాల యంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కీర్తి స్పందన మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన కీర్తి స్పంద నను మం డల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఎంపీడీవోని కలిసి అభినందన తెలిపారు.

## అమలాపురం లో రోడ్ ప్రమాదం

### రెండు కాళ్ళ పై లారీ



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ దగ్గర్లో రహదారిపై రోడ్డు ప్రమాదం.. బైక్ పై వెళుతున్న వ్యక్తి కారు ను తప్పించుకోనే క్రమంలో రోడ్డుపై పడిపోయాడు. దురదృష్టవశాత్తు అదే సమ యంలో గ్యాస్ సిలిండర్ల లోడుతో వెళ్తున్న లారీ వెనుక చక్రాలు అతని కాళ్లు పై నుండి వెళ్లడంతో తీవ్ర గాయాల య్యాయి.. ఆ సమయంలో అటుగా వెళుతున్న అమలాపురం డి.ఎస్.పి టిఎస్కె ఆర్కె ప్రసాద్ తక్షణమే స్పందించి క్షత గాత్రు డును అమలాపురం ఏరియా హాస్పిటల్ అంబులెన్స్ లో తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కార్యకర్తల సమష్టి కృషి ఫలితమే

## రావులపాలెం మండలంలో పార్టీ మెజారిటీ

### రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు





**విశ్వం వాయిస్ రావులపాలెం :** స్థానిక రావులపాలెం గ్రామంలో కార్యకర్తల సమష్టి కృషి ఫలితంగానే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రావులపాలెం మండలంలో తెలు గుదేశం పార్టీ ఎన్నికలలో మెజారిటీ సాధించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం-వెదిరేశ్వరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామయ్య అధ్యక్షతన జరిగిన రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సత్యానం దరావు,కె వి సత్యనారాయణ రెడ్డి, ఆకుల రామకృష్ణ,చిలువూరి సతీష్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో జనసేన, భాజపా పార్టీలతో కలిసి చేసిన పోరాటం వల్లే ఏ ఎన్నికలలో రాని విధంగా మెజారిటీ వచ్చిందని చెప్పారు.

ఇందుకోసం కృషి చేసిన ప్రతి కార్య కర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మేడపాటి కాసురెడ్డి, మసభత్తుల ఆనం దరావు, కేతా శ్రీను,మైగపుల తేజ,సిద్దిరెడ్డి శ్రీను, గంట సుబ్బారావు, సవరపు శ్రీను, కొనాల అంబేద్కర్, నూకపెయి రమేష్, దునే పూడి దుర్గ,కోట వెంకటేశ్వరరావు, వెలగలా శ్రీని వాసరెడ్డి, కొప్పిశెట్టి ప్రసాద్, పడాల బుల్లి కొండారెడ్డి, నందం వీర వెంకట సత్యనారాయణ, రెహ్మతుల్లా, సర్పంచులు, ఎం పి టి సి లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుష్ డెంటల్ కేర్ వార్షికోత్సవం సందర్భంగా శుభవార్త

### అక్టోబర్13 నుండి ఉచిత డెంటల్ చెకప్

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

అమలాపురం పట్టణంలోని హైస్కూల్ రోడ్ లో ఆయుష్ డెంటల్ కేర్ యాజమాన్యం ప్రజలకు దసరా పండుగ సందర్భంగా శు భవార్త ఉచితంగా డెంటల్ కేర్ ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని డాక్టర్ సజన్ ఆనంద్ తెలిపారు. ఈనెల 13వ తేదీ నుండి 25వ తేదీ వరకు డెంటల్ కేర్ హాస్పిటల్ లో డాక్టర్ జి. సజన్ ఆనంద్ (ఎం.డి.ఎస్) పర్యవేక్షణలో ఓపి లేకుండా ఉచితంగా డెంటల్ చెకప్ చేస్తున్నట్లు డెంటల్ కేర్ మేనేజర్ కే. శ్యాం తెలిపారు. ఓపి, ఎక్స్ రే, ట్రీట్మెంట్ పై 30% డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అవసరమైన వారికి మందులు, మౌత్ వాష్ లు, పేస్టులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని ఏదైనా ట్రీట్మెంట్ చేయించుకున్న వారికి పళ్ళ క్లీనింగ్ ఉచితంగా చేపడుతుందని తెలిపారు. అదేవిధంగా తమ ఆయుష్ డెంటల్ కేర్ లో ఇంప్లాంట్స్ పై 35 శాతం రాయితీ కలదని తెలిపారు. ఆయుస్ కేర్ నందు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్, ఎక్సైజ్ శాఖ ఉద్యోగులకు ఇచ్చే ఆరోగ్య సహాయత, మాజీ ఆర్మీ, నావి, వాయు దళాల అధికారులకు ఈసిహెచ్ఎస్, విద్యుత్ శాఖ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. దీనిపై మరింత




సమాచారం కొరకు 9502913468, 9848907789 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## క్లాత్ షోరూం ఓపెనింగ్ కార్యక్రమంలో మెట్ల




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం పట్టణం, ముమ్మిడివరం గేట్ దగ్గర, బులియన్ మార్కెట్ ఆవరణలో తేజస్వి ఫ్యాషన్ క్లాత్ షోరూం నూతన వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై షాప్ యాజ మాన్యం నల్లా శివ అండ్ బ్రదర్స్ కి శుభాకాంక్షలు తెలియజేసిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు... ఈ కార్యక్రమం లో జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జనసేన నాయకులు కంచిపల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

### 3 వ రోజున

## శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో శ్రీ దేవి అమ్మవారు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



అమలాపురం లో శ్రీ దేవీ మార్కెట్ లో వేంచేసి ఉన్న శ్రీ దేవీ అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3వ రోజు శని వారం శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు భక్తుల అంద రూ అమ్మవారి అలం కారన్ని దర్శించుకుని మంత్ర ముద్గులయ్యారు, 3 వ రోజున గుడి ఆవరణలో జరిగే కార్యక్రమం లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు ఆశెట్టి నాగ మహేంద్ర రావు(నాగబాబు)ఆశెట్టి ఆదినారాయణ (ఆదిబాబు) ఆశెట్టి శ్రీనివాసరావు(శ్రీను)కొర్లపాటి గణేష్ దేవిపూజ్యుల దుర్గా ప్రసాద్(చినబాబు) కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి నాటక కలలు రెండు రత్నములు (1) గయోపాఖ్యానం ఈ నాటకంలో శ్రీ కృష్ణుడు గా ఎస్ సైదులు అర్జునుడు గా కురిటి సత్యం నాయుడు (2) బాలనాగమ్మ ఈ నాటకంలో ఫకీర్ గా గాజుల కృష్ణ మూర్తి నాయుడు సంగు గా పి మధుబాల (నంది అవార్డు గ్రహీత) ఈ నాటకాలలో భక్తులు ను ఆనందిం పజేయునున్నారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** భవిష్యత్తు తరాను తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం రమణ య్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్స హించడం, విద్యా పురోగతిని నడిపించడం ద్వారా భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం 16,437 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిం దని అడబాల తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వర రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### మొక్కల పెంపకంతో
## పర్యావరణ పరిరక్షణ



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** పర్యావర ణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క రూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ అధ్యక్షురాలు షర్మిల కోరారు. శనివారం స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఈందుగల ప్రసాద్ నాయుడు, కార్యదర్శి ఇంద్రగంటి నాగేశ్వరి, కోశాధికారి జి నాగమణి, అడబాల రత్న ప్రసాద్, ఓం నమశ్శివాయ, చింతపల్లి సుబ్బారావు, డాక్టర్ శిరీష, రవిశంకర్ పట్నాయక్, ఐరెడ్డి వెంకటరావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ఏఎస్‌డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు
## నిత్య అవసర సరుకులు పంపిణి



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
కూనవరం గిన్నెల బజార్లో వరదల కు ముంపుకి గురైన వరద బాధితులకు ఏఎస్‌డిఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణి సర్పంచ్ హేమంత్ కుమార్ చేతుల మీదుగా జరిగినది. ఈ కార్యక్రమం లో కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ కుమార్ గారు,వికలాంగుల కో ఆర్డినేటర్ రవి గారు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కంటే ఆధ్వర్యంలో ఘనంగా జననేత జక్కంపూడి జన్మదిన వేడుకలు

**- చివరి శ్వాస వరకు రాజాతోనే పయనం**



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలు జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ ఆధ్వర్యంలో తీన్మార్ డప్పులతో వైఎస్ఆర్సిపి నాయకులు కార్య కర్తలు అభిమానులు కోలాహలంతో ఘనంగా నిర్వ హించారు. శనివారం బూరుగుపూడి ప్రధాన రహదారిపై ఉన్న స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జక్కంపూడి రాజా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ అధ్యక్షులు అలీఫ్ మాట్లాడుతూ జననేత జక్కంపూడి కుటుంబానికి పదవులు ఉన్నా, లేకపోయినా ప్రజల కష్టాల్ని పదవులుగా స్వీకరించి పరిష్కారానికి అహర్నిశలు పరు గులు పెడతారన్నారు. అనంతరం కంటే వినయ్ తేజ మాటా డుతూ జక్కంపూడి కుటుంబం కరోనా సమయంలో ప్రా ణాలను ఫణంగా పెట్టి ఆసుపత్రికి తీసుకువెళ్లను దగ్గర నుండి చివరికి ప్రాణం విడిచిన వారిని సైతం తమ సొంత ఖర్చులతో స్మశా నానికి తీసుకువెళ్లడం వరకు చేసిన ఉచిత సేవలు ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నాయన్నారు.

కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు పిట్ట కృష్ణ, యడ్ల సురేష్, సిహెచ్ దుర్గా రావు, తోరాటి శ్రీను, బరుసు బద్రి, బొండాడ చందు, పెనుగుల ప్రకాష్, అంబటి రాజు, పండు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# "వన్యప్రాణి, అటవీ సంరక్షణ మనందరి బాధ్యత"

- ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపు
- ప్రత్తిపాడులో ప్రారంభమైన వన్యప్రాణి వారోత్సవాలు
- అవగాహనా ప్రతిభా పోటీల విజేతలకు బహుమతులు







**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వన్యప్రాణి, అటవీ సంరక్షణ ప్రజలు అందరి బాధ్యతని, జీవ వైవిధ్యం ఆవశ్యకత గురించి ప్రజలు అందరూ తెలుసు కోవాలని, ముఖ్యంగా విద్యార్థులు అందరూ అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పిలుపును ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా జయంతి అక్టోబర్ 2 నుండి 8 తేదీ వరకూ "సహజీవనం ద్వారా వన్యప్రాణుల సంరక్షణ" అనే థీమ్‌తో నిర్వహించే 70 వ "వన్యప్రాణి వారోత్సవాలు - 2024" లో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ఏలేశ్వరం అటవీశాఖ పరిధిలోని మండల కేంద్రమైన ప్రత్తిపాడు మినర్వా కాలేజీలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో "వన్యప్రాణుల సంరక్షణ - మనందరి బాధ్యత" పేరుతో విద్యార్థులు, ప్రజలు, ప్రత్యేకంగా జంతు ప్రేమికుల్లో వన్యప్రాణుల పట్ల అవగాహన పెంచేందుకు ప్రచార కార్యక్రమాన్ని శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించారు. ముఖ్య అతి థిగా హాజరైన ఎమ్మెల్యే వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. సభను ఉద్దేశించి ప్రసంగించారు. అంతరించి పోతున్న అటవీ మొక్కలు, చెట్లు, వన్యప్రాణులను సంరక్షిస్తూ, వాటిని భవిష్యత్తు తరాలకు భావి వన్యప్రాణి సంపదగా అందించేందుకు మన దేశం వ్యాప్తంగా 567 వన్యప్రాణుల అభయ అరణ్యాలను స్థాపించారని చెప్పారు. అంతే గాకుండా 1957 నుంచి వన వారోత్సావాలను నిర్వహిస్తూ, వీటిని ప్రస్తుతం వన్యప్రాణి వారోత్సవాలుగా పిలుస్తూ, ప్రజల్లో అవగాహనను ప్రభుత్వం కల్పిస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. అడవులను, వన్యప్రాణులను సంరక్షించు కోడం కోసం ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం, మీ విద్యార్థుల ద్వారా భవిష్యత్తు తరాలకు ఈ ఆవశ్యకత గురించి చెప్పించడం ఈ వారోత్సవాల ముఖ్యోద్దేశం అన్నారు. ఒకప్పుడు (నా చిన్నప్పుడు) ఉన్న చిన్న జంతువులు నేడు లేవని, వాటి పేర్లను చెప్పడమే తప్ప వాటిని నేటి తరానికి (నా పిల్లలకు) చూపించలేని పరిస్థితి ఏర్పడిందని ఓ కఠోర సత్యాన్ని సభ ముందు ఉంచారు. వన్యప్రాణుల సంరక్షణ, అటవీ మొక్కలు, చెట్లను కాపాడ్డం ఆవశ్యకత గురించి విద్యార్థులు కు టుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారికీ వివరిం చాలని, వన్య ప్రాణులను సంర క్షించడం, రక్షించడం సమిష్టి బాధ్య తని, మన ప్రత్తిపాడు నియో జకవర్గం ప్రజానీకం అంద రూ ఈ లక్ష్యానికి కృషి చేయాలని పిలుపును ఇస్తూ, ఆ ప్రాముఖ్యతను ఎమ్మెల్యే నొక్కిచెప్పారు. వన్యప్రాణి రక్షణ, సంరక్షణ, ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలను పునరంకితం చేయాలనే లక్ష్యానికి, మానవులు, ప్రకృతి మధ్య సహజీవనం, పరిరక్షణ ప్రయత్నాలకు మూల స్తంభంగా వన్యప్రాణి వారోత్సవాలు - 2024 ఒక అర్థవంతమైన సందర్భం, వేదికని ఏలేశ్వరం అటవీశాఖ రేంజర్ దుర్గా రాంప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు, విద్యార్థులు, గ్రామ సంస్థలు, పౌర సమాజ సంస్థలు వన్యప్రాణి రక్షణ, సంరక్షిస్తూ, ఆ ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని రేంజర్ దుర్గా రాంప్రసాద్ పిలుపును ఇచ్చారు. అనంతరం "వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత" అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన ప్రతిభా పాటవ పోటీలో గెలుపొందిన విద్యార్థి విజేతలకు అటవీశాఖ తరపున బహుమతులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ బహుకరించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జాన్సన్, శంఖవరం అటవీ శాఖ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు, మినర్వా విద్యా సంస్థల యజమాని రాజు, ఎన్డీయే కూటమి శ్రేణులు, అటవీ శాఖ అధి కారులు, సిబ్బంది, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారి అనుగ్రహం అందరూ పొందాలి : పరిపూర్ణానంద స్వామి




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** అమ్మవారి అనుగ్రహం అందరూ పొందాలని శ్రీపీఠం పరిపూర్ణానంద స్వామి అన్నారు. శ్రీపీఠంలో మూడో రోజు ఘనంగా 'మహాశక్తి యాగం' కార్యక్రమం జరిగింది. శనివారం నరదృష్టి పరిహారం కోసం లక్ష నిమ్మకాయల పూజ ఘనంగా జరిగింది. అలాగే 'దేవీ సూక్త రాజమాతంగి దేవి హెూమంలు వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. మూడో రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ రాజమాతంగి దేవిగా అలంకరించారు. మూడో రోజు కూడా మహిళలు కుంకుమ పూజలో దాదాపు 30 వేల మందికి పైనే పాల్గొన్నారు. శ్రీ వరసిద్ధి వినాయక గణపతి ప్రార్థనతో భక్తి సంగీత కార్యక్రమాన్ని మొదటి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ఉంటేనే అన్ని సాధ్యమవుతాయన్నారు. ఏ పని ముందుకు సాగాలన్నా తప్పనిసరిగా అమ్మవారి అనుగ్రహం ఉండాలి అని అన్నారు. అమ్మ అంటే అన్ని వైపులా ఆవరించి ఉన్నట్లు అని తెలిపారు. మనము అమ్మవారి దగ్గర కూర్చుని ఆరాధన చేసేటప్పుడు అమ్మవారిని మనం మన ఎదురుగుండా ఉండేటువంటి ఒక రూపానికి మాత్రమే పరిమితం చేయకుండా అమ్మ అనేది అన్ని వైపులా ఆవరించి ఉందనేటువంటి జ్ఞానాన్ని మిస్ అవ్వకూడదు. అంతటా ఆవిడ ఉంది. అమ్మ అంటే... ఇప్పుడు మనల్ని కన్న తల్లి ఆ గదికి పరిమితమై ఉండొచ్చు. ఒక ఇంటికి పరిమితమై ఉండొచ్చు. ఒక ఇంటి పేరుకి పరిమితమై ఉండొచ్చు కానీ ఈ అఖిలాండ కోటి బ్రహ్మ నాయకి అయినటువంటి జగన్మాత కేవలం ఒక గదికి పరిమితమైంది కాదు. దైవము గదిలో ఉండడం మన భక్తికి నిదర్శనం అయితే అదే దైవం మన మదిలో నిలకడగా పొందితే అది ధ్యానానికి నిదర్శనం. గదిలో దైవాన్ని నిలిపితే భక్తి... కానీ మన మదిలో నిలుపగలిగితే అది ధ్యానం అవుతుంది. కాబట్టి రాజమాతంగి అమ్మవారిని అందరూ దర్శించుకోవాలని స్వామి వారు కోరారు. మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా, చెప్పులు కూడా లేకుండా భక్తిశ్రద్ధలతో సుదూర ప్రాంతాల నుంచి నడిచి వస్తూ ఈ మహా కార్యక్రమంలో పాల్గొంటుండడం విశేషమన్నారు. నిత్యం మనం చేతులతో ఏదో ఒక పని చేస్తూ ఉండాలి, మైదానం ఉంటే నడవాలి, గడ్డి మొలిచిన ప్రాంతంలో నడవాలి, అది మీ కాళ్లకు శక్తిని ఇస్తుంది. భక్తులందరూ ఆరోగ్యంగా ఉంటేనే తాను ఆనం దంగా ఉంటానని స్వామి తెలిపారు. కుటుంబం, పిల్లలు బాగుం డాలని, ఆరోగ్యంగా ఉండాలని లోపల నా తపన అని అన్నారు. మందుల మీద ఆధారపడకుండా ముందు జాగ్రత్తగా మనం చేయాల్సిన పనులు చేసుకుంటే వాటి అవసరమే రాదు అని ఉద్బోధించారు. అయోధ్యా నుంచి తీసుకువచ్చిన శ్రీరాముని బాణం, విల్లును ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి వారు భక్తుల ముందు ప్రదర్శించారు. తొలుత అనంతలక్ష్మి అమ్మగారు దివ్య సందేశాన్ని ఇచ్చారు. దుర్గా అవతారం గురించి పలు విశే షాలను చక్కగా వివరించారు. దుర్గారావు బృందంచే సౌంద ర్యాలహరి పారాయణం నిర్వహించారు. ఒకదాని మించి ఒకటి అద్భుతమైన విశేష కార్యక్రమాలను శ్రీపీఠంలో ఏర్పాటు చేశారు. ఇక్కడికి తరలివచ్చిన భక్తులు ప్రశాంతంగా కూర్చుని అన్ని కార్యక్ర మాలను భక్తిశ్రద్ధలతో తిలకిస్తున్నారు.
అన్న ప్రసాద ఏర్పాటు ఘనంగా జరగగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులంతా మధ్యాహ్నం ఎంతో క్రమశిక్షణతో ప్రసాదాన్ని స్వీకరించి, క్షేమంగా ఇళ్లకు తిరిగి వెళ్లారు.

## కళలు మన జీవనాడులు

**- నాటకాలకు ఊతమిస్తే.. కళాకారులను ప్రోత్సహించినట్టే**

**- డాక్టర్ గూడూరిశ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కళలు మన జీవనాడులని నాటకాలకు ఊతం ఇస్తే కళాకారులను ప్రోత్స హించినట్టేనని ప్రఖ్యాత వైద్యులు, వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్టేజ్ ఆర్టిస్టులను ప్రోత్సహించే నేపథ్యంలో స్థానిక జె ఎన్ రోడ్ లో దసరా ఉత్సవ పందిరిలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చింతామణి సందేశాత్మక నాటకాన్ని శుక్రవారం రాత్రి ప్రదర్శించారు.నాటక ప్రదర్శన అనంతరం డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పారితోషికాన్ని కళాకారులకు అందించి చింతామణి నాటకంలో ప్రధాన పాత్రధారులను, హార్మోనిస్టు, డోలక్ వాయిద్య కళాకారులను సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జీవకళలను ప్రోత్సహించాలని, కాలానికి అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకుని భావితరాలకు ఇటువంటి కళలను అందించాలన్నా రు.చింతామణి నాటకాన్ని నిడివి తగ్గించి కేవలం రెండున్నర గంటల వ్యవధిలోనే ప్రదర్శించే విధంగా క్లుప్తీకరించి సందే శాత్మకంగా ఈ నాటకాన్ని జనాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ నాటకం ఔన్నత్యం, ప్రాశస్త్యం నాటక ప్రదర్శనకు ముందుగానే తెలియజేస్తే బాగుంటుందని సూచించారు. ఈ సందర్భంగా చింతామణి నాటకంలో బిల్వ మంగళ పాత్రధారి డీఎస్పీ రావు స్పందిస్తూ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సూచన హేతుబద్ధమని నిడివి తగ్గించి కాలానుగుణంగా మార్పులు చేర్పులు సుమారు రెండున్నర గంటల నిడివి కలిగిన నాటకంగా చింతామణి నాట కాన్ని సందేశాత్మక నాటకంగా రూపొందించి రానున్న ఏడాదికల్లా ప్రదర్శిస్తామని చెప్పారు. చింతామణి పాత్రధారిగా ప్రభావతి, శ్రీహరి పాత్రధారిగా సత్య ప్రసాద్, బిల్వమంగళగా డిఎస్పి రావు, శ్రీహరి పాత్రధారిగా ఎస్ రాంబాబు, సుబ్బిశెట్టిగా టి.సుబ్బారావు, చిత్రగా కుమారి నటించి విశేషంగా కట్టుకున్నారు. ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు బిల్వ మంగళగా విశేష ప్రతిభను కనబరిచిన డీఎస్పీ రావును డాక్టర్ గూడూరి ఆధ్వర్యంలో సత్కరించి గౌరవించారు. అదేవిధంగా హార్మోనిస్ట్ కొమ్మూరి నాగేశ్వరరావును డోలక్ కళాకారులు రామ కృష్ణను గూడూరి ప్రసాద్, గూడూరి జవహర్ సత్క రించారు. మాజీ శాసనసభ్యులు రౌతు సూర్య ప్రకాశరావు, విశ్రాంత అడి షనల్ ఎస్పీ గోపాలకృష్ణ, సీనియర్ జర్నలిస్టు కృష్ణ కుమార్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, సీనియర్ న్యాయవాది ఎస్‌విఎస్ శ్యామల,దసరా ఉత్సవ కమిటీ పెద్దలు,విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ కోదండ రామయ్య తదితరులు హాజరై తదితరులు నాటకాన్ని తిలకించారు.

### అవకాశం ఉంటే పిల్లలే రచయితలు కాగలరని నిరూపించిన
## " కోయబాల సాహిత్య కార్యశాల "





**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
పిల్లలే కవులు గానూ, కథకులు గానూ రచయితలు గానూ, మారి తమ కోసం తాము కవితలు, కథలు, పాటలు రాసుకునే అరుదైన సంఘటన తో మొదటి రోజు బాల సాహిత్య కార్యక్రమం ప్రారంభమైంది.కోయత్తోర్ బాట మరియు సమతా సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల కోయ బాష బాల సాహిత్య కార్య శాల నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యింది. 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల చిన్న పిల్లలు తాము రాసిన కవితలు, పాటలు, కథలు రాసి వినిపించిన తీరు అందరిని ఆకట్టుకుంది."పిల్లల కు సరియైన అవకాశం, ప్రోత్సాహం ఇస్తే పెద్దల తో సమానం గల కవితలు, కథలు ఎన్నెన్నో రాస్తా రని " కార్యశాల సమన్వయకర్తలు %+%. యాదయ్య , కె. పాండు, డి.భీమమ్మ, జె.మల్లయ్య అన్నారు. పిల్లలను 5 గ్రూప్ లుగా విభజించి వాటికి బంతి, మల్ పిట్ట, ఎడజు దువ్వ ,గులాబీ అని పేర్లు పెట్టి, అందరికీ చిన్న చిన్న కథల,పాటల పుస్తకాలు ఇచ్చి, వీటి మాదిరి మీరు కూడా కవితలు, కథలు రాసి, చదివి వినిపించాలని చెప్పి రాయించి " కార్య శాల నిర్వహించిన తీరు వివరించారు. ఇందులో తొలి కోయ బాల సాహిత్య రచయిత్రి భీమమ్మ తాను రాసిన కొన్ని పిల్లల పాటలు చదివి వినిపిం చి, పిల్లల లను ప్రోత్సాహం నింపింది. కోయ బాష కార్య కార్యకర్తలు తెల్లం కృష్ణ, మోసం సత్యనారాయణలు తమ నాట్య గీతాలలో పిల్లలను పాల్గొనేలా చేసిన తీరు పిల్లలలో కొత్త ఉత్సాహం నింపింది. ఎంతో దూరం నుండి కొయతురు బాట పూర్వ విద్యార్థులు విచ్చేసి ఈ కార్యశాల లో పాల్గొనడం ప్రశంస నీయమని కార్యశాల నిర్వాహకులు తెలియ జేశారు. ఈ కార్యశాల లో రామన్న పాలెం పిల్లలూ, కుంజ వారి గూడెం పిల్లలూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కోయత్తోర్ బాట పూర్వ ఉపాధ్యాయులూ, బాల సాహిత్య అభిమానులూ, మొదటితరం రచయిత శ్రీ పూనెం బాబూ రావు గారూ ముఖ్య అతిథి గా పాల్గొని కీలక ప్రసంగం చేసారు.

### కోరుకొండ తాసిల్దార్ కార్యాలయాన్ని
## ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్


**విధులకు గైర్హాజరైన వారిపై ఆగ్రహం. కలెక్టరేట్ కు వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశాలు**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆకస్మికంగా సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టిని పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం సమయంలో కలెక్టర్ ప్రశాంతి తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించగా కొంతమంది ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, కార్యాలయంలో లేకపోవడం ఆమె గమనించారు. ఉద్యోగుల కదలిక రిజిస్టర్ పరిశీలించగా ఆమెకు పరిస్థితి అవగతమై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యాలయంలో సమయపాలన పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వారందరినీ వ్యక్తిగతంగా కలెక్టర్ కార్యాలయం కొచ్చి వివరణ ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ రజినీకి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు తమ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో లేకున్నా, విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని, ఆమె తీవ్రంగా హెచ్చరించారు. తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రిజిస్టర్ ఆమె వెంట తీసుకువెళ్లారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, డి ఫణి భూషణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రంగంపేటలో సీడీపీఓ కార్యాలయాన్ని ప్రారంభించిన
## అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

**రంగంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :**
రంగంపేట మండలం రంగంపేటలో సీడీపీఓ కార్యాలయాన్ని ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల NDA నాయకులు, రంగంపేట గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన ఎంపిడిఓగా ఎమ్ భారతి బాధ్యతలు స్వీకరణ



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో నూతన ఎంపిడిఓగా మద్దిపట్ల భారతి శనివారం బదిలీలలో భాగంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో కోనసీమ జిల్లా పి గన్నవరం మండలం ఎంపీడీవో కార్యాలయం నందు విధులు నిర్వహించడం జరిగిందని అక్కడ నుండి సీతానగరం మండలానికి రావడం జరిగిందని భారతి అన్నారు. శుక్రవారం వరకు విధులు నిర్వహించిన ఎంపీడీవో కె రమేష్ కడియం మండలం బదిలీ అయినట్లుగా తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల అభి వృద్ధికి కృషి చేస్తానని భారతి అన్నారు. నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన ఆమెకు ఎంపీడీవో కార్యా లయ సిబ్బంది, పలువురు మండల పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్యకర్తలకు అండదండగా 'జక్కంపూడి'

- అభిమానుల ఆధ్వర్యంలో రాజా పుట్టిన రోజు వేడుకలు
- కొమ్ముల సూర్య ఆధ్వర్యంలో సంహిత కన్వెన్షన్ హాల్ లో రక్తదాన శిబిరం...
- 120 మంది స్వచ్ఛందంగా రక్తదానం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా జక్కంపూడి కుటుంబం అండ దండగా నిలుస్తుందని,అందుకే జక్కంపూడి కుటుంబం అంటే కార్యకర్తలు అంత అభిమానం చూపిస్తారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడపా అనిల్‌కుమార్ పేర్కొన్నారు. రాజానగరం మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలు శనివారం స్థానిక ప్రకాశంనగర్‌లోని వారి గృహం వద్ద అడపా అనిల్, కోడి కోట,రూరల్ నాయకులు నాళం రోషయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర గృహ నిర్మాణాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి పాల్గొని పుట్టినరోజు కేక్ కట్‌చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా జక్కంపూడి రాజా జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అడపా అనిల్‌కుమార్ మాట్లాడుతూ జక్కంపూడి కుటుంబం అంటే కార్యకర్తలకు ఒక ధైర్యం అన్నారు. వైఎస్సార్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా జక్కంపూడి రాజా నాయకత్వంలో పార్టీ పూర్వవైభవానికి కృషి చేస్తామన్నారు. కార్యకర్తలకు అండగా నిలబడే జక్కంపూడి కుటుంబాన్ని కార్యకర్తలు నమ్ముకుని పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌లు గుత్తుల మురళీధర్,మానె దొరబాబు,బొంత శ్రీహరి, ఇసుకపల్లి శ్రీనివాస్,కాపు సంఘం నాయకులు వక్కపాటి మురళి, పురంశెట్టి ప్రసాద్ నాయుడు,పార్టీ నాయకులు పెంకే సురేష్ కుమార్,తగరం సోము,సత్తి సందీప్,అడపా రాజు,మాసా రామ్‌జోగ్, నల్లా రాజేష్,చవ్వాకుల సుబ్రహ్మణ్యం,ముప్పన శ్రీను, మేడబోయిన సునీల్,బూడిద శరత్, ఎండి ఆరిఫ్,వైకెఎల్ నరసింహారావు, కెఎల్ఎన్ రెడ్డి,కుక్క తాతబ్బాయి, నారపురెడ్డి సన్ని, కురుమిల్లి స్వరూప్,గౌస్ మొహిద్దీన్, ఆరిపుల్లా ఖాన్,తుర్ల శ్రీను,సాయి, ప్రసాద్, ఉప్పాడవెంకన్న, కళ్యాణ్,పవన్,సూర్యచంద్రరావు, గంధం సాయి తదితరులు పాల్గొన్నారు.

## రఘుదేవపురం ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సీజనల్గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి ఎన్. రాజు తెలియజేశారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఎన్.రాజు, ఎం.ఎల్ హెచ్పి స్పందన, ఏఎన్ఎం రమణ, ఆశాలు రవళి,సావిత్రి పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కార్యాలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా సి హెచ్ శివగోపాల్ నూతన బాధ్యతలు చేపట్టారు. గోకవరం మండలం ఎంపీడీవో కార్యాలయం నుండి బదిలీ అయినట్టుగా ఆయన తెలిపారు. గతంలో విధులు నిర్వహించిన శ్రీనివాస్ దేవీపట్నం మండలం ఎంపీడీవో కార్యాలయానికి బదిలీ అయినట్లుగా తెలిపారు. అలాగే జూనియర్ అసిస్టెంట్ గా అళఘరి సుమతి నూతన బాధ్యతలు చేపట్టారు. జక్కంపూడి మండలం రాజపూడి హై స్కూల్ నందు జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి సీతానగరం మండలం ఎంపీడీవో కార్యాలయానికి రావడం జరిగిందని ఆమె అన్నారు. అధికారుల ఆదేశాల మేరకు మండల ప్రజలకు సేవలు అందిస్తామని సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు తెలిపారు.

## అగ్నికి ఆహుతిలో ఆస్తి నష్టపోయిన కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణి



**కడియం,విశ్వం వాయిస్ న్యూస్:** కడియం గ్రామంలో పోలీస్ స్టేషన్ సమీపంలో ఇటీవల రెండు గృహాలు అగ్నికి ఆహుతి అయ్యి ప్రాణనష్టం ఏమీ జరగకపోయినా ఆస్తి నష్టం మాత్రం జరిగింది. ఆ కుటుంబాలను జనసేన కడియం గ్రామ కమిటీ అధ్యక్షులు చిరుకూరి నాగేశ్వరరావు పరామర్శించారు. నష్టపోయిన కుటుంబాలకు ధైర్యం చెప్పి తమ వంతు సహాయంగా జనసైనికులైన సభ్యుల సహకారంతో నిత్యవసర వస్తువులు, కాయగూరలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు దామిశెట్టి నాగరాజు,ఉండమట్ల ప్రభాకర్ , నరమామిడి సాయిరాం, దంగేటి ప్రసాద్ ,చల్లా పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.

## సంహిత కన్వెన్షన్ హాలు నందు మెగా రక్తదాన శిబిరం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా జన్మదినం పురస్కరించుకుని రాజమహేంద్రవరం తాడితోట కన్వెన్షన్ హాలు నందు కొమ్ముల సూర్య ఆధ్వర్యంలో జక్కంపూడి యూత్ సర్కిల్ సభ్యులు సుమారు 120 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం కొమ్ముల సాయి చేతుల మీదగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.



## కాలుష్య రహిత సంచులు ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బీజేపీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు మరియు రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురేందేశ్వరిచే బీజేపీ తూర్పుగోదావరి జిల్లా ఎస్.సి మోర్చా అద్వర్యంలో జిల్లాలోని మండలాలలో మోర్చా మండల అధ్యక్షులతో పంపిణీ చేయుటకు సిద్ధం చేసిన కాలుష్య రహిత బ్యాగులను(సంచులను) ఆవిష్కరణ చేయటం జరిగింది.

ప్రతీ ఒక్కరూ వారి వ్యక్తిగత జీవితంలో ప్లాస్టిక్ వాడకాలను తగించాలని, జూట్ లేదా క్లాత్ బ్యాగులను మాత్రమే ఉపయోగించాలని పురేందేశ్వరి అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు, జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రటరీలు పల్లి దర్మేశ్ ప్రసాద్ కుమార్, బొంతు నిరంజన్ బాబు, జిల్లా ఉపాద్యక్షుడు మల్లిపూడి రవి కుమార్, ఓ.వి.రాజు, ఎస్ వెంకట్ డీ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా జీతాలు లేక అవస్థలు

- పండగ వచ్చిన జీతాలు ఇవ్వరా ?
- ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ కార్మికులు ఆవేదన పట్టదా..?
- ఏఐటీయూసీ నేత తాటిపాక మధు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దసరా పండగ వచ్చిన ఇంటికి ఆనందం లేని పరిస్థితి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ కార్మికులకు నెలకొని ఉందని కనీసం ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని ఏఐ టీయూసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. నేడు రాజమండ్రి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కాలేజ్ సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్మికులు సమావేశం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తాట పాక మధు మాట్లాడుతూ గత నెల రోజులు ముందు పెండింగ్ లేకుండా జీతాలు ఇవ్వాలని సమ్మె చేశామని ఆనాడు సూపరెంటెంట్ గారు సమ్మె విరమించమని జీతాలు ఇస్తామని చెప్పారని కానీ ఒక నెల మాత్రమే జీతం వేశారని మిగతా ఇప్పటికి పెండింగ్లో ఉన్నాయని ఆయన తెలిపారు స్కూల్ ఫీజులు ఇంటి అద్దె, కట్టాలంటే జీతం లేకపోతే ఎలా జీవించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అసలే చాలీ చాలని జీతాలతో కార్మికులు పనిచేస్తున్నారని మరలా ఈ జీతాలు కూడా సక్రమంగా ఇవ్వకపోతే దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకుని వెంటనే జీతాలను విడుదల చేయాలని మధు డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయ కులు మహేష్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు కుమార్, మోహన్, రమ్య, దివ్య, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ చే వృద్ధులకు పింఛన్లు, చీరలు పంపిణీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాల ఆవరణలోని ఆనందా గార్డెన్స్ లో శనివారం వృద్ధులకు పించన్లు, చీరలు, పంచెలు పంపిణీ కార్య క్రమం అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతి థులుగా హాజరైన రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి మార్తి నాగేశ్వరరావు ర్యాలి ఉమా మహేశ్వరరావు (రియల్ ఎస్టేట్ బిజినెస్),రొక్కం అప్పారావు (పేపరుమిల్లు రిటైర్డ్ ఉద్యోగి) లను క్లబ్ కోఆర్డినేటర్ గీసాల బాబుజీ వేదిక మీదకు ఆహ్వానించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్లబ్ ఈ 14 సంవత్సరాలుగా వృద్ధులకు, విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. పేద విద్యార్థులకు రూ.15 వేలు ఇస్తానని మార్తి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా 80 మంది వృద్ధులకు పింఛన్లు ఒక్కొక్కరికి రూ.500 వంతున రూ.40,000 పంపిణీ చేశారు. వృద్ధులకు ఏడిద శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు చీరలు, పంచెలు అం దించారు. రొక్కం అప్పారావు దంపతులు వృద్ధులకు టిఫిన్లు అందించారు.

ముఖ్య అతి థులను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బేరి రత్నాంబ, పొట్లూరి రామబ్రహ్మం, శీలం రామకృష్ణ, ఉప్పులూరి కాశీ విశ్వనాథం, ఆదిరెడ్డి రామకృష్ణ, బొల్లా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం క్లబ్ వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వరసిద్ధి వినాయక ఆలయం వి ఎల్ పురంలో మహా అన్నసమారాధన

- మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, వాసిరెడ్డి బాబి, కమిటి సభ్యులు ప్రారంభం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక వి.ఎల్ పురంలో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం వద్ద 47వ సంవత్సరం గణపతి నవరాత్రి మహోత్సవాలను ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సంద ర్భంగా శనివారం జరిగిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ప్రారంభించి భక్తులకు ఆహార పదార్థాలు వడ్డించారు. వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రతీ ఏటా గణపతి నవరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా అదేవిధంగా భారీ గణనాధుడ్ని ప్రతిష్టించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రతీరోజు ఉద యం, సాయంత్రం కుంకుమ పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరిగాయి. ఉత్సవాల ముగింపు సంద ర్భంగా సుమారు 15 వేల నుంచి 20 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ తరపున వాసిరెడ్డి బాబీ, ఆలయ కమిటీ తరపున చొప్పెర్ల వీరభద్రరావు మాట్లా డుతూ నగరంలో ప్రతీ ఏడాది తామే ఉత్సవాలను ఘనంగా నిర్వ హి స్తా మన్నారు. ఈ ఏడాది కూడా భారీ విగ్రహాన్ని పండుగ వాతావరణంలో నిమజ్జనం చేసామన్నారు. ఈ ఉత్సవాల నిర్వ హణకు, అన్నదాన కార్యక్రమానికి సహక రిస్తున్న స్థానిక పెద్దలు, వ్యాపారులు, పుర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవానీలు, స్వాము లకు ప్రత్యేకంగా ప్రసాద వితరణ గావించారు. మహిళలకు సిట్టింగ్ విధానంలో, పురుషులకు బఫే విధానంలో భోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రంగాపు రామ కృష్ణ, సెక్రటరీ పంచికట్ల శివప్రసాద్, ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే వారిపై చర్యలు

- ప్రధాన న్యాయమూర్తి బాలల హక్కుల పరిరక్షణపై సమావేశం






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో న్యాయ స్థాన ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ చైర్మన్ గంధం సునీత బాలల హక్కుల పరిరక్షణ, కనిపిం చకుండా పోయిన బాలల కోసం వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల వారితో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. పిల్లలు విద్యా భ్యాసానికి దూరం కాకూడదని, వివిధ కారణాల చేత ప్రాథమిక విద్యకు దూరమవుతున్న పిల్లలను గుర్తించి వారిని బడికి పంపించే దిశగా చర్యలు ముమ్మరం చే యాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. ఈ మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ శాఖల సమన్వయ కృషితో పిల్లలను కాపాడి వారికి అవసరమైన సహాయం అందించాలని పేర్కొన్నారు. పిల్లల హక్కులకు భంగం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ విషయమై ఎప్పటికప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్. కె. ప్రకాష్ బాబ , మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పి.డి. కె. విజయ కుమారి, ప్యానల్ లాయర్లు, న్యాయవాది, ట్రైన్డ్ మీడియేటర్ పి. శ్రీనివాస రావు, జి.ఎస్.కె.ఎమ్. లా కాలేజ్ ప్రిన్సిపల్ మధుసూదన రావు, ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహం సూపరింటెండెంట్ భాస్కర్, జువెనిలే జస్టిస్ బోర్డు అధికార్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సూర్య ప్రభావతీ , పోలీసు అధికార్లు, రెవెన్యూ అధికార్లు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికార్లు, తదితర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, జి.ఎస్.కె.ఎమ్. లా కాలేజ్ విద్యార్థులు, తదిత రులు పాల్గొన్నారు. అనంతరం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత జిల్లా కోర్ట్ ఆవరణలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత గురించి ప్లీడర్ గుమస్తాలు కు వివరించారు, యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా, రాజ మహేంద్రవరం వారి సహకారం తో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపే పై ప్లీడర్ గుమస్తాలు కు హెల్మెట్లు పంపిణీ చేశారు.




# అర్జీలు పరిష్కారం కోసం ప్రజలను ప్రభుత్వ కార్యాలయాలకు తిప్పుకోవద్దు

**ప్రజల్లో నమ్మకాన్ని కల్పిస్తే మీ వద్దకే పరిష్కారం కోసం వస్తారు**
**మండల స్థాయిలో పరిష్కారం లభించే వాటి కోసం కలక్టరేట్ కి వస్తే క్షేత్రస్థాయి అధికారి వివరణ ఇవ్వాలి**
**అవసరమైతే క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి పరిష్కారం చేయ్యాలి**
**రానున్న మూడు రోజుల్లో పరిష్కారం చేయవలసినవి 21అర్జీలు : జిల్లా కలెక్టరు పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా క్షేత్ర స్థాయిలో అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ శాఖల వారీగా పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కార పరిస్థితి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాటాడుతూ, అర్జీల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాల వారీగా సమీక్ష చేస్తూన్నట్లు తెలియచేశారు. రెవిన్యూ, పంచాయతి రాజ్ శాఖల పరంగా అత్యధికంగా ప్రతి సోమవారం అర్జీలు పరిష్కార మార్గం కోసం రావడం జరుగుతోందని పేర్కొన్నారు. ఆమేరకు అదే స్థాయిలో వాటిని పరిష్కారం చేసే దిశగా మండల స్థాయి అధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ అవసరం అన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి, మంత్రుల కార్యాలయాలు నుంచి, కలక్టరేట్ నుంచి వొచ్చి అర్జీలు పరిష్కార విషయములో మరింత సమర్థవంతంగా పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్ మండల స్థాయి పరిష్కారం లభించే అర్జీలు కలక్టరేట్ కు రావడం జరుగుతోందన్నారు. వారికి మీ మీ కార్యాలయాల్లో పరిష్కారం పై సందేహాలు ఉన్న నేపధ్యంలో కలక్టరేట్ కు వస్తున్నారనీ, నమ్మకాన్ని విశ్వాసాన్ని పెంచేలా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పరిధిలో పరిష్కారం కోసం వొచ్చిన అర్జీని ఎందుకు పెండింగ్ ఉంచాల్సి వొచ్చింది, సర్వేయర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయలేదా అంటూ తహసిల్దార్ ను వ్యక్తిగతం గా కలెక్టర్ వివరణ కోరారు. అదే విధంగా ఆర్ అండ్ బి కి చెందిన నల్లజర్ల రాష్ట్ర రహదారి మార్గంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు కోసం వొచ్చిన ఆర్జీ విషయములో జాతీయ, రాష్ట్ర హై వే లలో స్పీడ్ నియంత్రణా ఏర్పాటుకు ప్రభుత్వం మార్గదర్శకాలు అనుమతించని, వేగాని యంత్రణ బోర్డ్ లని ఆయా యాజమాన్యాలు ఏర్పాటుకి అవకాశం కోసం పరిశీలన చేయవచ్చునని కలెక్టరు కి వివరించారు. అర్జీలు పరిష్కారం స్థాయి 90 శాతం పైగా ఉన్నా, నూటికి నూరు శాతం పరిష్కారం దిశగా అడుగులు వేయాలనీ కలెక్టరు ప్రశాంతి తెలిపారు. జిల్లాలో 763 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిలో 72 గంటల్లోగా పరిష్కారం చెయ్యాల్సినవి 21 , నాలుగు రోజుల నుంచి తొమ్మిది రోజుల్లోగా పరిష్కారం చేయవలసినవి 78, పది రోజుల్లోగా పరిష్కారం చేయవలసినవి 650 ఉన్నాయని పేర్కొన్నారు. అర్జీలు పరిష్కారం కోసం గరిష్టంగా 10రోజులు పరిష్కారం చేయవలసి ఉంటుందన్నారు. వీటిలో పరిష్కారం పరిమితుల దాటినవి 3 ఉన్నాయనీ మైన్స్ 2, రెవిన్యూ ఒకటి ఉన్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి, ఆర్డీవో , మండల స్థాయి లో పెండింగులో ఉన్న పి జి ఆర్ ఎస్ అర్జీలు పరిష్కారం చెయ్యని అధికారుల వారీగా ఆయా అధికారులను వివరణ కోరుతూ లేఖలు రాయడం జరిగిందన్నారు.

అర్జీలు పరిష్కారం చెయ్యని వాటికీ సహేతుకమైన కారణాలు తెలియ చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఆమేరకు సంబంధిత శాఖల అధికారులు వ్యక్తిగతం గా హాజరై వివరణ ఇస్తూ,యదార్ధ స్థితి నీ కలెక్టరు కు వివారించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల దృష్టి మరల్చేందుకు కుట్రకు తెరలేపారు

## - కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి కన్నబాబు ఫైర్




**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్::**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వంద రోజుల పాలనపై ప్రజల దృష్టిని మరల్చేందుకే తిరుమల లడ్డూ వివాదాన్ని తెరపైకి తెచ్చారని మాజీ మంత్రి, వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు, కురసాల కన్నబాబు విమర్శించారు. చంద్రబాబు పాలనలో సూపర్ సేక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు అంటూ ఎద్దేవా చేశారు. వైద్య నగర్ లోని జిల్లా వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ కేవలం జగన్ను తక్కువ చేయాలని రాజకీయాల కాంక్షతో కోట్లాది భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటుందని ధ్వజమెత్తారు. దేవుడిని కూడా వదలడంలేదని తీవ్రమైన ఆరోపణలు చేశారు. లడ్డుల వ్యవహారం సంఘటన ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగితే అది గత ప్రభుత్వానికి ఆపాదించడం సమంజసం కాదన్నారు. ఎన్డిడిబి ల్యాబ్ తాము ఇచ్చిన నివేదికను పూర్తిగా నమ్మవద్దని చెప్పిన విషయం ప్రజలు గుర్తించారన్నారు. శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి కలవలేదని సాక్షాత్తు ఈఓ శ్యామలరావు పదేపదే చెబుతున్నా టిడిపి పార్టీ తన సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తుందన్నారు. వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వారిని ఏమాత్రం పట్టించుకోలేదని, ఉచిత ఇసుక అంటూ ప్రభుత్వం గొప్పలు పోతున్నా రాష్ట్రంలో ఎక్కడా ఇసుక దొరకడం లేదన్నారు. ఇసుక తీవ్ర కొరత కారణంగా భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయిందని, ముందు రాష్ట్ర ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని అలా కాకుండా వారి అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించడం బాధాకరమన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసేందుకు ఒకపక్క ప్రయత్నాలు జరుగుతుంటే కూటమి నాయకులు ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. మహిళలు స్వేచ్ఛగా రోడ్ పై తిరిగే పరిస్థితి లేదనీ రాష్ట్రంలో అఘాయిత్యాలు పెరిగిపోయాయి, శాంతి భద్రతలు కరువయ్యాయన్నారు. ఏడు సంవత్సరాల ముస్లిం బాలిక శవమై తేలితే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా లేదని విమర్శించారు. రాష్ట్రంలో మెడికల్ సీట్లు తగ్గిపోతే కూటమి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. రైతులకు ఉపయోగకరమైన ఆర్బికెలు మూతపడే స్థితికి తీసుకువచ్చారన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని పాలకులే తమకు తాము బాజా కొట్టుకోవడం కాదు ప్రజలు ఆ విషయం చెప్పాలి అని, ప్రజలు ఇప్పటికే ఇది మంచి ప్రభుత్వం కాదు ముంచే ప్రభుత్వం అని గ్రహించారని అన్నారు. కాయగూరలు, ఉల్లిపాయలు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బియ్యం, వంట నూనెలు ధరలు ఆకాశంలో ఉన్నా ఎందుకు ప్రభుత్వం ధరల స్థిరీకరణ గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాసమస్యలను పక్కదారి పట్టించడానికే తిరుమల లడ్డూపై దుష్ప్రచారం చేస్తున్నారని, కాకినాడలో గతంలో ట్రక్కు ఇసుక రూ 16 వేలు ఉంటే ఇప్పుడు రూ. 30 వేలు తీసుకుంటున్నారని దీనిపై ప్రభుత్వ పెద్దలు ఎందుకు మాట్లాడటం లేదన్నారు.

ఎంతో పవిత్రమైన తిరుమలలో గోవింద నామస్మరణ తప్ప మరేమీ జరగ కూడదు కాని టిడిపి చంద్రబాబు నామస్మరణ చేయటం విస్మయం కలిగిస్తుందన్నారు.

చంద్రబాబుది భక్తి కాదు.. ప్రచారంతో లబ్ధి పొందాలనే తాపత్రయం అని.. చంద్రబాబు ప్రభుత్వం ప్రజాసమస్యలను గాలికి వదిలేసినా.. ప్రదాన ప్రతిపక్షంగా తాము వైసిపి విస్మరించేది లేదని.. పోరాటాలు చేసి ప్రజలకు అండగా ఉంటామన్నారు. మద్యం పాలసీ మార్చేసి 15లక్షల ఉద్యోగాలు తీసేసారని కన్నబాబు దుయ్యబట్టారు. ఏ మద్యం తాగిన రోగాలు వస్తాయని చంద్రబాబు తెలియకపోవడం తానేదో ఘనకారము చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పుల్ల చందు, మోకా కృష్ణంరాజు, ఎలిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం వైయస్సార్సీపి మండల కన్వీనర్ గంట శ్రీను ఆధ్వర్యంలో అభిమానుల మధ్య వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు జక్కంపూడి రాజా పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. జక్కంపూడి కుటుంబం అంటే కార్యకర్తలకు ఒక ధైర్యం అని జక్కంపూడి రాజా నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తామన్నారు కార్యకర్తలకు అండగా నిలబడే జక్కంపూడి కుటుంబాన్ని కార్యకర్తలు నమ్ముకుని పనిచేస్తున్న పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి మండల కన్వీనర్ గంటా శ్రీను, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, డాక్టర్ బాబు పెందుర్తి దాసు, గెద్దాడ త్రిమూర్తులు, మనెల్లి వెంకట్రావు, వలవల సత్తిరాజు, చినకొండేపూడి సర్పంచ్ చెరు కూరి పాల్ శ్రీను, కొండ్రు ముత్యాలు, గద్దె బాబి, కువైట్ రాజు, చిడిపి బంగారయ్య, అంబటి రమణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి లలిత ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరం స్థానిక క్వారీ మార్కెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లలిత ఎంటర్ ప్రైజెస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ , పెద్దాపురం వారి శ్రీ లలిత ఎక్స్ క్లూసివ్ అవుట్లెట్ శ్రీ దేవి లలిత ఎంటర్ ప్రైజెస్ ను రాజానగరం నియోజకవర్గ శాస నసభ్యులు బత్తుల బలరామకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం కన్వీనర్ వేగిశెట్టి రాజు, గుర్రాల చలం, కోరుకొండ కో కన్వీనర్ ముక్కా రాంబాబు,అఖిలపక్ష నాయకులు అడపా శ్రీనివాస్,బోయిడి వెంకటేష్, యర్రంశెట్టి పోలరావు,నాతిపం దొరబాబు,గల్లా రంగా మరియు ఇతర జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# శంఖవరం ఎంపిడివోగా ఎస్.ఎస్.శర్మ నియామకం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారిగా ఎస్.ఎస్.శర్మ శనివారం నియమితులు అయ్యారు. ఈ మేరకు కార్యాలయంలో పూర్వపు ఎంపీడీవో గెరగా శివరామకృష్ణయ్య నుంచి బాధ్యతలను శర్మ స్వీకరించారు. తుని శాసనసభా నియోజకవర్గం కోటనందూరు మండలం ఎంపీడీవోగా విధులను నిర్వహిస్తూన్న శర్మ శంఖవరం మండలానికి బదిలీపై వచ్చారు. నేటి వరకూ శంఖవరం మండలంలో విధులను నిర్వహించిన శివరామకృష్ణయ్య రౌతులపూడి మండలం ఎంపీడీవోగా బదిలీపై వెళ్లి అక్కడ తన ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. అలాగే శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయ జూనియర్ అసిస్టెంటుగా విశేషంగా విశిష్ట సేవలను అందించిన చక్రపాణి తొండంగి మండలం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలకు నేడు బదిలీపై వెళ్ళారు. శంఖవరం మండలం ఈవోపీఆర్డీగా, అన్నవరం పంచాయతీ ఇంఛార్జి కార్యదర్శిగా ద్విపాత్రాభినయ సేవలను అందించిన జయంతి వెంకట శివరామకృష్ణ తన సొంత నివాసిత ప్రాంతమైన పిఠాపురం మండలానికి ఈవో పీఆర్డీగానూ, కత్తిపూడి పంచాయతీలో ఐదేళ్ల పాటు సేవలను అందించిన గ్రేడ్ 1 కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి మాత్రం జయంతి వెంకట శివరామకృష్ణ విడిచి పెట్టిన అన్నవరం పంచాయతీకి, నెల్లిపూడి పంచాయతీ కార్యదర్శి ఓగురు దుర్గాదేవి కందరాడ పంచాయతీకి బదిలీ కాను



న్నారు. శంఖవరం మండలం మొత్తం మీద 14 పంచాయతీలు, 16 సచివాలయాలు ఉండగా వీటికి జూనియర్, సీనియర్లు కలిపి మొత్తం 11 మంది కార్యదర్శులు ఉన్నారు. వీరిలో శంఖవరం సచివాలయం 3 కార్యదర్శి సరమర్ల సత్యం వెంకట్, అలాగే అన్నవరం 2 సచివాలయం కార్యదర్శి వెదురుపాక సత్యనారాయణ వారి యధా స్థానాల్లోనే కొనసాగ నున్నారు. మితగా 9 మంది కార్యదర్శులూ ఐచ్చికంగా మండలేతర ప్రాంతాల పంచాయతీలకు బదిలీ అవుతూ ఉన్నారు. ఐతే వీరందరికీ శంఖవరం కొత్త ఎంపీడీవో ఎస్.ఎస్. శర్మ సోమవారం ఉపసంహరణ ఉత్తర్వులను జారీ చేయాల్సి ఉంది. పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శుల పరిస్థితి ఇలా ఉంటే... మండల రెవెన్యూ శాఖ వీఆర్వోల పరిస్థితి కూడా ఇదే మాదిరిగా ఉంది. మండలం మొత్తం మీద 15 మంది వీఆర్వోలలో లోగడ ఓ వీఆర్వో సస్పెన్షనుకు గురికాగా మిగిలిన 14 లో మందిలో ముగ్గురు వీఆర్వోలు ఇదే మండలంలో అదే హోదాల్లో కొనసాగ నున్నారు. పెదమల్లాపురం వీఆర్వో కాపారపు శ్రీరాములు, శంఖవరం సచివాలయం 2 వీఆర్వో బి.వీరలక్ష్మి యదావిధిగా వారి యధా స్థానాల్లో కొనసాగ నున్నారు. సీతయ్యమ్మపేట వీఆర్వో బందిలి సుబ్రహ్మణ్యం గొంధి కొత్తపల్లికి, శంఖవరం సచివాలయం 1 వీఆర్వో మండపం సచివాలయానికీ బదిలీ కానున్నారు. మిగతా 10 మంది వీఆర్వోలు మండలేతర ప్రాంత గ్రామాలకు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో ఆరుగురు వీఆర్వోలు మాత్రం శంఖవరం మండలంలోని వివిధ సచివాలయాల్లో వారి విధుల్లో ఇప్పటికే చేరిపోయారు. మరో నలుగురు వీఆర్వోలు ఈ శంఖవరం మండలానికి బదిలీపై చేరుకోవాల్సి ఉంది. వీరిలో తుని వీఆర్వోగా విధులను నిర్వహిస్తున్న తాటిపాక అచ్యుతం శంఖవరం సచివాలయం 1 వీఆర్వోగా సోమవారం విధుల్లో చేరనున్నారు. ఈయన లోగడ ఇదే మండలంలోని అన్నవరం, ఎస్.జగ్గంపేట వీఆర్వోగా మంచి సేవలను అందించారు. ఇక మండల రెవిన్యూ ఇన్స్పెక్టరుగా ఉత్తమ సేవలను అందిస్తూ వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్ళిన బసవా రేవతి ప్రత్యేక పరిస్థితుల్లో తిరిగి ఇదే మండలానికి అదే హోదాలో ఉప నియామకం (డెప్యూటేషన్) పొందారు.

ఈ శంఖవరం మండలం తాహసిల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంటుగా అప్పుడప్పుడు చుట్టం చూపుగా నూటికో కోటికో వస్తూ, వారానికి ఆరు రోజులూ అన్నవరం దేవస్థానంపై ప్రోటోకాల్ విధులను నిర్వహిస్తూ, అన్నవరం మినహా మిగతా మండల ప్రజానీకానికి శాశ్వతంగా దూరమై పోయిన భైరవవఝుల భాస్కర్ ప్రసాద్ సెప్టెంబర్ నెల చివరిలో ఉద్యోగ విరమణ పొందారు.

# పోలీస్ తనిఖీల్లో ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

**- 22 మోటార్ సైకిల్ లను స్వాధీనం**
**- పోలీసు సిబ్బందిని అభినందించిన సెంట్రల్ జోన్ డిఎస్పి రమేష్ బాబు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం స్థానిక ఒకటవ పట్టణ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ పరిధి లో 5వ తేదిన జరిగిన క్రైమ్ నెంబర్ 235/2024 యు/ఎస్ 303 (2) బి ఎన్ ఎస్ (ద్విచక్ర వాహ నాలు) దొంగతనం పై, తూర్పుగోదావరి జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారి అదేశాల మేరకు సెంట్రల్ జోన్ డి.ఎస్.పి రమేష్ బాబు ఉత్తర్వుల మేరకు రాజమహేంద్రవరం రంభ ఊర్వశి సినిమా థియేటర్ సమీపములో చేపట్టిన వాహన తనిఖీ లో భాగం గా చుండూరు రమేష్ బాబు కూరగాయలు మార్కెట్ నుం డి రంభ ఊర్వశి సినిమా థియేటర్ వైపు నుండి యాక్టివా మోటార్ సైకిల్ పై వస్తూ తనిఖీ చేయుచున్న పోలీస్ వారిని చూసి వెనుకకు తిరిగి పారిపోతు ఉండగా, 1 టౌన్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మురళి కృష్ణ, ఆదినారాయణ మరియు వారి సిబ్బంది హెచ్ సీ 2702 ,పిసీ లు 1363, 1357, 1155, 527, 1455 తో కలసి వారిని పట్టుకొని విచారించగా, వారు గడచిన 8 నెలల కాలం నుండి 1 టౌన్, భీమవరం, ఆగిరి పల్లి, విజయవాడ నున్న, ద్వారకా తిరుమల,ఏలూరు, పెదవేగి, నల్లజర్ల, వీరవల్లి జగ్గంపేట



పోలీస్ స్టేషన్ ల పరిధి లో ఇంటి బయట పార్కింగ్ చేసిన మోటార్ సైకిల్ ను దొంగిలిం చినట్లు ఒప్పుకొనగ వారి వద్ద నుండి 1టౌన్ లా & ఆర్డర్ పోలీస్ స్టేషన్ సంబందిచిన కేసు లో 1మోటార్ సైకిల్ తో పాటుగా పైన తెలియజేసిన పోలీస్ స్టేషన్ పరిదిలలో దొంగిలించిన 21 మోటార్ సైకిళ్ళు ను, మొత్తం కలిపి 22 మోటార్ సైకిల్ లను రికవరీ చేయడం జరిగింది. రికవరీ చేయబడిన 22 మోటార్ సైకిల్ విలువ 9,98,000/- రూపాయలు. ఈ కేసులు దర్యాప్తు లోను ముద్దా యలను పట్టు కోవడం లో ను దొంగసొత్తు రికవరీ చేయడం లో ను కృషి చేసిన ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఎన్ మురళి కృష్ణ ,జే ఆది నారాయణ ని,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కె సురేష్, కానిస్టేబుల్ లు గణేష్, మహేష్,రబ్బాని, శ్రీను,వెంకటేష్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డి.ఎస్.పి రమేష్ బాబు అభినం దించినారు, వీరికి రివార్డ్ లు కొరక ఎస్పీ కి సిఫార్సు చేస్తామని తెలియచేసినారు.

# ఈశ్రమ్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరూ నమోదు చేయించుకోవాలి


## - అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.రామకృష్ణ



**దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్:**
ఈ శ్రమ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు నమోదు చేయించుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో ఈ శ్రమ ఇన్సూరెన్స్ కార్డులు నమోదు కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి రామకృష్ణ మాట్లాడుతూ సుమారు 21 మందికి ఈ శ్రమ ఇన్సూరెన్స్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ శ్రమ ఇన్సూరెన్స్ నమోదు చేయించుకోవడం వలన భవిష్యత్తులో అనుకోకుండా యాక్సిడెంట్ ప్రమాదంలో శాశ్వతంగా కాళ్లు చేతులు కోల్పోయిన లేదా మరణించిన కుటుంబ సభ్యుల్లో నామిని ఎవరైతే ఉన్నారో వారికి ఇన్సూరెన్స్ సహాయం అందించడం జరుగుతుం దన్నారు. ఈ శ్రమ ఇన్సూరెన్స్ కు అభ్యర్థి రెండు పాస్ ఫోటోలు,ఆధార్ కార్డు,బ్యాంక్ జిరాక్స్, నామిని ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంటు జిరాక్స్ తో పాటుగా ఆధార్ కార్డుకు లింక్ అయినా పోన్ తప్పనిసరిగా తీసుకు రావాలన్నారు. పూర్తి వివ రాలకు రంపచోడవరం పీఎంఆర్సి లో ఉన్న అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.రామకృష్ణ పోన్ నెంబర్ 98661 31462 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,కొండ దొరల సంఘం జిల్లా నాయకులు యలగాడ నాగేశ్వరరావు,ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,పచ్చుకూరి గౌరీ శంకర్, కానూరి రామకృష్ణ, వీరబాబు, సింబోతుల దుర్గాప్రసాద్, పరదా వీరమణి, పరదా వెంకట రమణ, ఈరేటి ఉమా మహేశ్వరి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ ఎంపీడీవో గా బత్తిన బాధ్యతలు

## - నరేష్ కుమార్ కొత్తపేట బదిలీ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బత్తిన అశోక్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పెద్దాపురం నుండి బదిలీపై కోరుకొండ విచ్చేశారు. ఇప్పటివరకు కోరుకొండ ఎంపీడీవో పనిచేసిన పిఎస్ నరేష్ కుమార్ కొత్తపేట ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బత్తినకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సాదరంగా ఆహ్వానిస్తూ అభినందనలు తెలియజేస్తూ చిరు సత్కారం చేశారు. అదేవిధంగా బదిలీపై వెళ్లిన నరేష్ కుమార్ కు సిరి సత్కారం చేసి వీడ్కోలు పలుకుతూ సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పిఎస్ నరేష్ కుమార్, కార్యాలయ సిబ్బంది సామ్యూల్, పి కృష్ణమూర్తి, చిన్న, వశిష్ట, జ్యోత్స్న, ఎంఈఓ టి కుశ లోవదొర, ఏపీవో భ్రమరాంబిక తదితరులు పాల్గొన్నారు.

# మత స్వేచ్ఛ క్షీణిస్తోంది

**మైనారిటీలపై పెరుగుతున్న దాడులు, వేధింపులు**
**ఆజ్యం పోస్తున్న నేతల వ్యాఖ్యలు, ప్రభుత్వ విధానాలు**
**బుల్డోజర్ న్యాయాన్ని అనుసరిస్తున్న పాలకులు**
**భారత్‌పై అమెరికా కమిషన్ తాజా నివేదిక**

భారతదేశంలో మతపరమైన స్వేచ్ఛ క్షీణిస్తోందని అమెరికా ప్రతినిధుల సభకు చెందిన ద్వైపాక్షిక సలహా సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ మత స్వేచ్ఛపై ఏర్పడిన అమెరికా కమిషన్ (యూఎస్‌సీఐఆర్‌ఎఫ్) గాంధీజీ జయంతి రోజున మన దేశానికి సంబంధించి తాజా నివేదికను విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో భారత్‌కు చెందిన ప్రముఖ నాయకులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని, ముస్లింలు, క్రైస్తవులపై దాడులు పెరగడానికి ప్రభుత్వ విధానాలు ఆజ్యం పోశాయని కమిషన్ వేలెత్తి చూపింది.

**ముస్లింలు, క్రైస్తవులపై దాడులు :** ఈ సంవత్సరం జనవరి–మార్చ్ నెలల మధ్యకాలంలో క్రైస్తవులపై 161 హింసాత్మక ఘటనలు జరిగాయని అమెరికా కమిషన్ తన నివేదికలో ప్రస్తావించింది. వీటిలో ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 47 సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేసింది. బలవంతపు మత మార్పిడులు చేస్తున్నారన్న ఆరోపణలపై ఉత్తరప్రదేశ్‌లో జూన్, జూలై నెలలలో 20 మంది క్రైస్తవులను అరెస్ట్ చేశారని తెలిపింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత ముస్లింలను లక్ష్యంగా చేసుకొని దేశంలో కనీసం 28 దాడులు జరిగాయని చెప్పింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగాలు ముస్లిం వ్యతిరేక దాడులకు పురిగొల్పాయని తెలియజేసింది.

**నేతల ప్రసంగాలలో విద్వేషం–వివక్ష :** ‘లోక్‌సభ ఎన్నికల ప్రచారం సమయంలో భారత రాజకీయ నాయకులు ముస్లింలు, ఇతర మత మైనారిటీలకు వ్యతిరేకంగా విద్వేషపూరితమైన, వివక్షాపూరితమైన ప్రసంగాలు చేశారు. ప్రతిపక్షాలకు ఓటేస్తే హిందూ విశ్వాసాలను మంటగలుపుతాయని ప్రధాని మోడీ హెచ్చరించారు. ప్రతిపక్షాలకు అధికారం ఇస్తే షరియా చట్టాన్ని విధిస్తాయని హోం మంత్రి అమిత్ షా చెప్పారు’ అని అమెరికా కమిషన్ వివరించింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మైనారిటీలపై హింస, నేరాలు పెరగడంపై అమెరికా నిపుణుల బృందం ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని నివేదిక గుర్తు చేసింది. మైనారిటీలపై నిఘా పెట్టి హింసించారని, వారిని లక్ష్యంగా చేసుకొని హత్యాకాండ సాగించారని, వారి ఆస్తులు ధ్వంసం చేశారని, వారిని వేధింపులకు గురి చేశారని తెలిపింది. ‘ప్రభుత్వంలోని పెద్దలు తప్పుడు సమాచారం అందిస్తూ దుష్ప్రచారం సాగించారు. విద్వేష ప్రసంగాలు చేశారు. గో సంరక్షణ పేరుతో మైనారిటీలపై దాడులను ప్రేరేపించారు. జనవరిలో అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభించిన తర్వాత ముంబయిలోని మిరా రోడ్డులో ముస్లింలపై దాడులు జరిగాయి. మతోన్మాదాన్ని రెచ్చగొట్టేలా బీజేపీ ఎమ్మెల్యేలు నితీష్ రాణే, గీతా జైన్ చేసిన ప్రసంగాలే ఈ దాడులకు ప్రేరణ ఇచ్చాయి. ఇది ఓ ఉదాహరణ మాత్రమే’ అని కమిషన్ తన నివేదికలో తెలిపింది.

**బుల్డోజర్ న్యాయం :** మైనారిటీలపై దాడులకు పురిగొల్పడమే కాకుండా ప్రభుత్వంలోని పెద్దలు ‘బుల్డోజన్ న్యాయాన్ని’ పాటించారని కమిషన్ విమర్శించింది. అక్రమ నిర్మాణాల పేరుతో ముస్లింల ఆస్తులను ధ్వంసం చేశారని అంటూ ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఢిల్లీలోని ఆరు వందల సంవత్సరాల నాటి మసీదును కూల్చివేశారని, దీనిపై పెద్ద ఎత్తున ప్రజాగ్రహం పెల్లుబికిందని చెప్పింది. వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వ నియంత్రణకు అవకాశం కల్పించే వక్ఫ్ సవరణ బిల్లును నివేదిక తప్పుపట్టింది. ఈ బిల్లులోని నిబంధనల కారణంగా ముస్లిం సమాజం తన మత సంస్థలపై స్వయం ప్రతిపత్తిని కోల్పోతుందని తెలిపింది. ‘భారతదేశంలోని ముస్లిం సమాజాలకు సంపద పంపిణీ అంటూ దుష్ప్రచారాన్ని వ్యాపింపజేసిన తర్వాత ఈ బిల్లును తీసుకొచ్చారు. ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాని మోడీ కూడా అవమానకరంగా వ్యాఖ్యానించారు’ అని ప్రస్తావించింది.

**నిరసన గళాల అణచివేత :** మత మార్పిడుల నిరోధక చట్టాలు, గోవధ చట్టాలు, ఉగ్రవాద వ్యతిరేక చట్టాలు వంటి వివక్షాపూరిత చట్టాలను అమలు చేయడం ద్వారా భారత ప్రభుత్వం మత సమాజాలను అణచివేస్తోందని, నియంత్రిస్తోందని అమెరికా కమిషన్ విమర్శించింది. మత స్వేచ్ఛ ఉల్లంఘనకు గురవుతోందంటూ మత నాయకులు, పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలు సహా పలువురు గళం విప్పుతుంటే ఎలాంటి చట్టపరమైన ప్రక్రియలు పాటించకుండా వారిని అరెస్ట్ చేస్తున్నారని, కొన్ని కేసులలో సంవత్సరాల తరబడి కారాగారాలలో ఉంచుతున్నారని మండిపడింది.

**మేలోనూ నివేదిక :** ఈ ఏడాది మేలో కూడా భారత్‌ను ‘ప్రత్యేక ఆందోళనకరమైన’ దేశంగా పరిగణించాలని యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ సిఫార్సు చేసింది. వాస్తవానికి 2020 నుండి కమిషన్ అమెరికా ప్రభుత్వానికి పదే పదే ఈ సిఫార్సు చేస్తోంది. అయితే దానిని ఇప్పటి వరకూ ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. కమిషన్ నివేదికపై విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ భారత ఎన్నికల ప్రక్రియలో యూఎస్‌సీఐఆర్‌ఎఫ్ జోక్యం చేసుకుంటోందని ఆరోపించారు. ‘అమెరికా కమిషన్ పక్షపాతపూరితంగా వ్యవహరించే సంస్థ. దానికి రాజకీయ అజెండా ఉంది. వార్షిక నివేదిక ముసుగులో భారత్ వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగిస్తోంది. మన వైవిధ్యభరితమైన, ప్రజాస్వామిక నీతి నియమాలను అర్థం చేసుకునేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తుందని మేము అనుకోవడం లేదు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు వారు చేసే ప్రయత్నాలు ఫలించవు’ అని ఆయన అప్పట్లో విమర్శించారు.

# వాతావరణ మార్పుల ఎఫెక్ట్

**కఠిన విత్తనాల అభివృద్ధికి దారి తీస్తున్న పరిస్థితులు**
**పరిశోధన సంస్థలు, శాస్త్రవేత్తలపై పెరుగుతున్న ఒత్తిడి**



భారత్‌లో అనూహ్యమైన వర్షాలు, పెరుగుతున్న వేడి వంటి వాతావరణ పరిస్థితులు భారత్‌లోని రైతన్నలకు కష్టాలను తెచ్చి పెడుతున్నాయి. అన్నదాతలు ఇప్పటికే పంట నష్టంతో తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే, ఈ వాతావరణ పరిస్థితులు వ్యవసాయంలో కొన్ని మార్పులకూ కారణమవుతున్నాయి. అనూహ్య వాతావరణ మార్పులను తట్టుకునేలా కఠిన విత్తనాలను అభివృద్ధి చేయాల్సిన పరిస్థితులు దేశంలోని వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఏర్పడుతున్నది. భారత్‌లోని వ్యవసాయ పరిశోధన సంస్థలు గత కొన్నేండ్లుగా ఈ మేరకు ప్రయోగాలను చేస్తున్నాయి. భారత్ ప్రధానంగా గోధుమలు, బియ్యం ఉత్పత్తికి పేరుగాంచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ రెండు పంటల విషయంలో భారత్ అతిపెద్ద ఉత్పత్తిదారుగా ఉన్నది. దీంతో భారత్‌లోని వ్యవసాయ శాస్త్రవేత్తలు గోధుమ, వరి పంటలపై దృష్టిని సారించారు. దిగుబడిని పెంచి, కరువును తట్టుకునే విత్తనాలను తయారు చేసే ప్రయత్నాలను పరిశోధనా సంస్థలు చేస్తున్నాయని కొందరు వ్యవసాయ నిపుణులు చెప్తున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి పరిశోధనలు చాలా అవసరమని సూచిస్తున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో విడుదలైన ఐర్యరాజ్యసమితి నివేదిక ప్రకారం.. గతేడాది 70 కోట్ల కంటే ఎక్కువ మంది ప్రజలు ఆకలితో ఉన్నారు. ప్రపంచ జనాభాలో మూడోవంతు మంది ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. ఆహారాన్ని విశ్వసనీయంగా ఉత్పత్తి చేయగల విత్తనాల ఆవశ్యకతను ఈ పరిస్థితులు కల్పించాయి. భారత్ మాత్రమే కాకుండా, యూఎస్ ప్రభుత్వ కార్యక్రమం, ప్రయివేటు నిధులతో కూడిన ప్రాజెక్టులతో సహా ఇతర కార్యక్రమాలు ఆఫ్రికా, మధ్య అమెరికా, ఇతర ఆసియా దేశాలలో వాతావరణ పరిస్థితులను తట్టుకునే పంటలను అభివృద్ధి చేయటంలో సహాయపడుతున్నాయి. వాతావరణ ప్రభావాలకు అత్యంత ముప్పును ఎదుర్కొనే దేశాలలో భారత్ ఒకటి. దీంతో, కొత్త విత్తనాలు ప్రజలకు, ఎగుమతికి తగినంత ఆహారాన్ని ఉత్పత్తి చేసేలా చూసుకోవటం అవసరమని వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఇలాంటి కఠిన విత్తనాలు భారత్‌లో ఐదెకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమిని కలిగి ఉన్న దాదాపు 12 కోట్ల మంది రైతులకు ధైర్యాన్ని కలిగిస్తాయని అంటున్నారు.

## కిసాన్ వాయిస్


# పడకేసిన బిందు సేద్యం!

**రూ.1,107 కోట్ల చెల్లింపులకు కంపెనీలు పట్టు**



రాష్ట్రంలో బిందు సేద్యం పడకేసింది. 2024–25 సంవత్సరానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద రాష్ట్రానికి రూ.2,673 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉంది. ఇందులో తొలి విడతగా రూ.950 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా రూ.77 కోట్లు విడుదల చేసింది. ఈ పథకానికి కేంద్రం 33 శాతం, రాష్ట్రం 57 శాతం, రైతులు పది శాతం నిధులు వెచ్చించాలి. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు (ఎపిఎంఐపి) కింద రాష్ట్రంలో 7.41 లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా నిర్దేశించుకుంది. పంటల సాగు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు ఎపిఎంఐపి జూన్‌లో శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా 2,29,864 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా అనంతపురంలో 35,394, సత్యసాయి 34,386, చిత్తూరు 24,701 అతి తక్కువ విశాఖపట్నం 141, కోనసీమ 290, పశ్చిమ గోదావరిలో 382 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. కడప జిల్లాలో 77,805 ఎకరాల లక్ష్యానికిగానూ 19,000 మంది, అన్నమయ్య జిల్లాలో 88,920 ఎకరాల లక్ష్యానికి గానూ 24,000 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 336 దరఖాస్తులను స్క్రూటినైజ్ చేసి కలెక్టర్లకు ప్రతిపాదనలను అందజేశారు. మిగితా జిల్లాల్లో దరఖాస్తులు స్క్రూటినైజ్ దశలో ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలోని ఎంఐ కంపెనీలకు గతంలో బకాయి ఉన్న రూ.1,107 కోట్లు చెల్లిస్తేనే క్షేత్రస్థాయిలో డ్రిప్ పరికరాలను ఏర్పాటు చేస్తామని పట్టుబట్టడంతో రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు, క్షేత్రస్థాయిలో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఎపిఎంఐపి రాష్ట్ర ఉన్నతాధికారులు చేతులు ఎత్తేయడంతో ఎంఐ కంపెనీల నాయకులు సిఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లేందుకు సిద్ధమయ్యారు.

# చిప్‌తో చూపు ..!



టెక్నాలజీ సృష్టిస్తున్న అద్భుతాల గురించి ఎంత చెప్పినా తక్కువే..! ఎన్నో అసాధ్యాలను టెక్నాలజీ సుసాధ్యం చేస్తుంది. మానవ మెదడులో చిప్‌ను అమర్చి ఆలోచనలతోనే కంప్యూటర్‌ను, మౌస్ ను నియంత్రించింది. ఆవిష్కరణలకు పెద్దపీట వేసిన టెస్లా కంపెనీ అధినేత ఎలాన్‌మస్క్ ఆధ్వర్యంలో న్యూరోలింగ్ కంపెనీ ఈ ప్రక్రియను విజయవంతం చేసింది. తరువాతి ఆవిష్కరణగా కంటిచూపు కోల్పోయినవారు శాశ్వతంగా చూడగలగడంపై పరిశోధనలు చేస్తోంది. వివా టెక్‌లో ఎలాన్ మస్క్ ఈ విషయాన్ని ప్రకటించారు.

**చూపునిచ్చే పరికరం తయారీ :** న్యూరోలింగ్ కంపెనీ మరో అద్భుత ఆవిష్కరణపై దృష్టి పెట్టింది. ఇందుకోసం అవసరమయ్యే ప్రయోగాత్మక పరికరం అమరిక కోసం న్యూరాలింక్ యూఎస్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనుమతిని పొందినట్లు సంస్థ వెల్లడించింది. అనుకోని ప్రమాదాల్లో చూపు పోయినవారికి, పుట్టుకతో చూపులేనివారు పూర్తిగా చూడగలిగే పరికరం తయారీపై దృష్టి పెట్టింది. మెదడు నుంచి కంటికి సంకేతాలు అందే ప్రాంతంలో ఏర్పాటు చేసే ఈ చిప్ అంధులకు మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూసి అందరిలా జీవించే అవకాశం కల్పిస్తుంది. బ్రెయిన్‌లోని ఆప్టికల్ ప్రాసెసింగ్ ప్రాంతాలతో ఇది నేరుగా అనుసంధానమై ఉంటుందని వివా టెక్ ఎలాన్ మస్క్ ప్రకటించారు. **కోతిపై పరిశోధన సక్సెస్ :** మెదడు లేదా వెన్నెముక గాయాలను పూర్తి స్థాయిలో నయం చేయడం ద్వారా అంధులు తిరిగి చూడగలుగుతారని మస్క్ తెలిపారు. దశాబ్దాలుగా చీకట్లో మగ్గుతున్న వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పరిశోధన ఉద్దేశం అని న్యూరాలింక్ పరిశోధకులు గతంలో చెప్పారు. మస్క్ మాట్లాడుతూ %ొ% చూపు తెప్పించే ఈ బ్రెయిన్ చిప్ గురించి వివరించారు. కళ్లు లేని కోతులకు ఈ చిప్ ను అమర్చగా అవి చూడగలుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతానికి విజన్ అస్పష్టంగా ఉన్నప్పటికీ మనిషి మెదడులో ఈ చిప్ అమర్చే సమయానికి నాణ్యత మెరుగుపడుతుందన్నారు. ఈ చిప్ అమర్చిన తరువాత ఏ కోతి చనిపోవడం కానీ, తీవ్రంగా గాయపడటం కానీ జరగలేదన్నారు. మస్క్ చెప్పినట్లుగా ఈ చిప్ అందుబాటులోకి వస్తే వైద్యపరంగా అదో విప్లవం అవుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ చిప్‌తో సాధారణ మనుషుల్లా చూడొచ్చు : మస్క్

చూపును తెప్పించే బ్రెయిన్ కంప్యూటర్ ఇంటర్ఫేస్ పరికరంపై చాలా ఏళ్లుగా పరిశోధనలు జరుగుతున్నాయి. బ్రెయిన్ ఇంప్లాంట్ ద్వారా 2020లో ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు బయోనిక్ ఐ రూపొందించారు. 2021లో స్పెయిన్ శాస్త్రవేత్తలు ఆర్టిఫిషియల్ రెటీనాను అమర్చారు. కళ్ళజోడుకు అమర్చిన ఈ ఆర్టిఫిషియల్ రెటీనా లైట్ ను గుర్తించి ఎలక్ట్రికల్ సిగల్స్ ద్వారా సమాచారాన్ని మెదడుకు అందిస్తుంది. మస్క్ అభిప్రాయం ప్రకారం .. ఈ పరికరాల వల్ల కలుగుతున్న ఉపయోగం చాలా తక్కువ. న్యూరాలింక్ తయారు చేసిన చిప్‌తో అందులో సాధారణ మనుషుల్లా చూడొచ్చు అన్నది మస్క్ చెబుతున్న మాట.

**సందేహాలు :** ఖఈ చిప్ పైన ప్రపంచవ్యాప్తంగా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చిప్ అమర్చిన కోతులకు పుట్టుకతోనే చూపు లేదా ? లేక మధ్యలో చూపు కోల్పోయాయా ? చిప్ అమర్చిన కోతులు ఇక ఎప్పటికీ చూపు కోల్పోయే ప్రమాదం లేదా ? వంటి సందేహాలు కలుగుతున్నాయి. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ %ొ% న్యూరో ఇంటర్ఫేస్ చిప్ ఇన్వర్షన్ మెకానిజం ద్వారా కోతుల్లో జరుగుతున్న పరిశోధనలు వాటి ద్వారా వస్తున్న వార్తలు మనము చదువుతూ చూస్తూ ఉన్నామని, కోతుల్లో చేసిన పరిశోధనలు కొంతవరకు సత్ఫలితాలిచ్చినట్లు చూశాం కానీ సంతృప్తికరమైన అనుకున్న విధంగా లక్ష్యాలు సాధించలేదన్న విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలన్నారు. కోతుల్లో అవి 100 శాతం సఫలమైతే మనుషుల్లో కూడా అలాంటి ఫలితాలను మనం ఆశించవచ్చునన్నారు. ప్రకృతిసిద్ధంగా వచ్చిన ఈ పద్ధతులను లేకపోతే జీవంతోపాటు వచ్చిన ఇవి జీన్స్‌తో లింక్ అయి ఉన్న పలు జ్ఞానేంద్రియాలను ఒక చిప్‌తో నియంత్రించడం అనేది ఒక పరిశోధనలో భాగమని అయితే ఇది ఎంతవరకు సత్ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలని చెప్పారు. బ్లైండ్ సైడ్ చిప్ ఎలా పనిచేస్తుందన్న విషయమై ఇప్పటికైతే ఎలాంటి స్పష్టత లేదు. అయితే మెదడు నుండి కంటికి సంకేతాలు పంపగలగడం ఈ చిప్ తో సాధ్యమైతే కనుక కోట్లమంది అంధుల జీవితాల్లో వెలుగు వచ్చినట్లే..!



# అరటి రైతు దిగాలు

**నిరాశాజనకంగా ధర.. దసరా, దీపావళి పైనే ఆశలు**

అరటి రైతులకు సీజన్‌లోనూ ఊరట లభించడం లేదు. ఓ వైపు ముహూర్తాలు, మరోవైపు దసరా నవరాత్రులు ప్రారంభం కానున్నప్పటికీ ధరలు మాత్రం ఆశాజనకంగా లేవు. గత సీజన్ కంటే ఈ ఏడాది ఒక్కో గెలపై రూ.100 నుంచి రూ.200 వరకూ ధర పతనమైంది. పండుగ వేళ మంచి ధర పలుకుతుందనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది. గతేడాది ఇదే సీజన్‌లో కర్పూర రకం అరటి గెల రూ.300 నుంచి రూ.400 వరకూ ధర పలికింది. ప్రస్తుతం రూ.110 నుంచి రూ.270 మించడం లేదు. చక్రకేళి రకం గెల గత సీజన్‌లో రూ.550 కాగా, ప్రస్తుతం రూ.280కు పతనమైంది. అమృతపాణి రకం కూడా ఇదే బాటలో పయనిస్తోంది. గతేడాది గెల రూ.350 ఉండగా, ప్రస్తుతం రూ.250కు దిగజారింది. మిగిలిన రకాల అరటి పండ్ల ధరలూ ఇలాగే పతమయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరిలో ఎక్కువగా తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలో అరటి సాగు చేస్తున్నారు. కాకినాడ జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో అరటి సాగు ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 45 వేల ఎకరాల్లో అరటి సాగవుతోంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట, అంబాజీపేట మండలాల్లో విస్తారంగా సాగులో ఉంది. తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు, పెరవలి, ఉండ్రాజవరం, తాళ్లపూడి మండలాల్లోనూ అరటిని అధికంగా సాగు చేస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా 28 వేల మంది అరటిపై ఆధారపడి జీవిస్తున్నారు. రావులపాలెం మార్కెట్ నుంచి ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కోల్‌కత్తా తదితర రాష్ట్రాలకు అరటి పండ్లు ఎగుమతి చేస్తున్నారు. రావులపాలెం, ఆత్రేయపురం అరటికి మంచి డిమాండ్ ఉంటుంది. సైజు, నాణ్యతతో పాటు రుచి, సువాసనను ఇక్కడి అరటి పండ్లు కలిగి ఉంటాయి.



# రోహిత్ శర్మకు నో ఛాన్స్

ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది. మొత్తం ఆరుగురి ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. ఇందులో ఒక ఆర్‌టీఎమ్ కార్డు కూడా ఉంది. ప్రతీ ఫ్రాంచైజీ అట్టిపెట్టుకున్న ఐదుగురి ఆటగాళ్ల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. టీమ్ పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచారు. రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు వరుసగా రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు, రూ. 11 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది. నాలుగు, ఐదో ఆటగాడిని తీసుకోవాలనుకుంటే తిరిగి రూ. 18 కోట్లు, రూ. 14 కోట్లు చెల్లించాలి. అక్టోబర్ 31లోపు రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. దాంతో ఫ్రాంచైజీలన్నీ రిటెన్షన్ లిస్ట్‌పై ఫోకస్ పెట్టాయి.

**రోహిత్ విడుదల :** ఇప్పటికే ముంబై ఇండియన్స్ తమ రిటెన్షన్ జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్ అయిన ముంబై ఇండియన్స్‌కు సంబంధించి అనేక ఊహాగానాలు వెలువడుతున్నాయి. కెప్టెన్‌గా ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టిన రోహిత్ శర్మ.. ఆ జట్టు వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. తనను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పగించడంపై రోహిత్ అసంతృప్తిగా ఉన్నట్లు గతేడాదిగా ప్రచారం జరుగుతోంది. మరోవైపు హార్దిక్ పాండ్యాను కూడా రిలీజ్ చేసేందుకు ముంబై సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ ఇద్దరి ఆటగాళ్ల విషయంలో ముంబై ఇండియన్స్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ రోహిత్ శర్మ తనకు కెప్టెన్సీ ఆఫర్ చేసే జట్టులోకి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**బుమ్రా, సూర్య :** ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకునే ఆటగాళ్లను పరిశీలిస్తే.. జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా టాప్‌లో ఉన్నారు. వెటరన్ స్పిన్నర్ పియూష్ చావ్లాను అన్‌క్యాప్‌డ్ రూల్‌గా రూ. 4 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉంది. ఇషాన్ కిషన్, తిలక్ వర్మలను ఆర్‌టీఎమ్ కార్డ్ కింద తిరిగి కొనుగోలు చేయవచ్చు. ఆటగాళ్లను రిటెన్షన్ ధరలను బీసీసీఐ ఖరారు చేసినా.. అవి గరిష్టం.. తప్పనిసరిగా అంతే ధరకు తీసుకోవాలా? అనేదానిపై క్లారిటీ లేదు. ముంబై ఇండియన్స్ వర్గాల ప్రకారం హార్దిక్ పాండ్యాను రూ. 15 కోట్లకు, జస్‌ప్రీత్ బుమ్రాను రూ. 12 కోట్లకు, సూర్యకుమార్ యాదవ్‌ను రూ. 8 కోట్లకు రిటైన్ చేసుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్‌టీఎమ్ కార్డ్ కింద తిలక్ వర్మకు రూ. 2 కోట్లు, ఇషాన్ కిషన్‌కు రూ. 15.25 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

# భారత్-పాకిస్థాన్ మ్యాచ్



మహిళల టీ20 ప్రపంచకప్ 2024ను ఓటమితో ప్రారంభించిన భారత మహిళల జట్టు.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. గ్రూప్-ఏలో భాగంగా జరిగే తమ రెండో లీగ్ మ్యాచ్‌లో దాయాదీ పాకిస్థాన్‌తో ఆదివారం అమీతుమీ తేల్చుకోనుంది. మధ్యాహ్నం 3.30 గంటలకు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో భారత్ 58 పరుగుల తేడాతో చిత్తయ్యింది. 161 పరుగుల లక్ష్య చేధనలో అనూహ్యంగా 102 పరుగులకే కుప్పకూలి ఘోర పరాభావాన్ని మూటగట్టుకుంది. ఈ ఘోర ఓటమి టీమిండియా సెమీస్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చింది. భారత్ రన్‌రేట్ -2.900 నెగటీవ్‌గా మారడంతో గ్రూప్-ఏలో అట్టడుగు స్థానంలో ఉంది.

డూ ఆర్ డై మ్యాచ్..

భారత్ సెమీస్ చేరాలంటే పాకిస్థాన్‌తో పాటు గ్రూప్-ఏలో ఉన్న ఇతర జట్లు శ్రీలంక, ఆస్ట్రేలియాను ఓడించాల్సి ఉంటుంది. ఈ మూడు మ్యాచ్‌లు గెలవడంతో పాటు మెరుగైన రన్‌రేట్ సాధించాలి. లేదంటే భారత్ కంటే మెరుగైన రన్ రేట్ ఉన్న జట్టు సెమీస్ చేరుతోంది. మెగా టోర్నీ రూల్స్ ప్రకారం ప్రతీ గ్రూప్ నుంచి రెండు జట్లు సెమీస్ చేరుతాయి. గ్రూప్-ఏ నుంచి డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా సెమీస్ చేరే అవకాశం ఉండగా.. మరో ప్లేస్ కోసం భారత్, శ్రీలంక, పాకిస్థాన్ పోటీపడుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌తోనే తమ జైత్రయాత్రను కొనసాగించాల్సి ఉంటుంది. దాయాదుల పోరుకు ఉండే క్రేజ్ ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ ఒత్తిడిని అధిగమించి హర్మన్ సేన ఆడాల్సి ఉంది. అయితే పాకిస్థాన్‌తో ముఖా ముఖి పోరులో భారత్ మహిళలదే పై చేయి. ఇరు జట్లు 15 సార్లు తలపడగా.. భారత్ 12 సార్లు విజయం సాధించింది. పాకిస్థాన్ మూడు సార్లు గెలిచింది. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్ తీవ్ర సంక్షోభంలో ఉంది. ఆ జట్టును ఓడించడం భారత్‌కు పెద్ద కష్టమేమి కాదు. కానీ టీ20 ఫార్మాట్‌లో ఎవరినీ తక్కువ అంచనా వేయలేని పరిస్థితి.

ఫ్రీగా ఎలా చూడాలంటే..?

మహిళల టీ20 ప్రపంచకప్ 2024కు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ అధికారిక బ్రాడ్‌కాస్టర్‌గా వ్యవహరిస్తోంది. స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ ఛానెల్స్‌తో పాటు తమ సంస్థకు చెందిన ఓటీటీ ఫ్లాట్ ఫామ్ డిస్నీ హాట్ స్టార్ యాప్‌లోనూ ఈ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో వీక్షించాలంటే రుసుము చెల్లించాలి. కానీ హాట్ స్టార్‌లో ఫ్రీగా చూడవచ్చు.

# ఓపెనర్‌గా సంజూ శాంసన్



బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా.. టీ20 సిరీస్‌కు సిద్ధమైంది. గ్వాలియర్ వేదికగా ఆదివారం జరిగే తొలి టీ20లో పర్యాటక బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. టెస్ట్ సిరీస్ ఆడిన ఆటగాళ్లందరికి ఈ సిరీస్ నుంచి భారత సెలెక్టర్లు విశ్రాంతినిచ్చారు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో 15 మంది కుర్రాళ్లతో ఈ సిరీస్‌కు జట్టును ఎంపిక చేశారు. దాంతో తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రెగ్యులర్‌గా ఆడే ఆటగాళ్లు లేకపోవడంతో.. తుది జట్టులో ఎవరికి చోటు దక్కుతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. టీ20లకు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించగా.. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌ను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. దాంతో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ ఓపెనర్లుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో ఆడనుండగా.. రియాన్ పరాగ్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా.. ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇస్తున్నాడు. అతను ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. రింకూ సింగ్ ఆరో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఏడో స్థానంలో ఆడనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రవి బిష్ణోయ్ బరిలోకి దిగనున్నాడు.

మయాంక్, హర్షిత్ రాణా అరంగేట్రం..

పేస్ బాధ్యతలను అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు మయాంక్ యాదవ్, హర్షిత్ రాణాలు పంచుకోనున్నారు. ఈ ఇద్దరికి ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్ కానుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్, ఆల్‌రౌండర్ కావాలనుకుంటే మాత్రం హర్షిత్ రాణా స్థానంలో వరుణ్ చక్రవర్తి లేదా శివమ్ దూబే బరిలోకి దిగవచ్చు. హార్దిక్ పాండ్యా రూపంలో స్టార్ ఆల్‌రౌండర్ ఉన్న నేపథ్యంలో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి బెంచ్‌కే పరిమితం కానున్నాడు.

భారత తుది జట్టు(అంచనా):

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, మయాంక్ యాదవ్

బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు:

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్(కీపర్), సూర్యకుమార్ యాదవ్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, మయాంక్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ.

# నోరు జారిన సంజయ్ మంజ్రేకర్



టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మరోసారి నోరు జారాడు. ఉత్తరాది క్రికెటర్ల గురించి తనకు తెలియదంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచాడు. దాంతో అతనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను ఉద్దేశించి 'బిట్స్ అండ్ పీసెస్'అనే వ్యాఖ్యలు చేసి మంజ్రేకర్ తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. సహచర కామెంటేటర్ హర్షా భోగ్లేతో కూడా అనుచితంగా ప్రవర్తించాడు. తరుచూ సంజయ్ మంజ్రేకర్ నోరు జారుతుండటంతో బీసీసీఐ కొంతకాలం అతనిపై చర్యలు తీసుకుంది. ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి తొలగించింది. ఆ తర్వాత మళ్లీ కామెంట్రీ ప్యానెల్‌కు వచ్చిన సంజయ్ మంజ్రేకర్.. మహిళల టీ20 ప్రపంచకప్ 2024 సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేశాడు.

**ఉత్తరాది ఆటగాళ్లంటూ...**

శుక్రవారం భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌కు సంజయ్ మంజ్రేకర్ కామెంటేటర్‌గా వ్యవహరించారు. ఈ మ్యాచ్ సందర్భంగా సహచర కామెంటేటర్‌తో మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. భారత మహిళా జట్టు ఫీల్డింగ్ కోచ్ మునిష్ బాలి గురించి మాట్లాడుతూ.. 'ఉత్తరాది క్రికెటర్ల' గురించి తనకు పెద్దగా అవగాహన లేదన్నాడు. 'నన్ను మీరు క్షమించాలి. బాలిని నేను గుర్తించలేకపోయా. ఉత్తరాది నుంచి వచ్చే క్రికెటర్లపై నాకు పెద్దగా అవగాహన లేదు.'అని సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. అయితే ఈ వ్యాఖ్యలను నెటిజన్లు తప్పుబడుతున్నారు.

**జాతీయ జట్టు కోచ్ తెలియదా..?**

బాలి అండర్ -19 పురుషుల జట్టుకు కోచ్‌గా వ్యవహరించి జాతీయ స్థాయికి ఎదిగాడని, అతను తెలియకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇంకా ముంబై ఆధిపత్యమే కొనసాగాలని భావిస్తున్నారా? అని విమర్శలు గుప్పించారు.

**అందుకే ఓడాం: హర్మన్‌ప్రీత్ కౌర్**

ఆటగాళ్లు, భారత జట్ల కోచ్‌ల గురించి తెలియని వారిని బీసీసీఐ కామెంటేటర్‌గా ఎందుకు కొనసాగిస్తుందని విమర్శించారు. కనీసం భారత జట్టు కోచ్‌ల గురించి తెలియకుండా కామెంట్రీ ఎలా చేస్తారని మండిపడుతున్నారు.

**జడేజాను సైతం :** వన్డే ప్రపంచకప్ 2019 సెమీస్ సందర్భంగా రవీంద్ర జడేజాను ఉద్దేశించి 'బిట్స్ అండ్ పీసెస్' ఆటగాడని సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యలపై జడేజా ఘాటుగా బదులిచ్చాడు. అయితే తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారని, ఇంగ్లీష్ భాష సమస్య వల్లే ఇలా జరిగిందని మంజ్రేకర్ వివరణ ఇచ్చుకున్నాడు. జడేజాను తక్కువ చేసి మాట్లాడనని అపార్థం చేసుకున్నారని, కానీ తన ఉద్దేశం అది కాదని స్పష్టం చేశాడు. నాన్ స్పెషలిస్ట్ అనే పదం వాడితే గొడవే ఉండేది కాదని చెప్పుకొచ్చాడు.

# అతనే టీమిండియాలో మాటలతో కవ్వించేది



టీమిండియాలో బెస్ట్ స్లెడ్జర్ ఎవరా? అనే ప్రశ్నకు ఆస్ట్రేలియా ఆటగాళ్లంతా వికెట్ కీపర్ రిషభ్ పంత్ పేరు సూచించారు. టీమిండియాలతో మాటలతో కవ్వించే ఆటగాడు రిషభ్ పంత్ మాత్రమేనని స్పష్టం చేశారు. క్రికెట్‌లో ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం జరగడం సాధారణమే. కొన్నిసార్లు ఇది హద్దులు ధాటి తారా స్థాయికి చేరుతోంది. అయితే క్రికెట్ ప్రంపచానికి స్లెడ్జింగ్ పరిచయం చేసిందే ఆస్ట్రేలియా. సూటి పోటీ మాటలతో ప్రత్యర్థి బ్యాటర్లను కవ్వించడం.. నిర్లక్ష్యపు షాట్స్ ఆడేలా మాటలతో రెచ్చగొట్టి.. అందుకనుగుణంగా బంతులేసి వికెట్లు సాధించడం వారి స్లెడ్జింగ్ స్పెషాలిటీ. బ్యాటర్ల ఏకాగ్రతను దెబ్బతీయడానికి ఆస్ట్రేలియా ఆటగాళ్లు నోటికి పనిచెప్పేవారు.

**స్లెడ్జింగ్‌ను తిప్పి కొడుతూ :** ఇక ఆసీస్ స్లెడ్జింగ్‌ను తిప్పికొడుతూ.. వారి విధ్యనే వారిపై ప్రయోగించి టీమిండియా ఫలితం రాబట్టింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా మాటకు మాట బదులిచ్చి.. తామేం తక్కువ కాదని చాటి చెప్పింది. 2014-15 బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో కోహ్లీ దూకుడు కనబరిస్తే.. ఆ తర్వాత పంత్ తన నోటికి పనిచెప్పాడు. ఈ సిరీస్‌ల సందర్భంగా ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య కవ్వింపులు, మాటల యుద్ధాలు జరిగాయి. గతంలో ఈ కవ్వింపులు తారా స్థాయికి చేరి గొడవలు జరిగినా.. గత ఆసీస్ పర్యటనలో మాత్రం ఇరు జట్ల మధ్య సరదా స్లెడ్జింగ్ జరిగింది.

**సరదా కోసమే స్లెడ్జింగ్ :** నవంబర్‌లో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్.. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. అక్కడ ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన కార్యక్రమంలో.. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ట్రావిస్ హెడ్, లబుషేన్, ఉస్మాన్ ఖవాజా, స్టీవ్ స్మిత్, ప్యాట్ కమిన్స్, హేజిల్ వుడ్.. రిషభ్ పంత్ బెస్ట్ స్లెడ్జర్ అని తెలిపారు. వికెట్ల వెనుకాల ఉండి అతను ఏదో మాట్లాడుతూ ఉంటాడని, అది ఏంటో తమకు అర్థం కాదని పేర్కొన్నారు.



# 27 ఏళ్ల తర్వాత ముంబై విజయం!

ప్రతిష్టాత్మక ఇరానీ కప్ 2024లో ముంబై రంజీ టీమ్ విజేతగా నిలిచింది. 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఇరానీ కప్‌ను ముద్దాడింది. రెస్టాఫ్ ఇండియాతో లక్నో వేదికగా జరిగిన ఈ మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే టోర్నీ రూల్స్ ప్రకారం ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన ముంబైని అంపైర్లు విజేతగా ప్రకటించారు. డబుల్ సెంచరీతో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించిన సర్ఫరాజ్ ఖాన్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. టీమిండియా వెటరన్ ప్లేయర్ అజింక్యా రహానే సారథ్యంలో ముంబై రంజీ ట్రోఫీని గెలవడంతో పాటు తాజాగా ఇరానీ కప్‌ను సొంతం చేసుకుంది. 153/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో చివరి రోజు ఆటను కొనసాగించిన ముంబై రెండో ఇన్నింగ్స్‌ను 329/8 స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. లోయరార్డర్ బ్యాటర్ తనూష్ కోటియన్(150 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 114 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. మోహిత్ అవస్థి(93 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో రాణించాడు. పృథ్వీ షా(105 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 76) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రెస్టాఫ్ ఇండియా బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(6/121) ఆరు వికెట్లు తీయగా.. మనవ్ సుతార్(2/78) రెండు వికెట్లు పడగొట్టాడు. ఇక చివరి సెషన్‌లో ఫలితం తేలే ఆస్కారం లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రా అంగీకరించారు. దాంతో రెస్టాఫ్ ఇండియా సెకండ్ ఇన్నింగ్స్ ఆడలేదు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తమ తొలి ఇన్నింగ్స్‌లో 141 ఓవర్లలో 537 పరుగులు చేసింది. సర్ఫరాజ్ ఖాన్(286 బంతుల్లో 25 ఫోర్లు, 4 సిక్స్‌లతో 222 నాటౌట్) అజేయ ద్విశతకంతో రాణించగా.. తనూష్ కోటియన్(124 బంతుల్లో 6 ఫోర్లతో 64) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. రెస్టాఫ్ ఇండియా బౌలర్లలో ముఖేష్ కుమార్(5/110) ఐదు వికెట్లతో చెలరేగగా.. యశ్ దయాల్(2/89), ప్రసిధ్ కృష్ణ(2/102) రెండేసి వికెట్లు పడగొట్టారు. సరాన్ష్ జైన్(1/82)కు ఓ వికెట్ దక్కింది. అనంతరం రెస్టాఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టు ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్(292 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 191) తృటిలో ద్విశతకం చేజార్చుకోగా.. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్(121 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 93) సెంచరీ అందుకోలేకపోయాడు. ముంబై బౌలర్లలో షామ్స్ ములానీ, తనూష్ కోటియన్ మూడేసి వికెట్లు తీయగా.. మోహిత్ అవస్థి రెండు వికెట్లు పడగొట్టాడు. మహమ్మద్ జునేద్ ఖాన్ ఓ వికెట్ తీసాడు. దాంతో ముంబైకి 121 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది.

# అంబానీకి సెబీ శుభవార్త

## జియో ఫైనాన్షియల్స్ మ్యూచువల్ ఫండ్ బిజినెస్



ప్రస్తుతం చాలా కాలంగా దేశంలో మ్యూచువల్ ఫండ్ బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ క్రమంలో అనేక ఫైనాన్స్, ఫిన్ టెక్ సంస్థలు ఇప్పటికే ఈ రంగంలో తమ వ్యాపారాలను షురూ చేశాయి. అయితే ముఖేష్ అంబానీ సైతం ఈ వ్యాపారంలో ముందుకు సాగేందుకు తన జియో ఫైనాన్షియల్స్ ద్వారా వేగంగా అడుగులు వేస్తున్న సంగతి తెలిసిందే. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులకు అంబానీ నుంచి ఇప్పుడొక శుభవార్త ఉంది. తాజాగా ఈ రంగంలో అంబానీ కంపెనీ జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, అమెరికాకు చెందిన బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ ఇంక్ జాయింట్ వెంచర్‌కు సెబీ నుంచి ఆమోదం లభించింది. మార్కెట్లో ఇన్వెస్టర్లు ప్రస్తుతం అంబానీకి చెందిన జియో ఫైనాన్షియల్ షేర్లపై ఈ క్రమంలో కన్నేసి ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు. శుక్రవారం మార్కెట్ల ముగింపు సమయంలో కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.338.75 రేటు వద్ద స్థిరపడ్డాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్ల 52 వారాల కనిష్ఠ ధర రూ.204.65గా ఉండగా.. 52 వారాల గరిష్ఠ ధర రూ.394.70 వద్ద ఉంది. కంపెనీ అందించిన వివరాల ప్రకారం జియో ఫైనాన్షియల్స్, బ్లాక్ రాక్ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న మ్యూచువల్ ఫండ్ సంస్థకు అవసరమైన అన్ని షరతులు నెరవేర్చినందున సెబీ నుంచి ప్రస్తుతం గ్రీన్ సిగ్నల్ వచ్చింది. రానున్న రోజుల్లో మ్యూచువల్ ఫండ్ రంగంలో జియో పెద్ద ఆటగాడిగా అవతరించి గట్టిపోటీని అందించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈ ఫిన్ టెక్ కంపెనీ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి డీమెర్జ్ చేయబడిన సంగతి తెలిసిందే. ఈ కంపెనీ అసెట్ మేనేజ్మెంట్, వెల్త్ మేనేజ్మెంట్ కోసం బ్లాక్‌రాక్‌తో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వీటికి తోడు కంపెనీ ఇన్వెస్ట్మెంట్ అండ్ ఫైనాన్సింగ్, ఇన్సూరెన్స్ బ్రోకింగ్, పేమెంట్స్ బ్యాంకు అండ్ చెల్లింపు అగ్రిగేటర్, పేమెంట్ గేట్‌వే సేవల వ్యాపారంలో నిమగ్నమై ఉంది. జియో బ్లాక్‌రాక్ దేశంలోని పెట్టుబడిదారులకు సరసమైన, వినూత్న పెట్టుబడి పరిష్కారాలను అందించే లక్ష్యంతో ముందుకొస్తున్నట్లు రిలయన్స్ గ్రూప్ స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశంలో మ్యూచువల్ ఫండ్స్ వ్యాపార విలువ దాదాపు 580 బిలియన్ డాలర్లుగా ఉన్నందున జియో ఫైనాన్షియల్ దీనిపై ప్రధానంగా దృష్టి సారించింది. మార్కెట్ నైపుణ్యంతో పాటు పెట్టుబడి, రిస్క్ మేనేజ్‌మెంట్‌లో విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉన్న బ్లాక్‌రాక్ 2022 నాటికి మొత్తం 8.2 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను కలిగి ఉందని సమాచారం. %ూలా చీవఝం%: సుకన్య సమృద్ధి ఖాతాను వేరే బ్యాంకుకు బదిలీ చేయాలా? ఇదే మార్గం.. బ్రోకరేజ్ అంచనాలు ఇవే.. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎన్‌బీఎఫ్‌సీ అండ్ ఫైనాన్స్ ఆర్థిక వ్యవస్థతో సన్నిహిత సంబంధాలు కలిగిన సంస్థగా కొనసాగుతోంది. అందువల్ల దీర్ఘకాలంలో కంపెనీ షేర్లు కొనుగోలు చేసి హెూల్డ్ చేయటం మంచి రాబడులను అందించటంలో దోహదపడుతుందని ఏంజెల్ వన్ రీసెర్చ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమర్ డియో సింగ్ వెల్లడించారు. రిలయన్స్ గ్రూప్ కంపెనీ ఆర్థిక వ్యవస్థలో రిలయన్స్ ప్రధాన ఆటగాడిగా కొనసాగుతున్నందున షేర్లను దీర్ఘకాల వ్యూహంతో పెట్టుబడి పెట్టాలని ఆయన ఇన్వెస్టర్లకు సిఫార్సు చేశారు.

# స్విగ్గీ సంచలనం..




దేశీయ ఫుడ్ డెలివరీ స్టార్టప్ స్విగ్గీ చాలా కాలంగా తన ఐపీవోను మార్కెట్లోకి ఫ్లోట్ చేయాలని ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే సెబీ నుంచి అనుమతుల కోసం దరఖాస్తు పత్రాలను సమర్పించింది. ఇలాంటి కీలక సమయంలోనే కంపెనీ అతిపెద్ద నిర్ణయం తీసుకుంది. ఫుడ్ డెలివరీలో ప్రత్యర్థి జొమాటోకు ముచ్చెమటలు పట్టించే ఆఫర్‌తో ఫుడ్ లవర్స్‌ను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తోంది. అవును శుక్రవారం స్విగ్గీ సీఈవో రోహిత్ కపూర్ దీనికి సంబంధించి అతిపెద్ద ప్రకటన చేశారు. స్విగ్గీ బోల్ట్ పేరుతో కొత్త సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. దీని కింద కస్టమర్లకు కేవలం 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. తొలుత ఈ సర్వీస్ దేశంలోని కొన్ని నగరాల్లో మాత్రమే అందుబాటులోకి రానున్నట్లు రోహిత్ పేర్కొన్నాను. కంపెనీ శుక్రవారం బోల్ట్ సర్వీస్ ట్రయల్ రన్‌ను కొన్ని నగరాల్లో నిర్వహించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు ఇలాంటి పోటీ క్విక్ కామర్స్ రంగంలోని కంపెనీల మధ్య చూశాం. తొలుత జెప్టో దీనిని స్టార్ట్ చేయగా తర్వాత బ్లింకిట్, స్విగ్గీ ఇన్స్టామార్ట్, బిగ్ బాస్కెట్, కంట్రీ డిలైట్ వంటి ఇతర ఆటగాళ్లు సైతం వేగంగా డెలివరీలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. స్విగ్గీ బోల్ట్ సేవలు ప్రస్తుతం ఆరు నగరాల్లో అందుబాటులోకి వచ్చాయి. బెంగళూరు, హైదరాబాద్, ముంబై, చెన్నై, దిల్లీ, పూణేలోని ఫుడ్ లవర్స్ బోల్ట్ సర్వీసెస్ కింద 10 నిమిషాల్లోనే ఆహారాన్ని వేడిగా ఆర్డర్ చేసేందుకు కంపెనీ వీలు కల్పించింది. అయితే బోల్ట్ కస్టమర్లు తమకు రెండు కిలోమీటర్ల పరిధిలో ఎంపిక చేసిన రెస్టారెంట్ల నుంచి మాత్రమే ఫాస్ట్ ఫుడ్ డెలివరీ అందుకునేందుకు అవకాశం ఉంది. ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందిన 10 నిమిషాల్లో డెలివరీపై ప్రస్తుతం కంపెనీ తన దృష్టిని పెట్టిందని తెలుస్తోంది. అలాగే ఐస్ క్రీం, స్వీట్లు, స్నాక్స్ వంటి రెడీ టు ప్యాక్ వంటకాలపై కూడా దృష్టి సారించనున్నట్లు స్విగ్గీ తెలిపింది.

**14 నుంచి స్విగ్గీ బ్యాన్.. ఏమైందంటే :** ఆంధ్రప్రదేశ్ హెూటల్ యాజమాన్యాలు తాము స్విగ్గీని బాయ్ కాట్ చేస్తున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్ 14 నుంచి స్విగ్గీలో అమ్మకాలు నిలిపేస్తున్నట్లు ప్రకటన సైతం విడుదల చేశాయి. వాస్తవానికి నగదు చెల్లింపుల్లో స్విగ్గీ తమను ఇబ్బందులకు గురిచేస్తోందని హెూటల్, రెస్టారెంట్ నిర్వాహకులు చెబుతున్నారు. అందుకే తాము అమ్మకాలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి స్వామి వెల్లడించారు. ఇప్పటికే పలు దఫాలుగా స్విగ్గీ, జొమాటోతో చర్చలు జరపగా జొమాటో సానుకూలంగా స్పందించిందని వారు తెలిపారు.

# పన్ను రిటర్న్ క్లెయిమ్ కోసం కొత్త మార్గదర్శకాలు




దేశంలో అధిక ఆదాయంతో పన్ను శాఖ ప్రకటించిన శ్లాబ్ రేట్లకు అనుగుణంగా తమ రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది పాతపన్ను పరిపాలనలో ఉన్న రిఫండ్స్, క్లెయిమ్స్ పొందేందుకు దాని ప్రకారం రిటర్న్ ఫైల్ చేస్తున్నారు. ఈ క్రమంలో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ నుంచి కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఆదాయపు పన్ను శాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్, రీఫండ్‌ల కోసం క్లెయిమ్‌లను కలిగి ఉన్న ఆదాయపు పన్ను రిటర్న్‌లను సమర్పించడంలో జాప్యానికి క్షమాపణ ఇచ్చే ప్రక్రియను వివరిస్తూ ఇటీవల నవీకరించబడిన నిబంధనలను విడుదల చేసింది. %ఱఅతీబఝఱశ్రీఱ ౫ఱఎఐబ%: లడ్డు కల్తీ తేల్చేది ఆ ఐదుగురే.. సుప్రీం కోర్టు సంచన నిర్ణయం ఎఫెక్ట్.. మొత్తాల ఆధారంగా క్లెయిమ్‌లను ఆమోదించే లేదా తిరస్కరించే అధికారం రూ. కోటి వరకు ఉండే క్లెయిమ్‌లను ఇన్‌కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ కమీషనర్లు నిర్ణయిస్తారు. అలాగే కోటి నుంచి రూ.3 కోట్ల మధ్య వచ్చే క్లెయిమ్‌లు చీఫ్ కమిషనర్ల అధికార పరిధిలో ఉంటాయి. ఇక రూ.3 కోట్ల కంటే ఎక్కువ క్లెయిమ్స్ విషయంలో అధికారం ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్లకు ఇవ్వబడింది. ఇదే క్రమంలో బెంగళూరు సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్ణీత కాలపరిమితి కంటే ఆలస్యం అయిన %ఖ=-ఎ% ఫారమ్‌ల ధృవీకరణకు సంబంధించిన దరఖాస్తులను ప్రాసెస్ చేసే అధికారం కలిగి ఉంది. ఆదాయపు పన్ను చెల్లింపుదారులు తమ టాక్స్ వాపసు క్లెయిమ్ లేదా నష్టాల క్లెయిమ్ కోసం అసెస్‌మెంట్ సంవత్సరం ముగిసిన నాటి నుంచి 5 సంవత్సరాలలోపు క్షమాపణ దరఖాస్తులను సమర్పించాలి. ఈ నిబంధన అక్టోబర్ 1, 2024 తర్వాత సమర్పించబడిన దరఖాస్తులకు వర్తిస్తుందని సీబీడీటీ వెల్లడించింది. అయితే ఈ దరఖాస్తులను అధికారులు ఆరు నెలల్లోపు ప్రాసెస్ చేయాలని లక్ష్యంగా నిర్ధేశించబడింది. రిటర్న్ ఆమోదించబడాలంటే పన్ను చెల్లింపుదారులు సదరు ఆలస్యానికి చట్టబద్ధమైన సమర్థనను చూపాల్సి ఉంటుందని. ఈ విషయంలో నిజానిజాలు తెలుసుకోవటానికి అవసరమనిపిస్తే పరిశీలనకు స్థానిక పన్ను అధికారిని కేటాయించవచ్చు. కోర్టు ఆర్డర్ కారణంగా వాపసు జారీ చేయబడిన సందర్భాల్లో వాపసు క్లెయిమ్‌ల కోసం 5 సంవత్సరాల పరిమితిలో కేసు కోర్టు పరిశీలనలో ఉన్న సమయాన్ని కలిగి ఉండదు. క్షమాపణను అభ్యర్థించడానికి పన్ను చెల్లింపుదారులు కోర్టు ఉత్తర్వులు వెలువడిన తేదీ నుండి ఆరు నెలల వరకు అనుమతించబడతారు.



# స్లమ్ బాయ్ సక్సెస్ స్టోరీ..

**రూ.20,830 కోట్ల సంపదతో దుబాయ్ రిచ్చెస్ట్ ఇండియన్**

మురికి వాడల్లో పుట్టిన వ్యక్తి కోటీశ్వరుడిగా మారటం అనేది సుదీర్ఘమైన జర్నీని సూచిస్తుంది. దీనికి ఊహించని స్థాయిలో బలమైన సంకల్పం చాలా ముఖ్యం. ముంబై మురికి వాడల్లో వీధి వ్యాపారిగా ప్రయాణం మొదలుపెట్టిన వ్యక్తి ప్రస్తుతం దుబాయ్‌లో అతిపెద్ద కోటీశ్వరుడుగా ఎదిగిన సక్సెస్ స్టోరీ నేటి యువతరానికి నిజంగా స్ఫూరిదాయకం. విజయం సాధించటానికి అకుంటిత దీక్ష చాలా ముఖ్యమని ఈ సక్సెస్ స్టోరీ నిరూపిస్తోంది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది రిజ్వాన్ సజన్ సక్సెస్ స్టోరీ గురించే. రిజ్వాన్ ముంబైలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించాడు. సజన్ చిన్న వయస్సులో 16వ ఏట తండ్రిని కోల్పోయాడు. ఈ క్రమంలో కుటుంబ పోషనకోసం పాల పంపిణీ నుంచి పుస్తకాలు అమ్మటం వరకు అనేక చిన్నచిన్న ఉద్యోగాలు చేశాడు. పేదరికం కారణంగా 1981లో రిజ్వాన్ సజన్ మంచి అవకాశాల కోసం కువైట్‌కు బయలుదేరి వెళ్లాడు. అక్కడ తన మేనమామ బిల్డింగ్ మెటీరియల్స్ స్టోర్‌లో సేల్స్‌మెన్‌గా కెరీర్ ప్రారంభించాడు. పట్టుదలతో పనిలో ఉన్న సమయంలో మెళకువలు నేర్చుకున్నాడు. ఈ క్రమంలో అతని కెరీర్‌ను పెద్ద మలుపుతిప్పిన కారణం 1991లో జరిగిన గల్ఫ్ వార్. ఆ సమయంలో రిజ్వాన్ తిరిగి ముంబైకి రావటంతో విజయం ఆలస్యం అయ్యింది. దీని తర్వాత ఎదురైన అనేక అడ్డకులను ఎదుర్కొని సజన్ తన సొంత లక్ష్యాలను సాధించాలని నిర్ణయించుకున్నాడు. అలా 1993లో డాన్యూబ్ గ్రూప్ ను చిన్న వ్యాపారంగా ప్రారంభించాడు. అచంచలమైన సంకల్పంతో చిన్న కంపెనీని లోని అతిపెద్ద కంపెనీల్లో ఒకటిగా మార్చాడు. 2019లో డాన్యూబ్ గ్రూప్ మార్కెట్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఆ తర్వాత 1.3 బిలియన్ డాలర్ల వార్షిక ఆదాయాన్ని నమోదు చేసింది. సజన్ నేతృత్వంలో డాన్యూబ్ గ్రూప్ నిర్మాణ సామగ్రి మాత్రమే కాకుండా రియల్ ఎస్టేట్, గృహెూపకరణాలు సహా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించింది. ఈ క్రమంలో ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి మిడిల్ ఈస్ట్‌లోని మార్కెట్‌లలోనూ ప్రసిద్ధి చెందింది. మారుతున్న మార్కెట్‌కు అనుగుణంగా సజన్ తన నైపుణ్యాలు, అంతర్దృష్టులను వైవిధ్యపరచడం ప్రారంభించాడు. తద్వారా సజన్ వ్యాపారం బాగా అభివృద్ధి చెంది, లాభదాయకంగా ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం సజన్ నికర విలువ 2.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అతడు దుబాయ్‌లోని అత్యంత ధనవంతుల్లో ఒకడిగా ఎదిగాడు. భారతీయ కరెన్సీ లెక్కల ప్రకారం అతని సంపద విలువ దాదాపు రూ.20,830 కోట్లుగా ఉన్నట్లు వెల్లడైంది. అలనాడు ఎన్టీఆర్ చెప్పినట్లుగా కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని సజన్ తన సంకల్ప దీక్షతో వ్యాపారంలో నిరూపించాడు.

# మార్కెట్లోకి ఐపీవోల వరద




దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఐపీవోలు వరద కొనసాగుతూనే ఉంది. ప్రధాన మార్కెట్లలోకి వచ్చేందుకు కంపెనీలు ఉర్రూతలూగుతున్న వేళ కొత్తగా సెబీ వద్ద దరఖాస్తులు చేసుకుంటున్న కంపెనీల లిస్ట్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ఈ క్రమంలో వస్తున్న ఎస్ఎమ్ఈ ఐపీవోలతో జాగ్రత్తగా వ్యవహరించాలని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ సైతం ఇన్వెస్టర్లను హెచ్చరించింది. దేశీయ స్టాక్ మార్కెట్లు ఫెడ్ వడ్డీ రేట్ల తగ్గింపు ప్రకటన నాటి నుంచి నిరంతరం కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. ఈ బుల్ మార్కెట్లలో కంపెనీలు నిధుల సమీకరణ కోసం ఐపీవోను ఫ్లోట్ చేస్తున్నాయి. ఇన్వెస్టర్లు సైతం ఐపీవోలపై క్రేజీ బెట్టింగ్స్ వేస్తూ డబ్బులు కుమ్మరిస్తున్నారు. ఐపీవోలపై బెట్టింగ్ వేయటం వల్ల కేవలం రోజుల్లోనే మంచి రాబడులను పొందాలని, లిస్టింగ్ గెయిన్స్ క్యాష్ చేసుకోవాలని వారు చూస్తున్నారు. అయితే ఇష్టమొచ్చినట్లు ఐపీవోల్లో డబ్బు పెట్టడం, కంపెనీల గురించి పూర్తిగా అర్థం చేసుకోకపోవటం కొన్ని ఇబ్బందులకు దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐపీవోల నుంచి మంచి రాబడులను అందుకోవాలంటే కొంత సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఓవర్ ట్రేడింగ్ చేసే ఇన్వెస్టర్లు ఐపీవోల నుంచి నష్టాలను పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చాలా మంది తమకు కంపెనీల గురించి తెలియకపోయినప్పటికీ తమ స్నేహితులు, ఆఫీసు కొలీగ్స్ సూచలన మేరకు పెట్టుబడులు పెడుతుంటారు. ఇలాంటి ఇన్వెస్టర్లు నష్టాల సుడిగుండంలో చిక్కుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటుంటాయి. ఈ క్రమంలో సమస్యల్లో ఇరుక్కోకుండా ఉండాలంటే దానికి సరైన మార్గంలో పెట్టుబడులను కొనసాగించటం ఉత్తమమార్గం. ఐపీవోల్లో పెట్టుబడులకు ముందు కంపెనీ వాల్యుయేషన్, భవిష్యత్తు, కంపెనీ ఉన్న రంగంలో ఉన్న గ్రోత్ అవకాశాలు, కంపెనీ భవిషత్తు గ్రోత్ ప్రణాళికలు వంటి వివరాలను గమనించాలి. కంపెనీ పనితీరును బట్టి వాల్యుయేషన్ ఉంటుందో లేదో కూడా ఇన్వెస్టర్లు గమనించాలి. ఇదే క్రమంలో ఇన్వెస్టర్లు గమనించాల్సిన మరికొన్ని విషయాలు కంపెనీ మేనేజ్‌మెంట్, ఫండమెంటల్స్ కూడా ఉన్నాయి. గ్రేమార్కెట్లో లిస్టింగ్ ముందు ప్రీమియం ఎలా ఉందనేది లిస్టింగ్ పై కొంత అవగాహనను అందిస్తుంది కాబట్టి దానిని కూడా గమనించాలి. కొత్త ఇన్వెస్టర్లు యూట్యూబ్ ఛానళ్లలోని వీడియాలు చూసి వారి సలహాలు, సూచనలతో పెట్టుబడులు పెట్టడం రిస్క్ అని గుర్తుంచుకోండి. ఇందుకోసమే స్వయంగా డీఆర్హెచ్పీ లోని వివరాలు స్వయంగా గ్రహించి నిర్ణయాలు తీసుకోవటం మంచిది. కొత్తనెల ప్రారంభం రోజున మొత్తంగా 13 కంపెనీలు ఒకేరోజు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ వద్ద తమ ఐపీవో ఫ్లోటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇది పెరుగుతున్న ఐపీవోల రాకను సూచిస్తుంది. వివరాల ప్రకారం ఐపీవో కోసం తాజాగా పత్రాలు దాఖలు చేసిన కంపెనీల జాబితాలో.. విక్రమ్ సోలార్, ఆదిత్య ఇన్ఫోటెక్, వరీంద్ర కన్స్ట్రక్షన్స్ ఉన్నాయి.

# అను లెగ్స్ అందంతో స్టన్నింగ్



అను ఇమ్మాన్యుయేల్.. లెగ్స్ అందంతో స్టన్నింగ్ ఫోటోల్లో ఆమె స్టైలిష్ లుక్, కూల్ బూట్స్ తో కాంబినేషన్ సూపర్ గా ఉందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. క్యూట్ యాక్ట్రెస్‌గా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకున్న అను ఇమ్మాన్యుయేల్ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతోంది. ఇక లేటెస్ట్ ఇన్స్టాగ్రామ్ పోస్టుతో మరోసారి వైరల్ గా మారింది. అమ్మడు అందంతో కూడా ఆకట్టుకుంది. అక్టోబర్ 1వ తేదీని ఆమె “అంటూ చేసిన పోస్ట్ అభిమానులను కట్టిపడేస్తోంది. ఫోటోల్లో ఆమె స్టైలిష్ లుక్, కూల్ బూట్స్ తో కాంబినేషన్ సూపర్ గా ఉందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అను తన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో పాటు ఫ్యాషన్ సెన్స్ కూడా మరోసారి ప్రదర్శించింది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఆమె అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి రేకెత్తిస్తోంది. గత కొంతకాలంగా సినిమాల పరంగా పెద్దగా కనిపించకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం తన అందం, స్టైల్‌తో అలరిస్తూనే ఉంది అను. ఈ ఫోటోలలో ఆమె సింపుల్‌గా ఉన్నా, ఆమె వ్యక్తిత్వం, స్టైల్ మాత్రం మరింత ప్రత్యేకంగా నిలిచాయి. సెటిన్ చైర్ మీద కూర్చొని నిశ్చింతగా ఆలోచనల్లో ఉన్నట్లు కనిపించడం, ఆమెను ఫ్యాషన్ ఐకాన్‌గా నిలబెట్టేలా ఉంది. ఇక ఆమె కెరీర్ విషయానికి తెలుగులో పలు సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి. ఆమెకు మొదటి బ్రేక్ 2016లో వచ్చిన ‘మజ్ను’ మూవీతో వచ్చింది. ఆ తర్వాత ‘కిట్టు ఉనాడు జాగ్రత్త’, ‘నా పేరు సూర్య’, ‘అజ్ఞాతవాసి’ వంటి చిత్రాలలో భిన్నమైన నటనతో ఆకట్టుకుంది. అయితే, గత కొన్నేళ్లుగా పెద్దగా విజయాలు సాధించ కపోయినా, అను తనకంటూ ఒక ఫ్యాన్ బేస్ ను ఏర్పరుచుకున్నారు.

సినీ వాయిస్ CINEMA

## మాస్ రాజా కాలరెగరేసి చెప్పేదెప్పుడు?



‘ధమాకా’ ముందు వరుస ప్లాప్ లు..ఆ తర్వాత ప్లాప్ లు ఎదురయ్యాయి. మధ్యలోనే ‘ధమాకా’ ఊరట నిచ్చినా? తదుపరి ప్లాప్ కంటున్యూటీ తప్పలేదు. రిలీజ్ కి ముందు కాలరెగరేసి హిట్ కొట్టాలంటే? గట్స్ ఉండాలి..దమ్ము ధైర్యం ఉండాలి. అది నాలో ఉందని యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలిసారి నిరూపించాడు. ‘దేవర’ రిలీజ్ కి ముందే మరో సినిమా ఈవెంట్ లో హిట్ కొడతానని కాలరెగరేసి చెప్పాడు. కొట్టి చూపించాడు. అంతకు ముందు సూపర్ స్టార్ మహేష్ కూడా ‘మహర్షి’ సినిమా హిట్ అయిన తర్వాత ఇలాగే కాలరెగరేసి కొట్టానని చెప్పాడు. ఇంతవరకూ తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఇలా కాలరెగరేసి కొట్టిన హీరోలు ఎవరూ లేరు. ఆ రకంగా సినిమా చరిత్రలో ఎన్టీఆర్-మహేష్ నిలిచిపోయారు. మరి ఇప్పుడున్న పరిస్థితుల్లో కాలరెగరేసి కొట్లాలి? అని గట్టిగా చెప్పాల్సిన హీరో ఎవరైనా ఉన్నారా? అంటే ఒక్కరు కనిపిస్తున్నారు. అతడే మాస్ రాజా రవితేజ. మాస్ రాజా కి చాలా కాలంగా సరైన సక్సెస్ పడలేదు. ‘ధమాకా’ ముందు వరుస ప్లాప్ లు..ఆ తర్వాత ప్లాప్ లు ఎదురయ్యాయి. మధ్యలోనే ‘ధమాకా’ ఊరట నిచ్చినా? తదుపరి ప్లాప్ కంటున్యూటీ తప్పలేదు. వరుసగా నాలుగు పరాజయాలు చూసాడు. ‘రావణా సుర’, ‘టైగర్ నాగేశ్వరరావు’, ‘ఈగల్’, ‘మిస్టర్ బచ్చన్’ ఎలాంటి ఫలితాలు సాధించాయో తెలిసిందే. ఈ వైఫల్యాలు రవితేజ స్టార్ డమ్ పైనా ప్రభావం చూపిస్తున్నాయనే ప్రచారం ఫిలిం సర్కిల్స్ లో నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే రవితేజ ఇప్పుడు అభిమానులు ఓ ధీమా కల్పించాల్సిన అవసరం ఉందంటున్నారు. ఆయన కూడా కాలరెగరేసి కొడుతున్నాం ఈసారి అనే భరోసా కల్పిస్తే మరింత ఉత్సాహంగా థియేటర్ల వైపు కదలడానికి ఛాన్స్ ఉంటుంది. మరి ఆ ఛాన్స్ రాజా తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం రవితేజ చేతిలో రెండు సినిమాలున్నాయి.

## రాజా సాబ్ ఆగమనం ఎప్పుడు



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ప్రభాస్ అభిమానులు చాలా కాలం తర్వాత ఆయనను రొమాంటిక్ జానర్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నారు. అందుకు కారణం ‘ది రాజా సాబ్’ అనే సినిమా. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు మారుతి దర్శకత్వం వహిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు, షూటింగ్ వార్తలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇటీవల ప్రభాస్ ఆధ్యాత్మిక యాక్షన్ డ్రామాలు, పీరియాడికల్ ఫిక్షన్ మూవీల్లో నటిస్తూ వచ్చిన నేపథ్యంలో, ఈసారి రొమాంటిక్ జానర్‌లో ప్రభాస్ నటించడం ఆయన అభిమానుల్లో ఆసక్తిని పెంచింది. ప్రభాస్ నుంచి రొమాంటిక్ చిత్రం వచ్చి చాలా కాలమైంది. దీంతో ఈసారి ‘ది రాజా సాబ్’ కోసం ఆడియన్స్ పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీ షూటింగ్ నవంబర్ 2024 నాటికి పూర్తవుతుందని, స్వయంగా ఈ సినిమా నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఒక కార్యక్రమంలో తెలిపారు. “ప్రభాస్‌కి వరుస ప్రాజెక్ట్స్ ఉన్నప్పటికీ, ఈ సినిమాను త్వరగా పూర్తి చేయాలని ప్రణాళికలు చేస్తున్నాం. ఆయనపై మరింత ఒత్తిడి తేవడాన్ని తగ్గించడమే లక్ష్యం. అందుకే, సినిమా షూటింగ్‌ను ఫాస్ట్ ట్రాక్‌లో ఫినిష్ చేసేందుకు అనుకూల షెడ్యూల్స్ ప్లాన్ చేశాం” అని నిర్మాత వెల్లడించారు. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవలే బాలీవుడ్‌లో పలు సినిమాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్న మాళవిక, ఈ సినిమాలో ప్రభాస్‌తో రొమాంటిక్ కెమిస్ట్రీ చూపించనుంది. ఈ సినిమాలో ప్రముఖ నటులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## బ్లాక్ అవుట్ ఫిట్‌లో సంయుక్త



గ్లామర్, గ్రేస్‌కి న్యూ డెఫినిషన్! సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. సౌత్ ఇండస్ట్రీలో తన ప్రత్యేకతను చాటుకుంటూ వరుస విజయాలతో దూసుకెళ్తున్న నటి సంయుక్త మీనన్, ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. బ్లాక్ స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, స్టన్నింగ్ లుక్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానుల మనసును దోచుకుంటున్నాయి. సమకాలీన ఫ్యాషన్‌కి సరికొత్త నిర్వచనం ఇస్తూ సంయుక్త ఈ సారి కూడా తన ప్రత్యేకతను మరోసారి నిరూపించింది. ఆమె ధరించిన బ్లాక్ టాప్, స్కర్ట్ లుక్ హుందాగా, క్లాసీగా కనిపిస్తుంది. ఈ ఫోటో షూట్‌లో ఫ్యాషన్ స్టైలిస్ట్ శ్రుతి మంజరి ఆధ్వర్యంలో ఈ లుక్ డిజైన్ చేయబడింది. ఆమె వేసిన డిజైనర్ అవుట్‌ఫిట్‌లో సంయుక్త మోడ్రన్ ఫ్యాషన్ ట్రెండ్‌ను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, ఫోటోగ్రాఫర్ ఇషాన్ నిఖిల్ గిరి ఈ ఫోటోలను తన ప్రత్యేకమైన టెక్నిక్‌తో అందంగా క్యాప్చర్ చేశారు. ఫోటోలో బ్లాక్ కలర్ మోడ్రన్ టాప్, స్టైలిష్ స్కర్ట్‌తో పాటు మెరిసే బ్రేస్లెట్, సింపుల్ బ్లాక్ బ్లేజర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేస్తూ కనిపిస్తుంది సంయుక్త. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన వెంటనే నెటిజన్లు, అభిమానులు సంయుక్తకు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాంప్రదాయ లుక్‌లో మాత్రమే కాకుండా, మోడ్రన్ స్టైల్స్‌లో కూడా సంయుక్త చాలా స్టన్నింగ్‌గా కనిపిస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

## నేహా సర్గమ్ కొత్త నేషనల్ క్రష్



రష్మిక మందన్న తన అందం మరియు అభినయంతో యూత్ లో మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుని నేషనల్ క్రష్ ఇమేజ్ ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. పుష్ప మరియు యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా స్టార్ గా రష్మిక మందన్న దూసుకు పోతుంది. ఈ సమయంలో సోషల్ మీడియాలో కొత్త నేషనల్ క్రష్ పుట్టుకొచ్చింది. మీర్జాపూర్ స్టార్ నేహా సర్గమ్ ను అభిమానులతో పాటు సోషల్ మీడియా జనాలు నేషనల్ క్రష్ అంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. మిర్జాపూర్ సీజన్ 3 లో సలోని భాభి పాత్రలో నటించి మెప్పించిన ఈమెకు సోషల్ మీడియాలో ఓవర్ నైట్ క్రేజ్ దక్కింది. భాభి అంటూ నేహా సర్గమ్ ఫోటోలను సోషల్ మీడియా ద్వారా తెగ షేర్ చేస్తూ ఉన్నారు. నేషకల్ క్రష్ అంటూ ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ తో పిలిపించుకుంటున్న ఈ అమ్మడు ముందు ముందు బాలీవుడ్ తో పాటు సౌత్ లో బిజీ బిజీగా సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయంటూ విశ్లేషణలు వస్తున్నాయి. మిర్జాపూర్ సీజన్ 3 కి ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల నుంచి స్పందన దక్కడం లేదు అనేది టాక్. అయితే అందులో నటించిన నేహా సర్గమ్ కి మాత్రం సిరీస్ కి మించిన పాపులారిటీ దక్కింది. ముందు ముందు ఈమె బోల్డ్ కంటెంట్ వెబ్ సిరీస్ లకు మోస్ట్ వాంటెడ్ నటి అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అలాగే సినిమాల్లో కూడా ఈమె ను రాబోయే రోజుల్లో ఎక్కువగా చూస్తామని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చి పోయిన ఈ అమ్మడు నేషనల్ క్రష్ అనడంలో ఎలాంటి సందేహం లేదు.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com